లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయవాడ • విజయనగరం
రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ • తిరుపతి • అనంతపురం
గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు • నరసారావుపేట • చిత్తూరు • అనకాపల్లి
సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • కర్నూలు • అమలాపురం
హైదరాబాద్ (సోమాజిగూడ | దిల్‌సుఖ్‌నగర్ | కూకట్‌పల్లి |
చందానగర్ | సుచిత్రా సర్కిల్) • నిజామాబాద్
ఆంధ్రప్రదేశ్ • తెలంగాణ • తమిళనాడు • పుదుచ్చేరి • కర్ణాటక



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

18-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 200 పేజీలు: 10+4 వెల: 8.00



శ్రావణం మెగా ఆఫర్
బంగారు నగలు ఇప్పటికే ఉన్న తక్కువ తరుగులో (V.A.) ఇంకా 1% తగ్గింపు
వజ్రాభరణాలు క్యారెట్‌కు ఇంకా రూ.5000 తగ్గింపు
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్



# నమస్తే సుచిత్రా సర్కిల్!

55th SHOWROOM

ఈరోజు (18-8-2024) ఉ॥ 10.05గం.లకు

లలిత జ్యువెలరీ వారి కొత్త షోరూం

బ్రహ్మాండమైన ప్రారంభోత్సవం,

స్వాగతం.. సుస్వాగతం!

113, ఏ సర్కిల్, గ్రీన్ పార్క్ అవెన్యూ, సుచిత్రా రోడ్, హైదరాబాద్. Ph: 040 - 2703 5555 / 2784 5555, 8925848140 / 41.

షోరూంను ప్రారంభించువారు


శ్రీ. దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి.


శ్రీ. ఈటెల రాజేందర్ గారు, ఎంపీ, మల్కాజ్‌గిరి.


శ్రీ. కె పి వివేకానంద గౌడ్ గారు, ఎమ్మెల్యే, కుద్బుల్లాపూర్.


శ్రీ. మైనంపల్లి హన్మంతరావు గారు, మాజీ ఎమ్మెల్యే, మల్కాజ్‌గిరి.


శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారు, మాజీ ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్.


శ్రీమతి చెరుకుపల్లి తారాచంద్రా రెడ్డి గారు, 132వ డివిజన్ కార్పొరేటర్, జీడిమెట్ల.

## శ్రావణం మెగా ఆఫర్

బంగారు నగలపై ఇప్పటికే ఉన్న మా తక్కువ తరుగులో (V.A.) ఇంకా 1% తగ్గింపు

Extended till Aug 26 in all our showrooms

వజ్రాభరణాలు క్యారెట్‌కు ఇంకా రూ.5000 తగ్గింపు

~~రూ.62000~~ రూ.57000

0.5% Extra Discount on UPI Payments




## బంగారు నగల కొనుగోలుదారులకు గమనిక!

బంగారు నగలు కొనుగోలు అనేది మరింత విలువైన కొనుగోలు. పక్కదారి పట్టించే ఆఫర్ల ద్వారా నగలు కొంటే అధిక తరుగు భారం మీపై పడుతుంది. నగలు కొనేముందు ఇతర షోరూంలలో ధరలు పోల్చకపోతే, న్యాయమైన ధర కన్నా అధిక డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. మా దగ్గర ఎస్టిమేట్ స్లిప్ మరియు మొబైల్‌లో ఫొటో తీసుకుని ధరలు పోల్చిచూడండి. మీరు కష్టపడి సంపాదించిన డబ్బుకు ఎక్కడ గరిష్ట విలువ దక్కుతుందో అక్కడే నగలు కొనండి.

## వజ్రాభరణాలు కొనుగోలుదారులకు గమనిక!

సరైన క్లారిటీ, కలర్ మరియు తగిన సర్టిఫికెట్ కలిగిన వజ్రాభరణం మార్కెట్‌లోనే అత్యంత తక్కువ ధరకు లభించేటప్పుడు, ఎందుకు ఎక్కువ ధర వెచ్చించి కొనాలి? ఉదాహరణకు చెప్పాలంటే, మీ లలితా జ్యువెల్లరిలో ఓ డైమెండ్ నెక్లెస్ కొంటే, తద్వారా మీరు ఆదా చేసిన డబ్బులతో డైమండ్ చెవిపోగులను ఉచితంగా కొనగలరు.




## ధరలు పోల్చండి!

నగల ధరలు కంపేర్ చేసేటప్పుడు ఈ డిజైన్ అలా ఉంది.. పనితనం ఇలా ఉంది.. అని మార్కెట్‌లో తికమక పెడుతున్నారా? లలితా జ్యువెల్లరిలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్ తీసుకోండి. ఆ నగను మొబైల్‌లో ఫొటో కూడా తీసుకోండి. రెండింటిని పెట్టుకుని నాలుగైదు షోరూంలలో కంపేర్ చేయండి. ఎక్కడ ధర తక్కువగా ఉంటే.. అక్కడే కొనండి!



**సోమాజిగూడ**
6-3-883, SBR సాక్, రాజీవ్‌గాంధీ విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040 - 6748 6677.


**కూకట్‌పల్లి**
2-22-298, PNR ఎంపైర్, కళామందిర్ పక్కన, KPHB మెట్రో స్టేషన్ సమీపం. ఫోన్: 040 - 2384 2277.


**దిల్‌సుఖ్‌నగర్**
అర్చన కాంప్లెక్స్, కమలా నగర్ రోడ్, మెట్రో పిల్లర్ 1558 కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్. ఫోన్: 040 29334505.


**చందానగర్**
2-132, ఇన్ఫినిటి మాల్. ఫోన్: 040 - 29343501 / 7799775815.


**నిజామాబాద్**
ద్వారకా నగర్, గోపాల్‌బాగ్, హైదరాబాద్ రోడ్. ఫోన్: 08462-233555.

Lalithaa®
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

# వజ్రాభరణాల వేడుక!

క్యారెట్‌కు
రూ.5000 తగ్గింపు
రూ. ~~62000~~ రూ.57000



## మా ధరలతో చెక్ చేయండి!

వజ్రాభరణాలు కొనుగోలు చేసేటప్పుడు మరింత నిశితదృష్టి చాలా అవసరం. నాలుగు క్యారెట్ల బరువున్న వజ్రాభరణానికి క్యారెట్‌కు రూ.5000 ఎక్కువగా ఇచ్చినా మీరు దాదాపు రూ.20,000 అధికంగా చెల్లించాల్సి ఉంటుంది. బయట మార్కెట్‌లో రూ.75,000 మరియు రూ.85,000లకు విక్రయిస్తున్న వజ్రాభరణాలను లలితా జ్యువెల్లరిలో రూ.57,000లకే విక్రయిస్తున్నాం. అంతేకాకుండా వజ్రాలను 'క్యారెట్', బంగారాన్ని 'గ్రాముల్లో' లెక్కగట్టి ఇస్తున్నాం. బంగారానికి వజ్రం బరువు ధరను మోపితే మీరు వేలల్లో లేదా లక్షలల్లో నష్టపోవాల్సి వస్తుంది.

ఇతర షోరూం మాదిరిగా తరుగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు.
V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!

### నాణ్యత సర్టిఫికెట్

షోరూంవాళ్లు సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను ఇవ్వడం లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అంతర్జాతీయస్థాయి నాణ్యత సర్టిఫికెట్ ఇస్తున్నాం.

### కలర్ & క్లారిటీ

E-F కలర్‌గ్రేడ్ మరియు VVS 1 & VVS క్లారిటీ వజ్రాభరణాలనే విక్రయిస్తున్నాం. G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన అభరణాలను విక్రయించడం లేదు.

### ఎక్స్ఛేంజ్ పాలసి

వజ్రాభరణాలకు మార్పిడికైతే 100% బైబ్యాక్, బంగారు నగలుగా అయితే 90%, నగదుగా 85% బైబ్యాక్.

## FREE & FLEXI

### 11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!

బంగారం ధర పెరిగినా మీకే లాభం, తగ్గినా మీకే లాభం

**100% తరుగు లేదు**

అన్ని బంగారు నగలు, అన్‌కట్ వజ్రాభరణాలు మరియు వెండి వస్తువులకు వర్తిస్తుంది.

చిన్న వాయిదాలు:
రూ.1000 / రూ.1500 / రూ.2000 / రూ.2500 / రూ.5000
రూ.10000 / రూ.15000 / రూ.20000 / రూ.25000

## JEWELLERY EXCHANGE PLAN

### అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్

ఖర్చు లేకుండా,
ముందుగా పాత నగలు ఇచ్చి, కొత్త నగలు తీసుకోవచ్చు!

**100% V.A. లేదు!**

5వ నెల ఆఖరు నుంచి, కొనే నగను బట్టి, తరుగు (V.A.) లేకుండా నగలు కొనొచ్చు.

11 నెలల తర్వాత నగలు తీసుకొంటే ఏ బంగారు నగ అయినా కానీ, తరుగు ఛార్జీలు ఇవ్వాల్సిన పనిలేదు.

కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్, ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.

పాత నగలతో మాత్రమే కాదు, నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!











**99%**
**వెండి వస్తువులకు తరుగు లేదు!**

## లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

Lalithaa®
www.lalithaajewellery.com

Customer Care
90 99 999 916

BIS 916 హాల్‌మార్క్ లక్షలాది డిజైన్లు!

**సుచిత్రా సర్కిల్:** 113, ఏ సర్కిల్, గ్రీన్ పార్క్ అవెన్యూ, సుచిత్రా రోడ్. ఫోన్: 040 - 2703 5555 / 2784 5555, 8925848140 / 8925848141.
**సోమాజిగూడ:** SBR సౌక్, రాజీవ్‌గాంధి విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040-6748 6677.
**దిల్‌సుఖ్‌నగర్:** అర్చన కాంప్లెక్స్,కమలా నగర్ రోడ్, 1558 మెట్రో పిల్లర్‌కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్. ఫోన్: 9133832704 / 040-29334505.
**కూకట్‌పల్లి:** 2-22-298, PNR ఎంపైర్, కళామందిర్ పక్కన, KPHB మెట్రో స్టేషన్ సమీపం. ఫోన్: 040-2384 2277 / 2200 / 2299.
**చందానగర్:** 2-132, ఇన్ఫినిటి మాల్. ఫోన్: 040 - 2934350 / 7799775815.

**నిజామాబాద్-** ద్వారకా నగర్, గోపాల్‌బాగ్, హైదరాబాద్ రోడ్. ఫోన్: 08462-233555.

వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయవాడ • విజయనగరం • రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ • తిరుపతి • అనంతపురం • గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు • నరసారావుపేట
చిత్తూరు • అనకాపల్లి • సూళ్ళూరుపేట • గూడూరు • నెల్లూరు • కర్నూలు • అమలాపురం • తమిళనాడు • పుదుచ్చేరి • కర్ణాటక

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
18-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 200 పేజీలు: 10+4 వెల: 8.00

రాష్ట్రాభివృద్ధికి నిధులివ్వండి: సిఎం 7లో

సిద్దరామయ్యపై విచారణకు గవర్నర్ అనుమతి 9లో



శనివారం మంగళగిరి ఎయిమ్స్‌వద్ద క్యాండిల్ ర్యాలీ చేపట్టిన డాక్టర్లు

### కోల్‌కతా లేడీ డాక్టర్ హత్యాచార ఘటనకు నిరసన

# స్తంభించిన 'వైద్యం'

**దేశవ్యాప్తంగా నిలిచిన మెడికల్ సర్వీసులు**

**కమిటీ వేస్తున్నాం, సమ్మె విరమించాలన్న కేంద్రం**

**చికిత్సలు ఆగడంతో రోగులకు తీవ్ర ఇక్కట్లు**

**న్యూఢిల్లీ,ఆగస్టు 17:** కోల్‌కత్తా ట్రైనీ డాక్టర్ హత్యాచారం సంఘటనపై భారతీయ వైద్యుల సంఘం ఇచ్చినపిలుపు మేరకు శనివారం 24 గంటల బంద్‌కు పిలుపుతో దేశంలో వైద్యసేవలన్నీ నిలిచిపోయాయి. ముఖ్యంగా ఔట్‌పేషెంట్ సేవలకు అంతరాయం కలిగింది. శనివారం ఉదయం ఆరు గంటలనుంచి ఆదివారం ఉదయం వరకు ఈ అత్యవసర సేవల నిలిపివేత కొనసాగిస్తామని వైద్యులు ప్రకటించడంతో రోగులకు తీరని ఇక్కట్లు కలిగాయి. అత్యవసర కేసులు సైతం వైద్యచికిత్సలు అందక రోగులు అల్లాడిపోయారు. భారతీయ వైద్యుల సంఘం ఇచ్చిన పిలుపు కావడంతో అన్ని రాష్ట్రాల్లోను ఆ సంఘం ఆధ్వర్యంలో ఒకరోజుసమ్మెలో వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కూడా ఈ సమ్మె జరగడంతో రోగులకు వైద్యసేవలు అందక అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. విధినిర్వహణలో తమకు భద్రత >>7

# చేయూత ఇవ్వండి

## నిధులు కేటాయించి రాష్ట్రాన్ని ఆదుకోవాలని ప్రధాని మోడీకి సిఎం చంద్రబాబు వినతి

**పోలవరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయండి**

**వెనుకబడిన 8 జిల్లాలకు నిధులు కేటాయించండి**

**ప్రధానిని కోరిన సిఎం చంద్రబాబు**



శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందించాలని భారత ప్రధాని నరేంద్రమోడీని సిఎం చంద్రబాబు నాయుడు అభ్యర్థించారు.రాష్ట్రాన్ని అన్ని విధాలుగా మీరు ఆదుకోవాలి, అందుకు అనుగుణంగా మాకు నిధులు కేటాయించండని ప్రధానిని సిఎం చంద్రబాబు కోరారు.ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం చంద్రబాబునాయుడు శనివారం సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. ఏపీకి తాజా ఆర్థిక ప్రణాళికలో రాజధాని అమరావతితోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.15వేల కోట్లు నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆయనను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించి, సత్కరించారు. జ్ఞాపికను అందించారు. ఆయనతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి బడ్జెట్‌లో కేటాయించిన నిధులు త్వరితగతిన విడుదల చేయాలని విజ్ఞప్తి >>7

# రాష్ట్రమంతా డాక్టర్ల ఆందోళన

## నిలిచిన వైద్య సేవలతో రోగులు సతమతం




ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనకు నిరసనగా శనివారం ఆందోళన చేస్తున్న వైద్యులు

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** కోల్‌కత్తాలో వైద్యురాలి హత్యాచార ఘటనకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా వైద్యులు ఆందోళనలు కొనసాగుతున్నాయి.శనివారం ఆందోళనను తీవ్రతరం చేసారు.పలు జిల్లాల్లో 24గంటల పాటు అత్యవసర సేవలు తప్పించి వైద్యసేవలు నిర్వహించకూడదని వైద్యులు నిర్ణయించారు.నేడు రాష్ట్రమంతటా వైద్యులు విధులకు దూరంగా ఉన్నారు.వైద్యులు సేవలకు దూరంగా ఉన్నారు. దాంతో రోగులు ఇబ్బందులు పడ్డారు.విజయవాడ ఎన్టీఆర్ వైద్య,ఆరోగ్య విశ్వవిద్యాలయం బోధనాస్పత్రిలో జూనియర్ డాక్టర్లు విధులకు హాజరు కాలేదు.రాష్ట్రమంతటా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ఏరియా ఆస్పత్రులు,జిల్లా ఆస్పత్రులు, జీజీహెచ్‌ల్లో వైద్యులు,జూనియర్ డాక్టర్లు విధులకు ఉదయం 6గంటల నుంచి ఆదివారం ఉదయం ఆరుగంటల వరకు ఆందోళన కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు.వైద్యసేవలు నిలిచిపోవడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. విశాఖ, కాకినాడ, గుంటూరు. ఏలూరు, మచిలీపట్టణం, కర్నూలు, కడప, అనంతపురం,అమలాపురం వైద్యకళాశాల విద్యార్థులు ఘటనకు వైద్యురాలిపై అత్యాచారం,అనంతరం హత్య ఘటనలను వారు తీవ్రంగా ఖండించారు. వైద్యరంగంలో >>7



శనివారం జూపార్క్‌లో మొక్క నాటుతున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు

# ప్రతి పంచాయతీలో నర్సరీలు

**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

**జూపార్క్‌కు టిటిడి యేటా రూ. 5 కోట్లు ఇచ్చేలా చేస్తా: స్పీకర్ అయ్యన్న పాత్రుడు**

**తిరుపతి, ఆగస్టు 17, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పచ్చదనాన్ని పెంపొందించాలని, దానికోసం రాష్ట్రంలో 14 వేల పంచాయితీలలో నర్సరీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రభుత్వానికి, రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు తెలిపారు. తిరుపతి పర్యటనలో భాగంగా శనివారం శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శన శాలను ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా శాసన సభాపతికి జూ పార్క్ క్యూరేటర్ సెల్వం, ఆంధ్రప్రదేశ్ ఆర్‌అండ్‌బి సర్కిల్ అధికారిని యశోధ బాయ్, జిల్లా సిసిఎఫ్ నాగేశ్వర రావు, డిఎఫ్ఓ సతీష్ ఘన స్వాగతం పలికారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి జూ పార్క్‌లో సందర్శించి మొక్కలు నాటారు. శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ గత 24 ఏళ్ల తర్వాత తాను వెంకటేశ్వర జంతుప్రదర్శనశాల సందర్శించానని, సందర్శకులను ఆకర్షించడానికి కొత్త జంతువులను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్‌వి జూపార్కును అభివృద్ధి చేయడానికి టిటిడి నుంచి 5 కోట్ల రూపాయిలు ప్రతి ఎట మంజూరు చేసేలా తాను లేఖ రాస్తానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసే నర్సరీలను డ్వాక్రా సంఘాల పరిరక్షణకు అప్పగించి, సంఘాల మహిళలకు ఆదాయం వచ్చేలా ప్రభుత్వం అవసరమైతే కొంత బడ్జెట్‌ను కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పర్యావరణ హితం కోసం ప్రజలు నూతన ఆలోచనలు చేయడం హర్షించదగ్గ విషయమని, మిద్దెతోటల పెంపకంపై సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లతో చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా తీసుకొస్తామన్నారు. జగన్ ప్రతిపక్ష హోదా చట్ట పరిధిలో వ్యవహరిస్తామన్నారు. జగన్ అసెంబ్లీకి వచ్చి అవకాశం అడిగితే తప్పక కల్పిస్తానని స్పష్టం చేశారు.

శాసనసభలో కొత్తగా ఎన్నికైన 88 మంది శాసనసభ్యులు ఉన్నారని, వారందరికీ సభలో ఎలా మాట్లాడాలి ఏ అంశాలపై మాట్లాడాలి అనే విషయాలతో పాటు ఎలా ప్రవర్తించాలి అన్నదానిపై కూడా అవగాహన కల్పించడానికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గత అసెంబ్లీ సమావేశాల్లోనే సభ్యులు అనేక అంశాలపై ప్రస్తావించారని, ఒక్కో సభ్యునికి అసెంబ్లీలో మాట్లాడేందుకు గంట సమయమే కేటాయించాల్సిన అవసరం ఉన్నప్పటికీ రెండు గంటల పాటు మాట్లాడారని తెలిపారు. శాసన సభ్యులు తమ ప్రాంత ప్రజల సమస్యను తెలియజేయడానికి ఇది ఎంతో దోహదం చేస్తుందన్నారు. వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు కూడా శాసన సభ సమావేశాలకు వచ్చి ప్రజల సమస్యలను తెలియజేయడానికి ముందుకు వస్తే వారికి కూడా మాట్లాడేందుకు అవకాశం ఇస్తామని శాసన సభ స్పీకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జూ సిబ్బంది పాల్గొన్నారు.



# వైఎస్సార్సీకి ఆళ్లనాని రాజీనామా

**పార్టీ కార్యాలయం కూల్చివేతలో ఆరోపణలు అసత్యం: నాని**

**ఏలూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ఏలూరు జిల్లా వైఎస్సార్సీ కీలక నాయకుడు ఆళ్ళ నాని పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసారు. గత వారంలో ఆయన ఏలూరు జిల్లా వైఎస్సార్సీ అధ్యక్ష పదవికి ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.కేవలం వ్యక్తగత కారణాలు వల్ల తాను పార్టీ సభ్యత్వం కూడా వదులుతున్నానని ఆయన మీడియాతో చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు తాను వ్యక్తిగా ఎప్పుడు అందుబాటులో ఉంటానని స్పష్టంచేసారు. ఏలూరు పార్టీ కార్యాలయ భవనం కూల్చివేత విషయంపై తనపై వచ్చిన ఆరోపనలు కేవలం అపోహ మాత్రమేనని కొట్టివేసారు. పార్టీ కార్యాలయ విషయంలో స్థల యజమాని స్వాధీనం చేసుకోవడం వల్ల ఈ వ్యవహారంలో ఏలాంటి >>7

# ఉద్యోగ బదలీల మార్గదర్శకాలు జారీ

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.మొత్తం 12శాఖల్లో బదిలీలకు ఆమోదం తెలిపింది. ఆగస్టు19 నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేదాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెవెన్యూ,పంచాయతీరాజ్, పురపాలక, గ్రామ వార్డు సచివాలయాలు, గనులు, పౌరసరఫరాలు అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఇంజినీరింగ్ ఉద్యోగులు,దేవాదాయ,అటవీ,రవాణా, పరిశ్రమలు, విద్యుత్తు,వాణిజ్యపన్నులు,స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలోని ఉద్యోగుల బదిలీలకు అనుమతిచ్చింది. మరో వైపు ఉపాధ్యాయలు, వైద్యారోగ్య సిబ్బంది బదిలీలకు దూరంగా ఉన్నారు. ప్రజా సంబంధిత సేవల్లో ఉండే శాఖల్లో మాత్రమే బదిలీలకు అనుమతించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.ఈ నెలాఖరులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్సైజ్ శాఖలో బదిలీలకు సెప్టెంబరు 5 నుంచి 15 వరకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.అయిదేళ్లు దాటి ఒకే చోటే వున్న వారికి బదిలీ తప్పనిసరని సమాచారం! ఈ పర్యాయం సుదీర్ఘకాలం ఒకే చోట పనిచేసిన గుర్తింపు పొందినఉద్యోగుల సంఘాలనాయకులకు సిఫార్సులున్నా, బదలీ తప్పనిసరంటున్నారు.

# రాష్ట్రంలో మరో 7 ఎయిర్ పోర్టులు

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**

**సిఎం చంద్రబాబుతో కలిసి విమాన రంగంపై సమీక్ష జరిపిన కేంద్ర మంత్రి**



శనివారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో మరో ఏడు విమానాశ్రయాలను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. దీంతో ఏపీలో మొత్తం 14 విమానాశ్రయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా శనివారం కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యాలయాన్ని సందర్శించారు. రాష్ట్రానికి చెందిన ఆ శాఖ కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు ఆహ్వానంపై అక్కడి వెళ్లిన ఆయనకు సాదారంగా స్వాగతం పలికారు.రాష్ట్రంలో అదనపు విమానాశ్రయాల ఏర్పాటు.అంతర్జాతీయ సర్వీసులు అందుబాటులోకి తీసుకుని రావడం వంటి అంశాలపై కేంద్రమంతి కింజరపు రామ్మోహన్‌నాయుడు, అధికారులతో కలిసి సమీక్షను నిర్వహించారు. ఎపిలో విమాన రంగం అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.

రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుపై ప్రతిపాదనాలపై అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతం ఈ సమీక్షాంశాలను కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు మీడియాకు వివరించారరు. రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు భూమిని గుర్తిస్తే తమ శాఖ తరపున సహకారం అందిస్తామన్నారు. శ్రీకాకుళం, దగదర్తి, కుప్పం, నాగార్జునసాగర్‌లో >>7



శనివారం విజయనగరం జిల్లాలో భూముల వివరాలను తెలుసుకుంటున్న రెవెన్యూశాఖ ప్రధాన కార్యదర్శి సిసోడియా

# అమ్మకం ఎంత! కొన్నదెవరు?

**అసైన్డ్ భూముల లావాదేవీలపై సిసోడియా ఆరా**

**భోగాపురం ప్రాంతంలో రెవెన్యూ రికార్డుల తనిఖీ**

**ప్రజల నుంచి 80 వినతుల స్వీకరణ**

**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఆర్‌పి. సిసోడియా శనివారం ఉత్తరాంధ్రలో పర్యటించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆయన విశాఖతోపాటు విజయనగరం జిల్లాలో అధికారులతో కలిసి పర్యటించి భూముల రికార్డుల్లో తేడాలను గుర్తించామని, వాటిపై చర్యలకు దిగాలనే ఆదేశాలు జారీ చేశామని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఆర్‌పి సిసోడియా చెప్పారు.భోగాపురం సమీపంలో ఉన్న 22 ఎ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డులను ఆయన పరిశీలించారు. విజయనగరం జిల్లాలోభోగాపురం మండలం కొత్త మరడపాలెం సమీపంలో ఉన్న 22ఎ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డులను ఆర్‌పి సిసోడియా పరిశీలించారు. ఎఫ్‌సిఓ అడంగల్ తదితర భూముల రికార్డుల వివరాలను ఆర్డీఓ సూర్యకళను అడిగి తెల్సుకున్నారు.

రైతులతో మాట్లాడి ఎవరు కోనుగోలుచేశారు? ఎంత భూమి కొనుగోలు చేశారు? అన్న అంశాలను అడిగి తెల్సుకున్నారు. అనంతరం అక్కడి నుంచి భోగాపురం రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి పలు దస్త్రాల వివరాలను అడిగి వాటిని >>7

# అమరావతిలో జాతీయ న్యాయ వర్సిటీ ఏర్పాటు

**ముందుకొచ్చిన బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా** 7లో

ప్రస్తుత ఖరీఫ్ సీజనుగాను కొన్నిపంటల సాగు ఆశాజనకంగా సాగుతుండగా, మరికొన్ని పంటల పరిస్థితి నిరాశను కలిగిస్తున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో అతివృష్టి, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరి స్థితుల నేపథ్యంలో ఖరీఫ్‌పంటల సాగు అనుకున్నంత మేర ఫలితాలను ఇస్తాయా లేదా అనేది సందిగ్ధమే అవుతోంది. ఈ ఖరీఫ్ సీజనులో ఈఖరీఫ్ సీజను ప్రారంభం నుండి ఇప్పటి వరకూ దేశవ్యాప్తంగా 7శాతం మేర అధికవర్షపాతం రికార్డయింది. జూన్ నెలనుండి గతవారం వరకూ దేశవ్యాప్తంగా సాధారణ వర్షపాతం 509.6 సెంటీమీర్లకు గాను 545.9 సెంటీమీటర్లు కురిసింది. తూర్పు, ఈశాన్య భారతదేశంలో మాత్రం సాధారణం కంటే 12శాతం తక్కువ వర్షపాతం రికార్డయింది. ఇక్కడ సాధారణ వర్షపాతం 825.8 సెంటీమీటర్లకుగాను 729.8 సెంటీమీటర్లు



నమోదైంది. అలాగే వాయువ్య భారతదేశంలో కూడా 5 శాతం తక్కువగా కురిసింది. సాధారణ వర్షపాతం 337.8సెంటీమీటర్లకు 319.2 సెంటీ మీటర్లు పడింది. రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, జమ్మూ, కశ్మీర్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, పంజా బ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. అయితే చండీఘఢ్, తూర్పు రాజస్థాన్, హిమాచల్ ప్రదేశంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఇక మధ్య భారతదేశం, దక్షిణ ద్వీపకల్పంలో సాధారణం కంటే ఎక్కువగానే వర్షపాతం రికార్డయింది.

# ఆశ, నిరాశల్లో ఖరీఫ్ సాగు

**సిహెచ్ వి వి రఘుబాబు**

ప్రకృతి వైపరీత్యాలు, అతివృష్టి, వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయ విధానాల్లో మార్పులు, పెట్టుబడులకు అనుగుణంగా మద్దతు ధరలు లేకపోవడం వంటి వాటితో దేశ వ్యవసాయ రంగం అన్నివైపుల నుండి పెనుసవాళ్లను ఎదుర్కొంటోంది. పెట్టుబడులు పెరుగుతున్నా సేద్య విస్తీర్ణం పెరగడం లేదు సరికదా ఉన్న విస్తీర్ణంలో కూడా తగ్గుతూ వివిధ పంటల సాగు వెనుకబడిపోతోంది. అందుకు తగినట్లుగా రైతులకు గిట్టుబాటు ధరలు లభించడంలేదు. మరోవైపు అతివృష్టికి తోడు మార్కెట్ మాయాజాలం వల్ల రైతులు నష్టపోతూనే ఉన్నారు. దేశంలో సగం వ్యవసాయ వర్షాల మీదే ఆధారపడి ఉంటుంది. వాతావరణంలో మార్పుల కారణంగా వర్షాలు సమృద్ధిగా కురవకపోవడంతో పలురాష్ట్రాల్లో భూగర్భజలాలు నానాటికి తగ్గిపోతున్నాయి. రాజస్థాన్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఎడారీకరణ పెరిగిపోతోంది. గత 60ఏళ్లలో దేశంలో 2.2కోట్ల బావులు తవ్వారనేది ఐక్యరాజ్య సమితి పరిశోధనలో తేలింది. రానురాను బావులలోతు పెరుగుతోందని, అయినా నీళ్లురావడం కష్టంగా ఉందనేది స్పష్టమైంది. పశ్చిమ భారత దేశంలో 30 శాతం బావులు ఎండిపోయాయి. ఇక తెలుగు రాష్ట్రాల్లో ఖరీఫ్ సీజను ప్రారంభమైనా ఎక్కువ రోజులు వర్షాలు లేకపోయినా, అప్పుడప్పుడూ పడుతున్న వానలతో ఖరీఫ్ సాగు వేగం అందుకుంది. నిన్న మొన్నటి వరకూ వర్షాల కోసం రైతన్నలునిత్యం ఆకాశంవైపు ఎదురు చూశారు. ఈ సీజనులో ఇటీవలకాలం వరకూ లోటు వర్షపాతమే నమోదైంది. అయితే గత నెల, ఈ నెలలో కురిసిన వర్షాలకు జిల్లాల్లో రైతులు వరి, పత్తి, మొక్కజొన్న, పెసర తదితర పంటల సాగుచేశారు. ఇదే సమయంలో మరికొన్ని ప్రాంతాలోనవానలు ముఖం చాటేయడం, మరోపక్క ఎండలు మండుతుండటంతో భూములు ఎండిపోయి విత్తనాలు మొలకెత్తే పరిస్థితులు ఎదురవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో గత 15 రోజులుగా ఒక్క చుక్క కూడా వర్షం కురవలేదు. దీంతో వరి నారుమళ్లు, పొలాల్లో వెదజల్లిన వరి విత్తనాలకు తేమలేకకొన్ని మొలకరాకపోగా, వచ్చినవి ఎండిపోతున్నాయి. పలు ప్రాంతాల్లో పొడి దుక్కిలోనే విత్తనాలు నాటగా, చిన్న వానలకు కొన్ని విత్తనాలు మొలకెత్తగా, దాదాపు 70శాతం గింజలు భూమిలోనే పాడయ్యాయి. మళ్లీ వర్షాలతో ఇంకొన్ని చోట్ల ఉన్న పంటలు వరద ముప్పునకు గురవుతుండటం రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రస్తుత ఖరీఫ్ సీజను గాను కొన్ని పంటల సాగు ఆశాజనకంగా సాగుతుండగా, మరికొన్ని పంటల పరిస్థితి నిరాశను కలిగిస్తున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో అతివృష్టి, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఖరీఫ్ పంటల సాగు అనుకున్నంత మేర ఫలితాలను ఇస్తాయా లేదా అనేది సందిగ్ధమే అవుతోంది. ఈ



ఖరీఫ్ సీజనులో ఈ ఖరీఫ్ సీజను ప్రారంభం నుండి ఇప్పటి వరకూ దేశవ్యాప్తంగా 7శాతం మేర అధికవర్షపాతం రికార్డయింది. జూన్ నెలనుండి గతవారం వరకూ దేశవ్యాప్తంగా సాధారణ వర్షపాతం 509.6 సెంటీమీర్లకు గాను 545.9 సెంటీమీటర్లు కురిసింది. తూర్పు, ఈశాన్య భారతదేశంలో మాత్రం సాధారణం కంటే 12శాతం తక్కువ వర్షపాతం రికార్డయింది. ఇక్కడ సాధారణ వర్షపాతం 825.8 సెంటీమీటర్లకుగాను 729.8 సెంటీమీటర్లు నమోదైంది. అలాగేవాయువ్య భారతదేశంలో కూడా 5శాతం తక్కువగా కురిసింది. సాధారణ వర్షపాతం 337.8 సెంటీమీటర్లకు 319.2 సెంటీమీటర్లు పడింది. రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, జమ్మూ, కశ్మీర్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, పంజాబ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. అయితే చండీఘఢ్, తూర్పు రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశంలోని కొన్ని ప్రాంతాల్లో భారీవర్షాలు కురిశాయి. ఇక మధ్య భారతదేశం, దక్షిణ ద్వీపకల్పంలో సాధారణం కంటే ఎక్కువగానే వర్షపాతం రికార్డయింది. మొత్తంగా ఈ ఖరీఫ్ సీజను ప్రారంభం నుండి గతవారం వరకూ అరుణాచల్‌ప్రదేశ్‌లో17శాతం, పశ్చిమబెంగాల్‌లో20శాతం, జార్ఖండ్‌లో 15 శాతం, బీహార్‌లో 25 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 16 శాతం, ఢిల్లీలో 30శాతం, పంజాబ్‌లో 42 శాతం, హిమాచల్ ప్రదేశ్‌లో 28శాతం, జమ్ము, కశ్మీర్‌లో 35శాతం లోటు వర్షపాతం రికార్డయింది. అత్యధికంగా వర్షపాతం నమోదైన రాష్ట్రాల్లో తమిళనాడు (65 శాతం), వెస్ట్ రాజస్థాన్ (62 శాతం), రాయలసీమ (40 శాతం), తెలంగాణ(22 శాతం), కోస్టల్ ఆంధ్రప్రదేశ్ (41 శాతం) ఉన్నాయి. ప్రస్తుతం దేశంలో తటస్థనినో పరిస్థితులున్నాయి. ఈ నెలచివరి నాటికి వర్షాలు ఆశాజనకంగా పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో దేశంలోని వివిధ రాష్ట్రాలో ఖరీఫ్ పంటల సాగు ఒకింత గందరగోళానికి గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో ఇప్పటివరకూ 979.89లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో ఖరీఫ్ పంటల సాగు జరిగింది. గత ఏడాది ఇదే సీజనులో ఇదే సమయానికి 966.40 లక్షల హెక్టార్లలో పంటలు వేశారు. ఇందులో వరి విస్తీర్ణం 331.78 లక్షల హెక్టార్లు కాగా, గత సీజనులో 318.16 లక్షల హెకార్లుగా నమోదైంది. అయితే పత్తి, ఆముదం, రాగి గంట్లు తదితర పంటల సాగువిస్తీర్ణం మాత్రం తగ్గుదల చోటు చేసుకుంది. వీటిలో అత్యధికంగా పత్తి సాగు విస్తీర్ణం గత ఏడాది ఇదే సీజను కంటే -10.74 శాతం మేర తక్కువగా ఉంది. గత ఏడాది ఖరీఫ్ సీజనులో ఇదే సమయానికి 121.24 లక్షల హెక్టార్లలో పత్తిని సాగుచేయగా, ఈ సీజనులో ఇప్పటి వరకూ 110.49 లక్షల హెక్టార్ల విస్తీర్ణానికే పరిమితం అయింది. ఇక పప్పు ధాన్యాలసాగు విస్తీర్ణం కూడా గతసారి 110.08 లక్షల హెక్టార్లు కాగా, ఈసారి 117.43 లక్షల హెక్టార్లకు, ముతక తృణ ధాన్యాల సాగు విస్తీర్ణం 173.13లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో వేయగా, గతఏడాది 171.36 లక్షల హెక్టార్లలో వేయడం జరిగింది. అలాగే నూనెగింజల సాగు కూడా గతం కంటే ఈసారి పెరిగింది. గత సీజనులో నూనె గింజల సాగు 182.17 లక్షల హెక్టార్లుకాగా, ఇప్పుడది 183.69లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగైంది. ఇక వరి ఇప్పటివరకూ 331.78లక్షల హెక్టార్లలోను, కందులు 44.57 లక్షల హెక్టార్లలోను, మినుములు 27.76లక్షల హెక్టార్లలోను, పెసరలు 32.78లక్షల హెక్టార్లలోను, సజ్జలు 65.69 లక్షల హెక్టార్లలో, మొక్కజొన్న 85.17 లక్షల హెక్టార్లలో, వేరుశెనగ 45.42లక్షల హెక్టార్లలో, సోయాబీన్ 124.69 లక్షల హెక్టార్లలో, చెరుకు 57.68 లక్షల హెక్టార్లలో, పత్తి 110.49 లక్షల హెక్టార్లలో సాగుచేశారు. కాగా తెలంగాణలో ఇప్పటి వరకూ 72.72 శాతం మేర వివిధ పంటలు సాగయ్యాయి. ఖరీఫ్ సాధారణ విస్తీర్ణం 51.73 లక్షల హెక్టార్లు కాగా, ఇప్పటివరకూ 37.61లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగయ్యాయి. వీటిలో అత్యధికంగా పత్తి 83.41 శాతం మేర 16.85ల్లో హెక్టార్లలోవేశారు. రెండో ప్రధాన పంటగావరి 59.48శాతం చొప్పున 13.61 లక్షల హెక్టార్లలో నాట్లుపడ్డాయి. వరి, కంది, మినుము, పెసర, మొక్కజొన్న తదితరఆహార ధాన్యాల సాగు 60.44 శాతంగా 17.54 లక్షల హెక్టార్లలో సాగయ్యాయి. అయితే ఇది గతఏడాది ఇదేసమయానికి సాగైన విస్తీర్ణంకంటే తక్కువ కావడం విశేషం. ఇక వేరుశెనగ, సన్‌ఫ్లవర్, ఆముదం, సోయాబీన్ తదితర ఆయిల్ పంటల సాగు గతఏడాది కంటే తక్కువగా వేశారు. గతఏడాది 1.81లక్షల హెక్టార్లలో సాగుకాగా, ఈసారి 1.56 లక్షలహెక్టార్లకు పరిమితమైంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో 34.26 లక్షల హెక్టార్ల సాధారణ ఖరీఫ్ విస్తీర్ణంకాగా, ఇప్పటి వరకూ 81 శాతం మేర 18.43 లక్షల హెక్టార్లలో వివిధపంటలు సాగుచేశారు. ఇందులో అత్యధికంగా 94శాతం చొప్పున 8.63లక్షల హెక్టార్లలో వరి నాట్లు పడ్డాయి. అలాగే వరితోపాటు, మొక్కజొన్న, కంది, మినుము, పెసర, ఉలవలు, శెనగలు తదితర ఆహార ధాన్యాల సాగు97 శాతం మేర 11.85లక్షల హెక్టార్లలో వేశారు. గత ఏడాది ఇదే కాలానికి 59శాతంగా10.64లక్షల హెక్టార్లలోనే ఆహార ధాన్యాలు సాగు చేశారు. కాగా వేరుశెన, సన్‌ఫ్లవర్ తదితర ఆయిల్ పంటలు 2.97లక్షల హెక్టార్లలో వేశారు. ప్రధాన వాణిజ్యపంట పత్తికి సంబంధించి 3.49 లక్షల హెక్టార్లలో సాగైంది. ●

పశ్చిమ బెంగాల్

కోల్‌కతా అట్టుడుకుతోంది. దాని ప్రభావం దక్షిణాది వరకు కనిపిస్తోంది. ఆసుపత్రుల్లో సేవలు స్తంభిస్తున్నాయి. డాక్టర్లు సమ్మె చేస్తున్నారు. తమ పని ప్రదేశాల్లో భద్రత కావాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా మహిళా డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది తమకు తగిన భద్రత కల్పించనిదే ఆసుపత్రులకు వెళ్లబోమని ప్రకటిస్తున్నారు. కోల్‌కతా డాక్టర్లకు మద్దతుగా దేశంలోని వైద్యసిబ్బంది అందరూ ఆందోళన బాటపట్టారు. దీనంతటికి కారణం పదిరోజుల క్రితం కోల్‌కతాలోని ఆర్జీకార్ ప్రభుత్వ వైద్యశాలలో జరిగిన దారుణ ఘటన. ఒక జూనియర్ డాక్టర్‌పై అతి దారుణంగా అత్యాచారం, హత్య జరగడంతో అది దేశవ్యాప్తంగా తీవ్రసంచలనం సృష్టించింది. పన్నెండు సంవత్సరాల క్రితం ఢిల్లీలో జరిగిన నిర్భయ ఉదంతం ఇప్పటికి ప్రకంపనలు సృష్టిస్తూనే ఉన్నా అటువంటి అమానవీయ ఘటనలు మళ్లీమళ్లీ జరగకుండా తీసుకొంటున్న గట్టి చర్యలేవీ కనిపించడం లేదనే చెప్పాలి. అత్యాచారం, హత్యఘటన ఒక ఎత్తయితే, దాని ప్రభావం వైద్యరంగం, సర్వీసులపై ఎలా చూపుతోందన్నది మరోఎత్తు. ఉదంతం రాజకీయ రంగును కూడా పులుముకోవడంతో రోజుకో మలుపు తిరుగుతూ అందరిలో ఆసక్తి పెంచుతున్నదిగాని సమస్యకు పరిష్కారం కనుగొనడానికి ఎవరూ ఆలోచిస్తున్నట్లు కనబడడం లేదు. 9వ తేదీ ఉదయం ఘటన జరిగినప్పటి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరినొకరు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి గాని, అటువంటి దుర్ఘటన మళ్లీజరగకుండా ఏం చర్యలు తీసుకుంటున్నాయో తెలియదు. పోలీసు వలంటీర్ అయిన సంజయ్‌రాయ్ అనే వ్యక్తే ప్రధాన నిందితుడని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులోనే తేలింది. అయితే అతడొక్కడే నిందితుడా, మరికొందరు ఉన్నారా? అనే ప్రశ్నలకు సరైన సమాధానాలు లభించడంలేదు. జరిగింది సామూహిక అత్యాచారమని పోస్టుమార్టం నివేదిక వెల్లడించింది గనుక కచ్చితంగా మరికొందరి ప్రమేయం ఉందని స్పష్టమవుతోంది. ఈ దారుణఘటనపై స్పందించిన హైకోర్టు కేసును సిబిఐ విచారణకు అప్పగిస్తూ ఆదేశాలు జారీచేసింది. గత మంగళవారం (13, ఆగస్టు) కేసును సిబిఐ చేపట్టిన తర్వాత చాలా ఆసక్తికరమైన విషయాలే వెలుగు

# ఏదీ చికిత్స!

**ఎ.వి.వి ప్రసాద్**

చూస్తున్నాయి. చివరికవి అధికార టిఎంసి పునాదులను కదిలించినా ఆశ్చర్యపోనక్కరలేదనే అభిప్రాయం వినిపిస్తోంది. ఆర్జీకర్ వైద్యకళాశాలలో సెక్యూరిటీ విధుల్లో ఉన్న ఓ దుర్మార్గుడే దారుణానికి పాల్పడితే, ఇక తమకు దిక్కెవరని వైద్య విద్యార్థినులు వేస్తున్నప్రశ్నకు మమత ప్రభుత్వం గాని, కేంద్రంగాని సరైనసమాధానం చెప్పలేకపోతున్నాయి. ఢిల్లీలో జరిగిన నిర్భయఘటన తర్వాత అత్యాచార నిరోధక చట్టాలకు బాగా పదును




డాక్టర్ల ఆందోళనలు

పెట్టారు. పోక్సో చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తున్నారు. ఒకటి రెండు సందర్భాలలో నిందితులకు ఉరిశిక్షలు కూడా పడ్డాయి. ఇన్ని జరిగినా అత్యాచారాలు, హత్యలు నిర్నిరోధంగా సాగిపోతూనే ఉన్నాయి. ఈ ఘటనలన్నిటిని జాగ్రత్తగా పరిశీలించి చూస్తే, ప్రతి సందర్భంలోను వాటి వెనుక ఏదోఒక రాజకీయ ప్రమేయం ఉన్నట్లే కనిపిస్తుంది. ఏరాజకీయ ప్రమేయం లేకపోతే, ఇన్నిఉదంతాలు ఎలా రోజురోజుకు పెరుగుతున్నాయనే సందేహం కలుగుతుంది. నిందితుని అరెస్టుచేసినట్లు చెబుతున్నారుగానీ, అతడుఒకడా, అనేకమందా? అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం దొరకడం లేదు. పోస్టుమార్టం నివేదిక ప్రకారం నిందితులు చాలా మందే ఉండి ఉండొచ్చు. అయితే వారెవరో బయటకు తెలియడం లేదు. ఈ ఉదంతంలో ఆశ్చర్యంకలిగించే మరో ఉపకథ కూడా ఉంది. వైద్యకళాశాల ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌తీరు చాలా అనుమానాస్పదంగా కనిపిస్తోంది. కాలేజీ క్యాంపస్ లోపల జరిగినదారుణ ఘటనపై ఆయన నుంచి తొలుత ఎలాంటి స్పందనా లేదు. హత్య జరిగిందంటూ సకాలంలో పోలీసులకు ఫిర్యాదు కూడా చేయలేదు. స్థానికులే తమకు తెలియగానే పోలీసు స్టేషన్‌కు పరుగెత్తి ఫిర్యాదు చేశారు. వైద్య విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో ఘోష్ రాజీనామాచేశారు. కానీమమత సర్కారు దానిని ఆమోదించకపోగా ఆయనను కోల్‌కతా నేషనల్ మెడికల్ కాలేజీకి బదలీ చేసింది. ఇది నిజంగా విడ్డూరమే. ఘోష్‌పై గతంలో అనేక ఆరోపణలున్నాయి. ఘోష్‌పై కఠిన చర్యలు తీసుకోకుండా, ఆయనను కాపాడేందుకు మమత ప్రభుత్వం ప్రయత్నించడమేమిటనిప్రశ్నిస్తున్నారు. ఘోష్‌పై కఠిన చర్యలు తీసుకోకుండా ఆయన్ని కేవలం బదలీమాత్రమే చేయడంతో మోడీ ప్రభుత్వాన్నికూడా అందరు తప్పుపడుతున్నారు. ఘోష్‌ను తక్షణం సెలవుపై వెళ్లాలని సిజె ఆదేశించడంతో ఆయన వ్యక్తిత్వంపై కూడా విమర్శలు పెల్లుబుకుతున్నాయి. ఘోష్‌పై ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదని హైకోర్టు ప్రశ్నించింది. ఈ ఘోష్‌కు, సంజయ్‌రాయ్‌కి మధ్యగల లింక్‌ఏమిటనేది సిబి దర్యాప్తులో తేలవలసిఉంది. అది తేలితే మరికొందరు నాయకుల జాతకాలుకూడా బయటపడతాయి. వైద్యవిద్యార్థిని హత్యాచార ఘటన నేపథ్యంలో జాతీయ వైద్యమండలి (ఎన్ఎంసి) దేశంలోని అన్నివైద్యకళాశాలలకు కొన్నిమార్గదర్శకాలు జారీ చేసింది. ఆ సూచనలు బాగున్నాయి కానీఅవి సమస్యను పరిష్కరించేవిగాలేవు. వైద్య పరిశోధనలో ఉన్న ఓ మహిళా డాక్టర్ విశ్రాంతి తీసుకొంటున్న చోటుకు ఒక మగ వలంటీర్ఎలా ప్రవేశించగలిగాడు? అనే కోణంలో ఎవరూ ఆలోచించడం లేదు. ఘోష్ రాజీనామా చేస్తే ఆయనకు మరో ఉన్నత పదవిని ఎలా ఇచ్చారు? అనేది కూడా దర్యాప్తు పరిధిలోకి తేవలసిఉంది. సిబిఐ దర్యాప్తు నిష్పాక్షికంగా సాగితే కచ్చితంగా కొన్ని 'పెద్ద తలకాయల' పేర్లు బయటికి వస్తాయి. ఈ దుస్థితి కోల్‌కతా ఆసుపత్రిలోనే కాదు, దేశమంతా ఉంది. హత్యాచార ఘటనపై నిష్పాక్షిక దర్యాప్తు జరగాలన్నది ఒక కోణమైతే, ఆ ఘటన ఫలితంగా దేశవ్యాప్తంగా ఆస్పత్రుల సేవలు స్తంభించడం మరో కోణం. ఈ రెండింటికి తక్షణం పరిష్కారాలు కావాలి. ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తే మరో ఘటన ప్రత్యక్షమవుతుంది. మొన్న నిర్భయ, నిన్న దిశ, నేడు మహిళా డాక్టర్.. రేపు! ●

థాయిలాండ్

ఆగ్నేయాసియా కూటమిలోని కీలక దేశం థాయిలాండ్‌లో రాజకీయ ప్రకంపనలు కొనసాగుతున్నాయి. విస్తీర్ణంలోప్రపంచంలో 50వ దేశంగా పేరున్న థాయిలాండ్‌లో రాజకీయ చైతన్యం కూడా ఎక్కువే. విభిన్న దేశాల సంస్కృతులను కలబోసుకున్న థాయిలాండ్ ప్రజల్లో అవగాహన, చైతన్యంకూడా ఎక్కువగానే ఉంటాయి. అందువల్లనే ప్రభుత్వాలనుకూడా ఇట్టే మార్చేస్తూ ఉంటారు. థాయిలాండ్ రాజకీయాల్లో ఎక్కువకాలం పాలించిన షినవత్ర కుటుంబానికి చెందిన వారసురాలే ఈవారంలో ప్రధానమంత్రి పదవికి ఎంపికయ్యారు. పటోంగ్టార్న్ షినవ్రత థాయిలాండ్‌లో ప్రధాని పదవిని చేపట్టిన అతిపిన్న వయస్కురాలనే చెప్పాలి. 247 మంది సభ్యుల మద్దతున్న ప్యూథాయ్ పార్టీ తనకు అనువుగా 11 పార్టీలను కలుపుకుని కూటమి కట్టింది. మొత్తంగా 314 మంది సభ్యుల మద్దతు రావడంతో వారంతా ఇప్పుడు పెటోంగ్టార్న్‌కు మెజార్టీ మద్దతు తెలిపారు. నైతిక నియమాలు ఉల్లంఘించారని, రాజ్యాంగ పదవిని దుర్వినియోగంచేసారన్న అభియోగాలపై ఇప్పటివరకూ ప్రధానిగా కొనసాగిన స్రెట్టా తావిసిన్‌ను అక్కడి రాజ్యాంగ ధర్మాసనంపదవినుంచి తొలగించడంతో ఆకస్మిక రాజకీయ పరిణామాల్లో పెటోంగ్టార్న్ షినవ్రతను ఈ పదవి వరించింది. అంతేకాకుండా రాజకీయంగా ఎక్కువ కాలం పాలించిన షినవ్రత కుటుంబం నుంచే మూడో ప్రధానిగా పెటోంగ్టార్న్ ఎంపికయ్యారు. గతంలో పెటోంగ్‌టార్న్‌తండ్రి తక్షిణ్ షినవ్రత, ఆమెమేనత్త ఇంగ్లక్ షినవ్రతలు ప్రధానమంత్రులుగాపనిచేసిన సంగతి తెలిసిందే. థాయిలాండ్ ప్రధానిగా అతిపిన్న వయస్కురాలిగానే కాకుండా రెండోమహిళా ప్రధానిగా ఇప్పుడు పెటోంగ్టార్న్ రికార్డు సృష్టించారు. థాయిలాండ్‌లో ప్రధానిగా ఉన్న థావిసిన్‌ను తప్పించాలంటూ40మంది సెనేటర్లు రాజ్యాంగ ధర్మాసనానికి ఫిర్యాదులు చేసారు. మాజీ న్యాయవాది పిచిట్ చ్యూన్‌బాన్‌ను ప్రభుత్వ పదవిలోకి తీసుకోవడం నిబంధనలు ఉల్లంఘించారని, అంతేకాకుండా కోర్టుధిక్కారం కింద 2008లో ఆరునెలలు జైలుశిక్ష అనుభవించారని సెనేటర్లు ఆరోపించారు. అంతేకాకుండా కోర్టు అధికారులను కూడా లంచం ఇచ్చేందుకు ప్రలోభాలు పెట్టారని, 55,218 డాలర్లు లంచం సొమ్మును

# షినవత్ర వంశీకురాలికే పీఠం!

**గన్ని మోహన్**

ఒక పేపర్ కిరాణా సంచిలో పెట్టి ఇవ్వబోయరని సెనేటర్లు ధర్మాసనంలో వివరించారు. జైలు శిక్షపడిన వ్యక్తిని ప్రభుత్వపదవిలోకి తీసుకురావడం అంటే థావిసిన్ నైతిక నియమాలు ఉల్లంఘించినట్లేనని సెనేటర్లు చేసిన వాదనను కోర్టు ఏకీభవించింది. పిచిట్‌కు ప్యూథాయ్‌పార్టీ వ్యవస్థాపకుడు థక్సిన్ షినవత్రాతో విస్తృత సంబంధాలున్నాయని కూడావారు ఆరోపించారు. అందువల్లనే థావిసిన్ ప్రధానికాగలిగారని ఇదిరాజ్యాంగ నియమాలకు విరుద్ధం అని తేల్చడంతో ధర్మాసనం ఎదుట థావిసిన్ ఈఫిర్యాదులు అవాస్తవమని నిరూపించుకోలేకపోవడంతో ఆయన్ను పదవి నుంచి తప్పిస్తూ కోర్టు ఆదేశాలిచ్చింది.



పేటోంగ్టార్న్ షినవత్ర

థాయిలాండ్‌లో రాజ్యాంగ ధర్మాసనంవల్ల పదవులు కోల్పోయిన ప్రధానుల్లో థావిసిన్ నాల్గవ ప్రధానికావడం గమనార్హం. అవినీతి ఆరోపణలు, జడ్జిలకు లంచం ఎరవేసారన్న ఆరోపణలపైనే థావిసిన్‌కు పదవీగండం ఏర్పడింది. ఇక కొత్తప్రధానిగా తన వారసురాలినే నియమించుకునేందుకు షినవత్ర చక్రంతిప్పారనే తెలుస్తోంది. ప్యూతాయ్‌పార్టీ వ్యవస్థాపకుడు, బిలియనీర్ థక్సిన్ షినవత్ర తన వారసురాలు పెటోంగ్‌టార్న్‌కు మద్దతు పుష్కలంగా వచ్చేటట్లు కూడా పావులుకదిపినట్లు రాజకీయాలు స్పష్టం చేస్తున్నాయి. 493మంది సభ్యులున్న పార్లమెంటులో 314మంది సభ్యుల మద్దతు పెటోంగ్‌టార్న్‌కు లభించింది. 'ఉంగ్-ఇంగ్' అనే నిక్‌నేమ్‌తో విస్తృతంగా పలుకుబడి సాధించుకున్న ఈ యువతి మూడేళ్లక్రితమే రాజకీయాల్లోకి వచ్చింది. కుటుంబ వాణిజ్యసామ్రాజ్యాధిపతిగా ఉన్న పెటోంగ్‌టార్న్ ప్యూథాయ్‌పార్టీలో అడ్వయిజరీ కమిటీలో చేరి క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చింది. మిలిటరీ తిరుగుబాటుతో పదవినుంచి దిగిపోయిన థక్సిన్ తర్వాత ఆయన సోదరి యింగ్లక్ కూడా పదవిని చేపట్టారు. ఆమెను కూడా రాజ్యాంగకోర్టు తొలగించింది. కొద్దికాలంపాటు విదేశాల్లో తలదాచుకున్న థక్సిన్, యింగ్లక్ ఇరువురు కూడా గత ఏడాదే స్వదేశానికి తిరిగివచ్చి క్రియాశీలకంగా నిలిచారు. థాయిలాండ్‌లో ఇప్పుడు రాజకీయాలు రాజరిక మిలిటరీ వ్యవస్థకు, అతివాదసంకీర్ణ పార్టీలమధ్య నలుగుతోంది. పార్టీలన్నింటికీ ప్యూథాయ్ ఛత్రంలా పనిచేస్తోంది. 2014 తిరుగుబాటు తర్వాత ఆర్మీ జనరల్ ప్రయూత్ ఛాన్ ఓఛా అధికారం చేపట్టారు. 2019వరకూ మిలిటరీ పాలనలోనే కొనసాగిన థాయిలాండ్‌లో మొట్టమొదటిసారిగా ఎన్నికలు జరిగాయి. స్రెట్టా థావిసిన్ 2023లో ప్యూథాయ్‌పార్టీ మళ్లీ పగ్గాలుచేపట్టింది. దేశంలోని ఇతర కీలక పార్టీలు మూవ్ ఫార్వార్డ్ పార్టీ, ప్యూథాయ్‌లు సంకీర్ణం నుంచి బయటికి వచ్చి ఎన్నికల్లో పాల్గొన్నాయి. రాజరికంవైపు ఎంపిఎఫ్ పార్టీ మొగ్గుచూపించింది. అయితే మిలిటరీ ఆధ్వర్యంలోని సెనేట్ ఆపార్టీని అధికారంలోకిరానీయలేదు. అదే అదనుగా ప్యూథాయ్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాజ్యాంగ కోర్టు ఎంఎఫ్‌పి పార్టీని ఈ ఏడాది రద్దుచేసింది. పార్టీ సభ్యులు పదేళ్లపాటు రాజకీయాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. ఇదేతరుణంలో అనుకోకుండా ఇప్పుడు పేటోంగ్టాన్ ప్రధానిరేసులోకి వచ్చింది తెరవెనుకఅంతా తమ కుటుంబ పెద్దలేకథ నడిపించారన్నది అందరికీ తెలిసిందే. అయితే సతమతమవుతున్న ఆర్థికవ్యవస్థను సర్దుబాటు చేయడంతో పాటు పార్టీకి అడుగంటుతున్న ప్రతిష్టను కూడా ఇనుమడింపచేసే బాధ్యత ఈపిన్నవయసు ప్రధానిపైఉంది. రద్దయిన ఎంపిఎఫ్ పార్టీనుంచేపీపుల్స్ పార్టీ అనికొత్తగా ఆవిర్భవించడంతో ప్రతిపక్షాలను కూడా కట్టడి చేయడంలోనే ఇప్పుడు పేటోంగ్టాన్ సామర్థ్యం ఆధారపడింది. ఆగ్నేయాసియా దేశాల పరంగా ఆసియాన్ నిర్వహణలో థాయిలాండ్ కీలకభూమిక పోషించింది. అదే భూమికను కీలకంగా పేటోంగ్టాన్ నిర్వహించగలదా అన్నదే ఆదేశంలో మిలియన్ డాలర్ల ప్రశ్న. ●

# ఆహార కొరతను అధిగమించడమెలా?



మోటె చిరంజీవి

అభివృద్ధి అంటే అద్దంలా మెరిసే రోడ్లు, ఆకాశాన్నంటే బహుళ అంతస్తుల భవనాలు కాదు. ఆకలి ఎరుగని సమాజం, పస్తులుండని ప్రజలు. కానీ ఈ భూమ్మీద ప్రతీ ఏడుగురిలో ఒకరు నిత్యం ఖాళీకడుపులోనే నిద్రపోతుండడం కలవరపెట్టే అంశం. పేదరికం, ఆకలి విషయాల్లో భారత్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పోషకాహార లోపం, చిక్కిపోయిన పిల్లలు (ఎత్తుకు తగ్గ బరువులేని ఐదేళ్లలోపు పిల్లలు), ఎదుగుదలలేని పిల్లలు ( వయస్సుకు తగ్గ ఎత్తులేని ఐదేళ్లలోపు పిల్లలు), (ఐదేళ్ల లోపు పిల్లల మరణాల రేటు) వంటి నాలుగు పారామీటర్స్‌ను ఉపయోగించి గ్లోబల్ హంగర్ ఇండెక్స్ అనే సంస్థచేపట్టిన సర్వేలో తేలింది. దీని ప్రకారం భారత్‌లో ఎలాంటి పరిస్థితులున్నాయో అర్థం చేసుకోవచ్చు. తీవ్ర పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్న ఐదేళ్లలోపు పిల్లల సంఖ్యలో మొత్తం 116 దేశాల్లో భారతదేశం టాప్ ర్యాంక్‌లో ఉంది. వ్యవసాయ రంగంలో వినూత్న పరిశోధనల ఫలితంగా పంటల ఉత్పత్తి పెరుగుతున్నా నేడు చాలా దేశాల్లో ప్రజలు ఆకలిబాధతో అలమటిస్తున్న దీనదృశ్యాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు కరోనా విపత్తు, మరోవైపు పర్యావరణ విధ్వంసం. వీటికితోడు అనేకదేశాల్లో అంతర్గత యుద్ధాలు వెరసి ఆహార కొరత కోట్లాది మంది జీవితాలను నరకంగా మారుస్తున్నది. ప్రపంచంలో ప్రతి తొమ్మిది మందిలో కనీసం ఒకరు తగిన ఆహారానికి నోచుకోవడం లేదని ఐక్యరాజ్యసమితి నివేదికలు నిగ్గుతేల్చాయి. తగిన పోషకాహారం అందక పేద దేశాలతోపాటు అభివృద్ధి చెందుతున్న అనేక దేశాల్లోనూ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. పోషకాహార లోపం మహిళలు, పిల్లల పాలిట ప్రమాదకరంగా మారింది. నానాటికీ ప్రపంచ జనాభా పెరుగుతున్నందున ఆహార భద్రతఅనేది అత్యంత ప్రాధాన్యతగల సమస్యగా పరిణమించింది. మలేరియా, క్షయ, హెచ్ఐవి వ్యాధుల కంటే పోషకాహార లోపంతో నీరసించి మృత్యువు పాలవుతున్న వారిసంఖ్య అధికంగా ఉండడం ఆందోళనకరం. చాలా దేశాల్లో కొనుగోలు శక్తి లేని పేద వర్గాల వారు ఆహార ఉత్పత్తులను అందుకోలేకపోతున్నారు. అలాంటి దుర్భర పరిస్థితులవల్లనే గత దశాబ్దకాలంలో ఆకలి సమస్య కారణంగా పేద దేశాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు పోతూ శరణార్థులుగా మారుతున్నారు. ఈ శరణార్థులు ఆహారానికే కాదు, కనీస మానవ హక్కులకు కూడా దూరమవుతున్నారు. వీరు ఇతరుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది. అధిక ధరలకు ఆహార పదార్థాలను కొనలేని ప్రజలు వ్యాధులకులోనై అస్థిపంజరాలను తలపిస్తున్నారు. ప్రపంచ జనాభాలో 11 శాతం మంది పోషకాహార లోపంతో సతమతమవుతుండగా, మరోవైపు 40 శాతం మంది మధ్య వయస్కులను అధిక బరువు వేధిస్తుండడం విచిత్రమైన పరిణామం. పేద దేశాల్లో ఆకలి తాండవిస్తుండగా, పెద్దల్లో ఊబకాయం పెరగడం సమాంతర పరిణామం, శరీరం శుష్కించిపోవడం, ఊబకాయం ఈరెండూ ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. నేడు ప్రపంచ జనాభాలో 30శాతం మందికి తగినంత ఆహారం దొరకడం లేదు. దీనికి కారణం మంచి పోషకాలున్న ఆహారాన్ని కొనుగోలు చేయడం సామాన్యులకు 'ఖరీదైన' వ్యవహారంగా మారింది. అల్పాదాయ వర్గాలు ప్రజలు నాణ్యతలేని, పోషక విలువలు లేని ఆహారాన్ని కొనక తప్పడంలేదు. సామాన్యులు తక్కువ ధరకు లభించే ఆహారంతోనే సంతృప్తిపడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో అందరికీ ఆహార భద్రత అన్న నినాదం ఓ ప్రహసనంగా మారింది. అయినప్పటికీపాలకుల నిర్లక్ష్యం వల్ల అది సాకారమయ్యే పరిస్థితి కానరావడంలేదు. అన్ని దేశాల్లోనూ పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వారిలో కొనుగోలు శక్తిపెంచేలా, నిత్యావసర సరుకులను సరసమైన ధరలకు విక్రయించేలాచర్యలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది. ప్రపంచ దేశాలన్నింటిలో ఆహార ఉత్పత్తిలో మన దేశం రెండవస్థానంలో ఉండడం ఒకవైపు, మరోవైపు పోషకాహార లోపం అగ్రస్థానంలో ఉంటూనే ఆకలి కేకల్లో భారత్



తొలి స్థానంలో నిలవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. పాలు, పప్పుధాన్యాల ఉత్పత్తిలో ఇండియా ప్రథమ స్థానంలో ఉండగా బియ్యం, గోధుమలు, చక్కెర, పల్లికాయలు, కూరగాయలు, పండ్లు, చేపల ఉత్పత్తిలో ద్వితీయస్థానంలో ఉన్నది. ఆహార ధాన్యాల ఉత్పత్తి క్రమేణా పెరిగినా, అదే క్రమంలో ఆకలి కూడా పెరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. 2021 అంచనాల ప్రకారం జనాభాలో 10శాతం పోషకాహార లోపంతో, 30శాతం జనాభాకు తగిన ఆహారం దొరక్కపోవడం గమనించారు. కరోనా వైరస్ విజృంభణతో అదనంగా 11.8 కోట్ల ప్రజలు ఆకలికోరలలో చిక్కుకున్నారు. 2021-22లో 816 మిలియన్ టన్నుల రికార్డుస్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగింది. 2020-21లో 311 మిలియన్ టన్నులు, 2019-20లో 298మిలియన్ టన్నులు, 2018-19లో 285మిలియన్ టన్నులు భారతదేశం ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధి స్థాయికి చేరినా, పోషకాహారలోపం 2018లో 18.8 శాతం ఉండగా 2020లో 15.8 శాతం వరకు క్రమంగా పెరుగుతూనేఉన్నది. నిరుద్యోగం, పేదరికంతో కొనుగోలు సామర్థ్యం కొరవడిన కారణంగా పోషకాహార లోపం, ఆకలి చావులు పెరుగుతూనే ఉన్నాయి. ప్రపంచ దేశాల సగటు కంటే భారత్‌లో ఆకలిచావులు ఎక్కువ ఉన్నాయని పలు నివేదికలు తెలిపాయి. దేశంలో ప్రతిరోజూ దాదా పు 19కోట్లమంది ఆకలి కడుపులతో నిద్రపోతున్నారని, ప్రతి దినం 1500మంది ఐదేళ్లలోపు బాలలు పోషకాహార లోపం వల్ల చనిపోతున్నారని, ఆవిధంగా యేటా మూడు లక్షలమంది బాలలు ప్రాణాలు కోల్పోతున్నారని 2020 జాతీయ ఆరోగ్య నివేదిక తేల్చింది. ఆహారలేని అభద్రత వంటి అంశాల్లో భారత్ దిగజారడం హఠాత్పరిణామం కాదు. 2022 ప్రపంచ ఆకలి సూచీ ప్రకారం 116 దేశాల్లో భారత్ 107వ స్థానంలో, 2021లో 101వ స్థానంలో అంతకు ముందరి యేడాది 94వస్థానంలో ఉంది. ఇలా దిగజారి తీవ్రస్థాయిలో ఆకలికలిగిన దేశాలజాబితాలో చేరింది. ఎత్తుకుతగిన బరువు కన్నా చాలాతక్కువ గల పిల్లలున్న దేశాల్లో భారత్ ఒక టైండి. మనదేశంలో బాలబాలికల్లో పౌష్టికాహార లోపం, శిశుమరణాల రేటు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నదని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 తేల్చింది. ఇలా ఏ జాతీయ, అంతర్జాతీయ సర్వే లేదా అధ్యయన నివేదికలన్నీ మనదేశ పరిస్థితి అంతకంతకూ కుంగిపోతున్నదని స్పష్టం చేస్తున్నాయి. రేషన్‌కార్డులున్నవారిలో 90శాతం మంది ఆహార ధాన్యాలను ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పొందగలిగామని సర్వేలోచెప్పారు. కనుక ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తృతం చేయడానికి సర్కారు కృషి చేయాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన రేషన్ కార్డులన్నింటికీ సబ్సిడీపై ఆహారధాన్యాలను కేంద్రం సమకూర్చడం లేదు. జాతీయ ఆహార భద్రతాచట్టం కార్డులకు మాత్రమే ఇస్తామంటోంది. మిగతా కార్డులన్నింటి సబ్సిడీ మొత్తాన్ని ఆర్థికఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రప్రభుత్వాలే భరించాల్సివస్తోంది. మొత్తం చూస్తే సుమారు 40 కోట్ల మంది ప్రజలు ప్రజాపంపిణీ వ్యవస్థకు వెలుపలనే ఉన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం సార్వత్రిక ప్రజాపంపిణీ వ్యవస్థను అమలుచేయడం మానేసి 'ఒకే దేశం ఒకే రేషన్ కార్డు వంటి మాటల మాటున ఉన్నదానికి మరిన్ని చిల్లులు పెట్టడం అమానుషం. తిండికే అష్టకష్టాలు పడుతున్న దుస్థితిలో చిన్నారుల చదువులకూ తిప్పలు తప్పడంలేదు. దేశం పేదది కాకపోయినా దేశంలో ఇంకా పేదవాళ్లున్నారు. అతిపెద్ద పార్లమెంటరీ ప్రజాస్వామ్యవ్యవస్థ అని చెప్పుకుంటున్న దేశమైనప్పటికీ, దేశంలో ప్రాంతీయ, జెండర్ కులాల అసమానతలున్నాయి. మరోవైపు అవినీతి పెచ్చరిల్లిపోతోంది. అందుకే ఈ దేశంలోని వైవిధ్యాలనే కాదు, వైరుధ్యాలనూ తరచి చూసుకోవాలి. జనాల మధ్య సాంఘీకార్థిక అంతరాలను తగ్గించడం ద్వారానే ఈ దేశాన్ని ఒక్కటిగా చేయగలం అని గుర్తించాలి. ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు కృషి చేయడం, ఆహార పథకాలను విస్తరించడం, పేదల ఆర్థికాభ్యున్నతికి అన్ని విధాలా చేయూతనివ్వడం ప్రభుత్వాల కనీసధర్మం. ఆ ధర్మాన్ని చిత్తశుద్ధితో నెరవేర్చాలి. దారిద్ర్యం, ఆకలి, అనారోగ్యం, నిరుద్యోగం వీటన్నింటిని అరికట్టిన నాడే ప్రజలకు మేలుజరుగుతుంది. అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వాలు ఆ దిశగా కృషి చేయాలి. ●



శనివారం ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసి జ్ఞాపికను అందజేస్తున్న సిఎం చంద్రబాబు

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రహోంమంత్రి అమిత్‌షాను ఢిల్లీలో సిఎం చంద్రబాబు నాయుడు శనివారం రాత్రి కలుసుకున్నారు. ఢిల్లీలో రెండు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన చంద్రబాబు ప్రధాని నరేంద్రమోడీతో సహా వివిధ శాఖలకు చెందిన కేంద్రమంత్రులను కలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన హోంమంత్రి అమిత్‌షాను కలుసుకున్నారు. రాష్ట్ర సమస్యలపై సీఎం చంద్రబాబు అమిత్‌షాకు వివరించారు. కేంద్రం నుంచి పూర్తి స్థాయి సహకారం రాష్ట్రానికి అందే విధంగా సహకారం కావాలని అభ్యర్థించారు. సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అమిత్‌షాను ఘనంగా సత్కరించారు. ఒక జ్ఞాపికను అందజేసారు.

# అమ్మకం ఎంత! కొన్నదెవరు?

>> పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు భూముల రికార్డుల్లో తేడాను గుర్తించామని, వాటిని సరిచేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. భూముల రికార్డులను పరిశీలించడానికి, రైతులు,ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి రోజుకో జిల్లా చొప్పున పర్యటిస్తున్నట్టు ఆర్‌పి సిసోడియా తెలిపారు. దీనిలో భాగంగా విజయనగరం జిల్లాలో భోగాపురం మండలం పోలిపల్లి, బసవపాలెం గ్రామాలను సందర్శించామని, ఎఫ్‌సిఓ, పాత అంగల్, 22ఎ జాబితాలను పరిశీలించారు. పలు రికార్డుల్లో భూముల వర్గీకరణలో గుర్తించిన తేడాలను గుర్తించామని వాటిని సరిచేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. జిల్లాలో సుమారు 5,700 ఎకరాలను ఫ్రీహోల్డ్ చేయడం జరిగిందని, దానిలో 191 ఎకరాలు వరకు రిజిస్ట్రేషన్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. నిబంధనల ప్రకారం ఫ్రీహోల్డ్ జరిగిందాలేదా?,రిజిస్ట్రేషన్లు సక్రమంగా జరిగాయా? లేదా అన్నది కూడా పరిశీలన జరుగుతోందని తెలిపారు. భూ సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి సుమారు 80 వినతులను స్వీకరించామని,వాటన్నింటిని పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని సిసోడియా తెలిపారు. అంతకు ముందు తహసీల్దార్ల సమీక్షలో మాట్లాడుతూ పేదలందరికి ఇల్లు పథకం కింద కేటాయించిన భూముల వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో సమర్పించాలని సిసోడియా ఆదేశించారు. ఈ పథకం కింద మొత్తం ఎంత భూమి కేటాయించారు. అందులో ఎంత ప్రభుత్వ భూమి, ఎంత డి పట్టాభూమి, ఎంత భూమిని కొనుగోలుచేసారు. ఎంత డబ్బు పరిహారంగా ఎంత డబ్బు చెల్లించారు. ఇళ్ళకోసం కేటాయించగా ఎంత భూమి మిగిలింది, లబ్ది దారుల అర్హత వివరాలతో సహా నిర్దేశిత ప్రొఫార్మాలో రెవెన్యూ సదస్సుల లోపల సమర్పించాలని సూచించారు. గత 5 ఏళ్ళలో 22ఎకింద నోటిపై చేసిన భూముల వివరాలను, వెబ్‌లాండ్ మ్యూటేషన్ సేవల రిపోర్టులను మండల వారీగా పరిశీలించారు. రీ సర్వే అంశాలపై తహసీల్దార్లతో చర్చించారు.

**తహసీల్దార్ కార్యాలయాల్లో సిసిటివి కెమెరాలు ఏర్పాటు:**

సబ్ రిజిస్ట్రార్ రికార్డులలో ఉన్న వివరాలు తహసీల్దార్ రికార్డులలో ఉన్న వివరాలు ఒకటే ఉండాలన్నారు. జిల్లాలోని అన్ని రెవెన్యూ కార్యాలయాల్లో రికార్డులకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా కార్యాలయాలకు అగ్నిప్రమాదాల నుంచి రక్షణ కల్పించే విధంగా పటిష్టమైన భద్రత వ్యవస్థను ఏర్పరిచేందుకు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో సిసి టివి కెమెరాలను ఏర్పాటుచేయాలని, రాత్రి వేళల్లో కార్యాలయాల వద్ద వాచ్‌మెన్‌లను నియమించాలన్నారు. రెవెన్యూ కార్యాలయాల్లో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన భద్రత చర్యలను తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ కార్యాలయాల వద్ద అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పోలీస్ శాఖ వారితో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# చేయూత ఇవ్వండి

>> చేసారు. రాష్ట్రానికి ఆర్థిక సాయంతో సహా, రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రధాన మంత్రికి నివేదించారు. కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థిక సాయం కోరడంతో పాటు మౌలిక వసతులను కల్పించాలని తాము చేసిన విజ్ఞప్తి మేరకు నిధులు కేటాయించినందుకు సంతోషంగా ఉందని, రాష్ట్రానికి వాటితో పాటు అదనపు నిధులు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో వెనుకబడిన 8 జిల్లాలకు నిధులు కేటాయించాలని సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర పునర్ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించాలని ప్రధానితో భేటీలో చంద్రబాబు కోరారు. గత ప్రభుత్వం ఒక రకమైన ఉన్మాదంతో రాష్ట్రాన్ని నష్టాలు పాలు చేసిందన్నారు. ఆ విధ్వంసంతో రాష్ట్రం పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయంపై ప్రధాన మంత్రికి చంద్రబాబు నాయుడు సమగ్ర సమాచార నివేదికను అందించారు. ఇక్కట్లను ఎదుర్కొంటున్న తమ రాష్ట్రానికి కేంద్రమే అండగా ఉండాలన్నారు. అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని కోరారు. ప్రాజెక్టుకు సంబంధించి విదేశీ నిపుణులు అందించిన నివేదికను అనుసరించి నూతన డయాఫ్రమ్ నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కోరారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి కేంద్రం, రాష్ట్రం ఉమ్మడి నిర్ణయాలను అమలు చేయాలన్నారు. అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు, కీలక రహదారుల మరమ్మత్తులు, పట్టణ, గ్రామీణ పేదల ఇళ్లు, జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి మంచినీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేసారు. రాష్ట్రంలో పోర్టుల నిర్మాణం, విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు, బోగాపురం ఎయిర్‌పోర్టు ఇతరంశాలపైన ప్రధానితో చంద్రబాబు చర్చించారు. కేంద్ర సహకారం ఉంటే ఒక నిర్దిష్ట కాలవ్యవధిలోనే రాష్ట్రానికి తిరిగి అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకుని వెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఒక ఆదర్శమైన, మాదిరికరమైన దిశలో అడుగులు వేయాలనుకుంటుందని ఇందుకు అన్ని అంశాల్లోను కేంద్ర ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన ప్రధాని నరేంద్రమోడీని కోరారు. చంద్రబాబు విజ్ఞప్తులపై ప్రధాని నరేంద్రమోడీ సానుకూలరీతిలో స్పందించారని సమాచారం. కచ్చితంగా ఆంధ్రప్రదేశ్‌కు అండగా ఉంటామని ఆయన చంద్రబాబుతో వ్యాఖ్యానించారంటున్నారు. రాష్ట్ర రాజధాని పునర్ నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్‌కు ఇప్పటికి పరిస్థితులకు అనుగుణంగా నిధులు కేటాయించడం ద్వారా సహకరించాలని అభ్యర్థించారు.

ఈ నెల చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో తమ రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్రానికి చెందిన వివిధ అంశాలను ఆయన దృష్టిలో పెట్టారు. గత ప్రభుత్వం అయిదేళ్ల పాలన కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రంగంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని వివరించారు. గత ప్రభుత్వ విధ్వంసంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రధానికి తెలిపారు. రాజధాని అమరావతి నిర్మాణాల విషయంలో గత ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో భారీ నష్టం జరిగిందని తెలిపారు. రైతులు సుదీర్ఘ ఉద్యమం రమారమీ నాలుగేళ్ల నిర్వహించారు. ఆ ప్రాంతమంతా చిట్టడవిలా మారింది,.మీ చేతులతో ఈ నగరానికి మీరు శంకుస్థాపన చేసారు. యమునానది నుంచి నీరు, పార్లమెంటు ప్రాంగణం నుంచి మట్టిని తీసుకుని వచ్చి మీరు అందజేసారు. ఆ మట్టిగుట్ట తప్ప ఇక్కడ నిర్మించిన భవనాలన్నింటిని అయిదేళ్లుగా శిథిలావస్థకు చేర్చేందుకు ప్రయత్నించారు. ఎందుకు ఈ నగరాన్ని ఇలా చేసారనే దానికి జవాబుచెప్పలేని స్థితి అప్పటి ప్రభుత్వానిదన్నారు. ఈ నగరాన్ని తిరిగి నిర్మించుకోవా లన్నారు. ఇందుకు మీ సహకారం అందించాలని ప్రధాని నరేంద్రమోడీకి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేసారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రంవాల్ దెబ్బతింటే కనీసం రెండేళ్ల వరకు గుర్తించలేదు. ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తిగా అస్తవ్యవస్థం చేసారు. రూ.వేల కోట్లునష్టం తీసుకుని వచ్చారు. ఇప్పుడు ఇక్కడ మీ చొరవతో విదేశినిపుణులు పరిశీలన చేస్తున్నారు. డయాఫ్రం వాల్ కొత్తది నిర్మించాలంటున్నారు, ప్రాజెక్ట్ త్వరితగతిన తిరిగి నిర్మాణం జరుపుకోవడానికి, ఇప్పటికి ఈ ప్రాజెక్టు గత ప్రభుత్వం వలన కలిగిన నష్టం ఇతరంశాల విషయంలో ఒక అంచనాకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశలో మీ సహకారం ఇప్పటి పరిస్థితుల దృష్ట్యా ప్రాజెక్టు నిర్మాణానికి, నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు నిధులు కేటాయింపు చేయాలని ప్రధాని నరేంద్రమోడీని సిఎం చంద్రబాబు కోరినట్లు సమాచారం. కేంద్రమంత్రులు కె,రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడితో పాటు పలువురు టిడిపి, బిజెపి, జనసేన ఎంపీలు చంద్రబాబు వెంట ఉన్నారు.

## అమరావతిలో జాతీయ న్యాయ వర్సిటీ ఏర్పాటు

### ముందుకొచ్చిన బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా

**విజయవాడ ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతిష్ఠాత్మక న్యాయవిశ్వవిద్యాలయం ఏర్పాటు కానుంది. జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ముందుకొచ్చింది. ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఈ విషయాన్ని "ఎక్స్" వేదికగా వెల్లడించారు. బీసీఐకీ చెందిన బీసీఐ ట్రస్ట్ పెర్ల్ ఫస్ట్ అమరావతిలో లా యూనివర్సిటీ ఏర్పాటుచేస్తుంది. ఇక ఈ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు అంశం నేపథ్యంగా బీసీఐ అధ్యక్షుడు మన్నన్ కుమార్ మిశ్రాతో పాటు , కీలక సభ్యులు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో నిన్నటే వేర్వేరుగా సమావేశమయ్యారు. బీసీఐ ట్రస్ట్ ఆధ్వర్యంలో బెంగుళూరులో 1986లో నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ, 2022 లో గోవాలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఏర్పాటయ్యాయి. అవి రెండూ ప్రతిష్టాత్మక సంస్థలుగా పేరొందాయి. ఇప్పుడు అదే కోవలో అమరావతిలో బీసీఐ ట్రస్ట్ లా యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని చంద్రబాబు ఎక్స్ వేదికగా తెలిపారు. దేశంలో న్యాయ విద్యను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లే దిశగా ముందడుగు పడింది. అమరావతిలో బీసీఐ నెలకొల్పే యూనివర్సిటీలోప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆర్బిట్రేషన్ సెంటర్ కూడా ఏర్పాటవుతుంది. న్యాయ, అనుబంధ రంగాల్లో ఉన్నత విద్యావకాశాల కల్పనకు, నైపుణ్యాభివృద్ధికి అది ఎంతో దోహదం చేస్తుంది అని చంద్రబాబు పేర్కొన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 17/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 258682
2nd Prize Rs.7000/- 56533
3rd Prize Rs.3500/-
02431 03983 38266 43391 47129
50146 51931 52109 61700 70255
4th Prize Rs.200/-
0937 0971 1009 3972 5170
6049 6869 8387 8579 8633
5th Prize Rs.100/-
0413 0968 2201 2473 2608
6603 7961 8430 8454 9857
6th Prize Rs.50/-
0141 1646 2879 4901 7373 8776
0180 1675 2924 4945 7424 8870
0186 1697 2948 5312 7448 8937
0217 1704 3053 5480 7509 8941
0223 1738 3212 5926 7662 9135
0272 1829 3258 6066 7705 9184
0291 1858 3350 6124 7706 9234
0321 1916 3474 6310 7735 9265
0385 2014 3491 6481 7747 9319
0504 2078 3707 6486 8292 9376
0661 2126 3918 6575 8381 9661
0875 2150 4019 6641 8398 9696
0927 2274 4464 6719 8528 9727
1213 2292 4494 6784 8602 9810
1235 2394 4528 6830 8619 9837
1371 2403 4576 7046 8624
1542 2406 4847 7185 8627

SINGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 793877
2nd Prize Rs.7000/- 44551
3rd Prize Rs.3500/-
06556 08474 08898 08999 12964
24050 34354 46445 60937 91403
4th Prize Rs.200/-
0446 2360 2436 4088 4623
4837 6332 7031 7136 8909
5th Prize Rs.100/-
0624 0804 1145 1628 3038
3355 4498 5523 8744 8816
6th Prize Rs.50/-
0188 2578 3567 5214 6836 8686
0286 2593 3661 5297 6957 8746
0430 2619 3701 5475 6970 8837
0438 2631 3786 5480 7051 8941
0444 2821 3878 5584 7074 8981
0896 2864 4082 5613 7107 9032
1104 2881 4271 5867 7130 9035
1114 3051 4544 5987 7179 9109
1163 3185 4625 6032 7251 9416
1166 3185 4686 6299 7336 9600
1681 3294 4700 6315 7392 9640
1739 3314 4896 6335 7453 9688
1822 3319 4959 6344 7786 9707
1845 3322 5027 6640 7842 9736
2233 3373 5032 6685 8295 9903
2478 3451 5099 6700 8331
2560 3566 5196 6829 8592

KUIL SERIES Dr No:7
1st Prize Rs.100000/- 133999
2nd Prize Rs.7000/- 32821
3rd Prize Rs.3500/-
05656 09486 14038 24029 39619
57643 65259 66913 89445 91752
4th Prize Rs.200/-
1378 2690 3210 3862 5738
5850 6485 7869 8435 9174
5th Prize Rs.100/-
0544 2026 2783 3149 4027
6852 7282 8598 9419 9939
6th Prize Rs.50/-
0059 1521 3332 5209 7018 8337
0106 1635 3401 5295 7056 8516
0153 1900 3441 5357 7120 8713
0234 1993 3475 5436 7141 8766
0345 2018 3485 5663 7277 8867
0380 2039 3915 5737 7322 8871
0438 2137 4024 5860 7360 9241
0663 2172 4119 5927 7464 9251
0747 2196 4150 5986 7560 9342
0830 2294 4187 6063 7714 9369
0879 2328 4266 6166 7725 9500
0909 2458 4295 6416 7790 9573
1089 2583 4390 6428 7970 9635
1110 3021 4416 6519 8036 9956
1220 3040 4794 6728 8056 9972
1371 3089 4833 6741 8170
1383 3329 5067 6873 8250

ROSA SERIES Dr No:7
1st Prize Rs.100000/- 451905
2nd Prize Rs.7000/- 03127
3rd Prize Rs.3500/-
06712 15139 27976 31111 32492
58868 60404 64951 75692 92650
4th Prize Rs.200/-
0383 1429 3322 3907 5668
7069 7753 9050 9589 9735
5th Prize Rs.100/-
0658 1447 2092 4168 4382
5024 6986 8016 9463 9909
6th Prize Rs.50/-
0009 2516 3632 4810 6215 7621
0101 2763 3634 4811 6295 7908
0162 2838 3831 4903 6316 7952
0190 3014 3979 4953 6326 8314
0203 3040 3987 4960 6368 8349
0290 3125 3999 4984 6385 8486
0639 3147 4053 5052 6551 8525
0905 3148 4060 5070 6789 8706
0938 3260 4072 5331 7072 9047
1071 3272 4208 5542 7110 9290
1259 3273 4223 5637 7241 9547
1321 3338 4433 5738 7312 9785
1427 3362 4531 5910 7409 9805
1645 3457 4653 5973 7447 9860
1657 3527 4670 5992 7485 9873
1779 3553 4699 6059 7582
2301 3606 4738 6091 7607

KUMARAN SERIES Dr No:7
1st Prize Rs.100000/- 777447
2nd Prize Rs.7000/- 84155
3rd Prize Rs.3500/-
03061 07820 12428 38518 55050
70412 86366 88770 92928 98932
4th Prize Rs.200/-
0295 3040 4426 4593 5881
6076 6401 7310 8243 9166
5th Prize Rs.100/-
0609 1312 1898 2649 2799
3102 4060 4222 8541 9587
6th Prize Rs.50/-
0199 2302 3852 5550 6711 8484
0365 2339 3938 5629 6787 8554
0419 2376 4122 5634 6822 8652
0523 2430 4231 5722 6836 8656
0557 2469 4477 5764 6919 8743
0596 2573 4561 5776 7189 8844
0619 2599 4564 5840 7320 9301
0759 2709 4900 5880 7363 9326
0817 3254 4964 6089 7425 9360
0866 3299 4985 6129 7478 9438
1313 3309 5007 6209 7514 9495
1330 3311 5020 6309 7749 9521
1482 3326 5145 6397 7975 9842
1602 3355 5332 6429 7976 9862
2101 3593 5353 6554 8116 9982
2120 3636 5371 6656 8410
2128 3810 5460 6685 8455

VISHNU SERIES Dr No:7
1st Prize Rs.100000/- 772983
2nd Prize Rs.7000/- 53338
3rd Prize Rs.3500/-
06720 14829 19232 30621 33119
52782 53743 54764 60527 85983
4th Prize Rs.200/-
0323 0751 0759 1055 2020
2808 3035 4783 6573 6710
5th Prize Rs.100/-
0325 1972 2209 2380 4919
6775 8387 8954 9347 9771
6th Prize Rs.50/-
0007 1723 3877 5251 6590 8619
0024 1840 4185 5317 6799 8658
0172 1935 4263 5462 6827 8758
0178 1965 4270 5676 6860 8805
0213 2011 4296 5691 7172 8817
0246 2144 4316 5741 7264 9012
0350 2373 4346 5757 7400 9267
0482 2493 4348 5804 7414 9384
0499 2742 4416 5956 7668 9443
0919 3001 4762 6037 7723 9530
0960 3050 4811 6149 7794 9656
1029 3057 4847 6176 7828 9742
1073 3087 4884 6243 7884 9798
1103 3363 4914 6329 7892 9963
1345 3517 5077 6466 8064 9995
1471 3546 5152 6472 8087
1519 3602 5200 6572 8127

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/08/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:7
1st Prize Rs.100000/- 243136
2nd Prize Rs.7000/- 65385
3rd Prize Rs.3500/-
07632 10760 21266 46439 50721
51892 66990 68083 77169 98821
4th Prize Rs.200/-
1575 2084 2607 3597 3605
3693 4252 6025 7528 9539
5th Prize Rs.100/-
0026 0242 0920 2874 4607
5312 6024 6299 9253 9921
6th Prize Rs.50/-
0140 1751 3161 5353 7241 8826
0206 1868 3169 5400 7263 9070
0279 2028 3347 5548 7321 9210
0281 2222 3614 5617 7401 9286
0336 2356 3639 5802 7490 9344
0432 2359 3862 5885 7677 9346
0455 2805 4199 6119 7895 9370
0625 2812 4343 6213 7938 9381
0658 2936 4518 6266 7947 9569
0764 3044 4722 6474 8087 9619
0821 3052 4723 6495 8217 9667
0831 3060 5066 6609 8622 9717
0913 3123 5131 6673 8692 9726
1005 3141 5153 6856 8704 9870
1029 3153 5162 6883 8756
1668 3157 5170 7078 8807

THANGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 824812
2nd Prize Rs.7000/- 74258
3rd Prize Rs.3500/-
18734 20577 21491 30659 55143
66998 76664 91933 95040 99800
4th Prize Rs.200/-
0742 1241 2024 3460 5041
5657 6297 7312 8749 8970
5th Prize Rs.100/-
1763 2185 2347 4549 4683
5943 6911 7070 7804 9697
6th Prize Rs.50/-
0307 2019 4327 5877 7342 8447
0339 2239 4337 5990 7347 8615
0642 2243 4342 6162 7387 8620
0754 2407 4414 6217 7422 8781
0769 2410 4548 6361 7488 8786
0861 2730 4645 6448 7601 8848
0916 2751 4733 6453 7709 9120
1129 2897 4835 6587 7735 9180
1250 3122 4993 6653 7761 9274
1347 3295 5025 6838 7762 9506
1438 3299 5059 6848 7816 9519
1570 3313 5060 6890 7850 9576
1604 3353 5231 7080 7882 9578
1646 3557 5244 7086 8100 9699
1673 3784 5468 7116 8175 9847
1737 4275 5508 7230 8241
1858 4294 5817 7301 8348

ABBLE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 551826
2nd Prize Rs.7000/- 31197
3rd Prize Rs.3500/-
17723 20113 30449 45879 72591
73408 85768 86661 93385 98004
4th Prize Rs.200/-
0104 0191 0531 0921 3575
5178 8025 9211 9765 9977
5th Prize Rs.100/-
1267 1373 3700 3741 4750
5363 5719 6345 7318 8567
6th Prize Rs.50/-
0037 1311 3374 5362 6704 8601
0065 1629 3397 5442 6742 8610
0089 1655 3435 5508 6911 8654
0097 1808 3461 5609 7149 8790
0103 1885 3636 5661 7151 8848
0169 2004 3920 5724 7188 8992
0215 2154 4046 5831 7224 9050
0385 2313 4067 5846 7250 9104
0460 2375 4071 5923 7352 9334
0489 2379 4096 5978 7382 9397
0556 2586 4192 6049 7402 9479
0685 3074 4202 6129 7474 9623
0711 3174 4463 6263 7518 9833
0818 3249 4655 6432 7713 9840
0979 3259 4777 6464 7800 9845
1237 3298 5008 6582 8136
1292 3323 5140 6659 8416

NALLANERAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 838267
2nd Prize Rs.7000/- 69902
3rd Prize Rs.3500/-
10188 17441 47092 52474 56988
59930 62851 83748 94401 96593
4th Prize Rs.200/-
0183 0184 0247 3544 5390
5419 6563 9151 9446 9991
5th Prize Rs.100/-
0875 0922 1121 1552 2230
2291 3990 7331 9193 9429
6th Prize Rs.50/-
0036 1450 3210 5038 7255 8455
0272 1528 3241 5357 7277 8561
0279 1539 3283 5401 7326 8728
0337 1759 3418 5497 7458 8733
0400 1964 3443 5655 7471 8793
0460 2209 3445 5663 7517 8874
0738 2260 3458 6185 7560 9138
0799 2279 3613 6259 7628 9288
0811 2418 3763 6270 7649 9294
0815 2459 3776 6276 7687 9359
0846 2641 4047 6395 8075 9548
0871 2703 4343 6547 8155 9691
0880 2786 4446 6724 8246 9708
1016 2892 4466 6732 8247 9786
1197 2968 4574 6793 8307 9981
1224 2977 4749 6871 8398
1435 3118 5035 7212 8420

SWARNALAXMI SERIES Dr No:7
1st Prize Rs.100000/- 347668
2nd Prize Rs.7000/- 93882
3rd Prize Rs.3500/-
14591 25707 36465 36811 47942
58235 58694 69454 71210 93103
4th Prize Rs.200/-
0381 2738 3977 4444 4596
4793 5512 6600 8086 8503
5th Prize Rs.100/-
0922 1387 1647 1670 3439
3590 4298 5277 9444 9722
6th Prize Rs.50/-
0000 1514 3016 4838 6673 8237
0068 1572 3163 4921 6769 8238
0120 1720 3196 5068 6794 8283
0238 1775 3204 5160 6816 8489
0402 2093 3315 5336 6910 8508
0437 2277 3338 5593 7125 8736
0673 2337 3483 5744 7314 8845
0937 2473 3506 5753 7497 8866
0952 2519 3511 5972 7504 9277
1032 2528 3515 6036 7509 9416
1193 2537 3600 6045 7633 9488
1237 2683 3614 6196 7766 9616
1280 2767 3901 6249 7820 9933
1366 2818 4237 6263 7842 9948
1419 2876 4437 6330 7892 9996
1463 2912 4569 6578 8135
1492 3011 4595 6641 8198

LION SERIES Dr No:7
1st Prize Rs.100000/- 135800
2nd Prize Rs.7000/- 57630
3rd Prize Rs.3500/-
13386 24852 35419 46205 57376
68406 68749 79836 81880 92843
4th Prize Rs.200/-
0373 0392 1683 1975 4052
5015 5435 6906 7125 8000
5th Prize Rs.100/-
0171 2119 3056 3151 3472
3917 6942 7680 8441 8488
6th Prize Rs.50/-
0034 1451 2581 4223 6433 8203
0053 1622 2600 4268 6464 8241
0201 1729 2730 4309 6513 8392
0297 1746 2753 4565 6653 8424
0529 1796 2788 4566 6739 8709
0546 1838 2824 4711 6880 8846
0632 2006 3007 4967 7167 8886
0693 2010 3009 5030 7182 9161
0702 2126 3198 5121 7358 9194
0843 2140 3244 5404 7401 9267
0849 2141 3398 5699 7554 9296
0854 2182 3528 5985 7676 9599
1019 2183 3746 6013 7933 9877
1052 2243 3908 6074 8026 9882
1142 2312 4061 6151 8032 9946
1180 2386 4068 6357 8180
1215 2523 4161 6407 8190




శనివారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు నాయుడు

# రాష్ట్రాభివృద్ధికి నిధులివ్వండి

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సిఎం చంద్రబాబు

### రాష్ట్రానికి రూ. 15వేల కోట్లు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపిన సిఎం

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థికంగా అండగా ఉండాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సిఎం చంద్రబాబు వినతి పత్రం అందజేసారు. ఆయన రెండురోజుల ఢిల్లీ పర్యటనల్లో భాగంగా శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, అవసరతలు, ఆయా ప్రాజెక్టు నిధులు, విభజన వాటాలు తదితరంశాలపై ఆమెకు వినతి పత్రం సమర్పించారు. ఇటీవల కేంద్రబడ్జెట్‌లో రాష్ట్రానికి రూ.15వేల కోట్లు నిధులు కేటాయించినందుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రస్తుతం ఉన్న ఆర్థిక అవసరాలను ఆమెకు వివరించారు, ఎపికి నిధుల కేటాయింపులు ఎందుకుపెంచాలో వినతి పత్రంలో సవివరంగా తెలిపినట్లు చంద్రబాబు నిర్మలా సీతారామన్‌కు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న విభజన అంశాలను పరిష్కరించాలని నిర్మలా సీతారామన్ సిఎం చంద్రబాబు కోరారు. గత ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళికతో పనిచేయకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్ దారుణంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ప్రజావసరాలు తీర్చడానికి ప్రస్తుతం ఆర్థిక వనరులు లేని పరిస్థితి తలెత్తిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా చేయూతను ఇవ్వకపోతే ఈ సవాళ్ల నుంచి బయటపడటం కష్టమని ఆర్థిక మంత్రికి సిఎం చంద్రబాబు తెలిపారు. సిఎం చంద్రబాబు విజ్ఞప్తిపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలరీతిలో స్పందించారు. వీలైనంత వరకు కేంద్రం నుంచి రాష్ట్రానికి ఆర్థిక భరోసా అందిస్తామని ఆమె వాగ్దానం చేసారు. నిర్మలా సీతారామన్‌ను సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరపున సముచితరీతిన సత్కరించి, వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందించారు. రాష్ట్రాన్ని ఆర్థిక సహకారంతో పాటు పలు రంగాల్లో కేంద్ర సహకారాన్ని అభ్యర్థించారు. సీతారామన్‌తో చంద్రబాబు నిర్వహించిన భేటీలో ఎపికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పలువురు ఎన్డీఏ ఎంపీలు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీకి ఆళ్లనాని రాజీనామా

>> అనుమానాలకు తావులేదన్నారు. వైఎస్సార్సీ రీజనల్ కోఆర్డినేటర్ మిథున్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని గతంలోనే తీసుకువెళ్లామని ఇందులో ఆయనకు పూర్తిగా అవగాహన ఉందన్నారు. వైఎస్సార్సీ నుండి ఇటీవల ఒక్కొక్కరు పార్టీ వీడుతున్న విషయం తెలిసిందే. నాని పార్టీకి గుడ్‌బై చెప్పడంతో ఏలూరుజిల్లాలో వైఎస్సార్సీకి భరీ చేయిలేని నష్టం జరిగిందని రాజకీయ విశ్లేష కులు అంచనావేస్తున్నారు. నానిఅనుచరులు ఒక్కొక్కరిగా జనసేన లేదా తెలుగదేశం పార్టీలలో చేరే అవకాశం ఎక్కువగా ఉందని భావిస్తున్నారు. పార్టీ ఆఫీసు స్థలం విషయంలో కొందరు చేసిన విమర్శలకు నాని నొచ్చుకొని ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామాచేయడం జరిగిందని సమా చారం.

# ఎయిర్ పోర్టులు

>> విమానాశ్రయాలు ఏర్పాటుకు గుర్తించినట్లు మంత్రి వివరించారు. ఈ విషయంలో విమాన యానశాఖ, రాష్ట్ర ప్రభుత్వం కలిసి ముందుకు వెళ్తాయన్నారు. విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కొత్త ప్రాంతాల్లో భూమి, సాంకేతిక అంశాలు పరిశీలిస్తామన్నారు. పుట్టపర్తి విమానాశ్రయాన్ని ప్రభుత్వ సంస్థగా మార్చేందుకు సిఎం చంద్రబాబుతో చర్చించినట్లు తెలిపారు. ప్రైవేటు విమానాశ్రయ నిర్వహకులతో చర్చించాల్సి ఉందన్నారు. పౌర విమానయాన సంస్థగా మారిస్తే సాధారణ కార్యకలాపాలు సాగించవచ్చన్నారు. ఏపీ లాజిస్టిక్ హబ్‌గా చేయాలనేది సిఎం చంద్రబాబు ఆలోచన అన్నారు. లాజిస్టిక్ హబ్‌గా చేయడంలో విమానాశ్రయాల పాత్ర కీలకమన్నారు. తన కార్యాలయానికి వచ్చిన సిఎం చంద్రబాబును కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు సముచిత రీతిన సత్కరించారు. ఆయనకు సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరపున జ్ఞాపికను అందించారు.

# డాక్టర్ల ఆందోళన

>> వైద్యులకు, నర్సులకు రక్షణ లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ ఘటనపై సిబిఐ విచారణ జరపాలని, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. భారత వైద్య సంఘం పిలుపు మేరకు జరిగిన ఈ ఆందోళనకు కార్పోరేట్ ఆస్పత్రులు వైద్యులు మద్దతు ప్రకటించారు. వైద్యులు పలు నగరాల్లో కొవ్వొత్తుల ర్యాలీలు జరిపారు.

# స్తంభించిన 'వైద్యం'

>> పెంచాలని, వైద్యులపరిరక్షణ చట్టం తీసుకురావాలని, ఆసుపత్రుల్లో సెక్యూరిటీ సిబ్బందిని మరింతగా పెంచాలని డిమాండ్లుగా భారతీయ వైద్యులసంఘం (ఐఎంఎ) డిమాండ్లుగా ప్రభుత్వానికి నివేదించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా ఉన్న నాలుగు లక్షలమందికిపైగా వైద్యులేకాకుండా జూనియర్ డాక్టర్లు, ట్రైనీ డాక్టర్లు నర్సింగ్ సిబ్బంది మొత్తం ఈ సమ్మెలో పాల్గొన్నారు. ఆరురోజులుగా నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం స్పందన లేదని ఆగ్రహించిన వైద్యులు ఒకరోజు సమ్మెలోకి వెళ్లారు. ఐఎంఎ అధ్యక్షుడు ఆర్‌వి అశోకన్ మాట్లాడుతూ దేశంలోని వైద్యసేవలరంగంలో ఇదే అతిపెద్ద షట్‌డౌన్ అని వెల్లడించారు. 24గంటల నిరసనప్రదర్శన 90శాతం విజయవంతం అయిందని ఆయన అన్నారు. కాగా దేశంలోని కార్పొరేట్ ఆసుపత్రులు కూడా నిరసనలకు మద్దతుగా నిలిచారు. ప్రపంచస్థాయి వైద్యసంఘాలన్నీ కూడా మాకు మద్దతుగా నిలవడం ఈ నీచమైన చర్యపై వెల్లువెత్తిన నిరసన అని ఆయన అన్నారు. అంతేకాకుండా కేంద్రానికి సైతం లేఖరాస్తున్నామని, వెంటనే పరిష్కరించకపోతే నిరవధిక ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. ఇదిలా ఉంటే డాక్టర్ల సమ్మెతో ఢిల్లీలోని ప్రధాన ఆసుపత్రులన్నింటిలోను ఔట్‌పేషెంట్ సేవలు నిలిచిపోయాయి. జార్ఖండ్‌లో అయితే అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల్లోను బయటిపేషెంట్ సేవలు నిలిచిపోయాయి. రాంచిలో వివిధ వైద్యసంఘాలు ర్యాలీ తీసాయి. అస్సాం వైద్యకళాశాల ఆసుపత్రిలో వైద్యులు నిరసన ప్రదర్శన కొనసాగించారు. ఈశాన్యంలోనే అత్యంత పురాతన ఆసుపత్రిలో కూడా నిరసనలు మిన్నంటాయి. చెన్నైలో వైద్యులు సేవలు బాయ్‌కాట్‌చేసారు. ఔట్‌పేషెంట్ విభాగాలు మూతపడ్డాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడా ఇదేపరిస్థితికొనసాగింది. 36 గంటల షిఫ్టులు రద్దుచేయాలని, విశ్రాంతికి రక్షణపూర్వక గదులు ఉండాలని ఐఎంఎ డిమాండ్‌చేసింది. ఎక్కువ సిబ్బందిని నియమించి సిసిటివి ఫుటేజి ఉండాలని, ఆసుపత్రులనుసేఫ్‌జోన్లుగా మార్చాలని డిమాండ్‌చేసారు. ఇదిలా ఉంటే ఈ కేసు దర్యాప్తుచేపట్టిన సిబిఐ సుమారు 30 మంది అనుమానితులను గుర్తించింది. వారందరినీ ప్రశ్నించడం ప్రారంభించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోను వైద్యులు ఈనిరసన ప్రదర్శనల్లో పాల్గొన్నారు ఒకరోజు సమ్మెలో కూడా పాల్గొనడంతో దేశం మొత్తం ఔట్‌పేషెంట్ సేవలు నిలిచిపోయాయి.

**సమ్మెవిరమించాలని కేంద్రం విజ్ఞప్తి**

వైద్యుల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీని ఏర్పాటుచేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. నిరసన చేపట్టిన వైద్యులు తక్షణమే సమ్మె నిలిపివేయాలని కేంద్రం కోరింది. దేశంలో సీజనల్ వ్యాదులు డెంగీ, మలేరియా వంటివి ప్రబలుతున్న నేపథ్యంలోప్రజారోగ్యం దృష్టిలో పెట్టుకుని వెంటనే విధుల్లోకి చేరాలని కోరింది. తాము ఏర్పాటుచేసే కమిటీకి వైద్యవృత్తిలో వైద్యుల భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరింది.

**హత్యా చారంపై పోలీస్‌ప్రకటన**

వైద్యురాలి పోస్టుమార్టం మొత్తం మేజిస్ట్రేట్ సమక్షంలోజరిగిందని, వీడియోతీసారని, ఆమె శరీరంలో ఎక్కడా ఎముకలు విరిగినట్లు లేవని ఒకదశలో సామూహిక అత్యాచారం అన్నవార్తలు వచ్చాయని, ఆమెశరీరంలో 150 మిల్లీగ్రాముల వీర్యం ఉన్నట్లు పోస్టుమార్టంలో గుర్తించారని కూడా ప్రచారంచేసారని, ఆమె తల్లితండ్రులు కోర్టులో వేసిన పిటిషనే ఈ సమాచారానికి మూలం అని కూడా వార్తలు వచ్చాయని కోల్‌కత్తా పోలీస్ చీఫ్ వినేశ్‌గోయల్ ప్రస్తావించారు. ఇలాంటి సమాచారం ఎక్కడ దొరుకుతున్నదో తెలియదని, పోస్టుమార్టం రిపోర్టులో ఇలాంటివేమీ లేవని గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించవద్దని ఆయన కోరారు. మృతికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదురాకపోతే అసహజమరణంగానే నమోదుచేస్తారన్నారు. ఫిర్యాదు, పోస్టుమార్టం నివేదిక ఆధారంగా హత్యా, ఆత్మహత్యా అనేది నిర్ధారిస్తారని పోలీస్ చీఫ్ వెల్లడించారు. ఒక్క వలంటీర్‌పేరుమినహా ఇప్పటివరకూ ఏ ఏజెన్సీకూడా ఇతర అనుమానితులపేర్లు రికార్డుల్లో చేర్చలేదని, పెద్ద వ్యక్తుల ప్రమేయం అంటూ ప్రచారం వస్తున్నదని అంతా పుకార్లేనని ఆయన అసహనం వ్యక్తంచేసారు.

### వారం - వర్జ్యం

తేది : 18-08-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి రా. 3.05,
ఉత్తరాషాఢ ఉ. 10.14,
వర్జ్యం మ. 1.53-3.21
దు. ఉ. 4.54-5.45,
శుభసమయం : ఉ. 4.20-5.00,
సా. 6.35-7.00
రాహుకాలం - సా. 4.30-6.00

### వార్తాఫలం

**మేషం :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**వృషభం :** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మిథునం:** రుణబాధలు తొలగుతాయి. ప్రత్యర్థులపై పట్టు సాధిస్తారు. వస్తు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** బంధువుల తాకిడి పెరుగును. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** ప్రయాణాలలో తొందర పాటు వద్దు. కాంట్రాక్టుల కోసం శ్రమపడాలి. వస్త్రాలు కొనుగోలు.

**కన్య :** గృహనిర్మాణ ఆలోచనలు అమలు చేస్తారు. ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. సోదరుల కలయిక.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** ఇంటాబయటా మీదే పైచేయిగా వుంటుంది. ఎదురు చూడని అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** సన్నిహితులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** జీవిత భాగస్వామి నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. అనుకున్నది సాధిస్తారు.

**మీనం :** పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ముగిసిన శ్రీ వార్ల ఆలయ పవిత్రోత్సవాలు



ఆగిరిపల్లి ఆగస్టు 17 ప్రభాతవార్త : స్థానిక శ్రీ శోభనాచల వ్యార్ల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ పవిత్రోత్సవాలు త్రయాన్హికదీక్షతో 14వ తేదీన ప్రారంభమై శనివారంతో ముగిశాయి. ఉదయం స్వామివారికి విశేష అర్చన, శ్రీ లక్ష్మీనరసింహ సుదర్శన మూల మంత్ర హోమము పవిత్రముల విసర్జన మహా పూర్ణాహుతి, శ్రీ భూనీల సమేత ఈ శోభనాచల వ్యాగల లక్ష్మీనరసింహస్వామి వార్ల శాంతి కళ్యాణం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ ఈవో సురేష్ బాబు, ఆగమాచార్య వేదాంతం గోపాలకృష్ణమాచార్యుల పర్యవేక్షణలో వైఖానస ఆగమ ప్రవర రొంపిచర్ల జనార్ధన్ భట్టర్ యాజ్ఞిక నిర్వహణలో ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు జె రామ అనంత కృష్ణ, లీలా మనోహర్ ప్రసాదులు నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.






## భూసేకరణ కార్యాలయ ఫైల్స్ దగ్ధంపై ఎం.పీ ఆరా



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త: ధవళేశ్వరం లోని పోలవరం కుడికాలువ భూసేకరణ కార్యాలయం లో ఫైళ్ల దగ్ధం ఘటన పై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆరా తీశారు. ఈ సంఘటన పై సమగ్ర విచారణ జరిపాలని ఇలాంటి సంఘటన లు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీలను ఆయన ఆదేశించారు. దోషులు ఎవరైనా, ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గతంలో ఇలాంటి సంఘటన కృష్ణానది ఒడ్డున ఎక్సైజ్ శాఖ ఫైళ్ల దగ్ధం జరిగింది, మళ్ళీ ఈ రోజు ధవళేశ్వరం లో జరిగింది. ఇలాంటి సంఘటనలకు అవకాశం లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.

## ఉభయగోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్ల జాబితా మొదలైన కసరత్తు
### దరఖాస్తులు స్వీకరణ గడువు సెప్టెంబర్ 3 - డిఆర్ఓ ఉదయభాస్కర్ వెల్లడి



భీమవరం: ఆగస్టు 17 ప్రభాతవార్త: తూర్పు - పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్ల జాబితాను పకడ్బందీగా తయారుచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం భీమవరం కలెక్టరేట్ డిఆర్‌ఓ ఛాంబర్ నందు జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు విద్యాశాఖ, అన్ని పాఠశాల సంఘాలతో సమావేశం నిర్వహించి తూర్పు-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్ల జాబిత తయారీకి సంబంధించిన షెడ్యూల్‌పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు మాట్లాడుతూ తూర్పు-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్ల జాబితా షెడ్యూల్ ప్రకారం ఫారమ్-18 లేదా 19లో దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ సెప్టెంబర్ 3, 2024 గడువుగా ఉందన్నారు. ఎలక్టోరల్ రోల్స్ యొక్క ముసాయిదా ప్రచురణ సెప్టెంబరు 24, 2024 అని, క్లెయిమ్స్ మరియు అభ్యంతరాలకు గడువు సెప్టెంబరు 24, 2024 నుండి అక్టోబర్ 15,2024 వరకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితా సవరణ అనంతరం జాబితాలు నవంబర్ 1, 2024 నాటికి సిద్దం చేయాలని, తుది జాబితా నవంబర్ 6,2024న ప్రకటించడం జరుగుతుందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి, కాకినాడ వారు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారని, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల జిల్లా రెవెన్యూ అధికారులను ఏఆర్‌ఓ, ఎస్‌ఓలుగా నియమించడం జరిగిందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, జూనియర్ కళాశాలల అధ్యాపకులు. ఓటు నమోదుకు అర్హులన్నారు. నిర్ణీత ఫారంలో ఓటు నమోదుకు పూరించిన అనంతరం ఆధార్, సర్వీస్ సర్టిఫికెట్, డిడిఓ ధ్రువీకరణ సంతకం, తదితర చేరికలతో దరఖాస్తును సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయుల నియోజకవర్గంలో సాధారణ నివాసి అయి ఉండాలని, అర్హత తేదీకి ముందు ఆరు సంవత్సరాలలోపు, కనీసం మూడు సంవత్సరాల పాటు, ఏదైనా విద్యాసంస్థలో బోధనలో నిమగ్నమై ఉండాలన్నారు. ఒక వ్యక్తి గత ఆరు సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాల పాటు నిర్దేశిత విద్యాసంస్థల్లో బోధించడంలో ఉండాలని, అది నిరంతర స్పెల్‌లో గాని, వివిధమైన స్పెల్‌లో గాని ఉండవచ్చు అన్నారు. పార్ట్ టైం ఉపాధ్యాయులు దరఖాస్తుకు అనర్హులు అన్నారు. ఈ సమావేశంలో భీమవరం ఉప విద్యాశాఖ అధికారి ఎస్ శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ జనరల్ కార్యదర్శి పివిఎస్ ఎన్ బి రమణ రావు, ఏపీయూటీఎఫ్ జనరల్ సెక్రటరీ పి.కె.వి.రామభద్రం, పిపి పెట్ %ఇ ఎస్ ఎ/పి ఇ కార్యదర్శి ఎండి. ఖద్యాన్, , పి.ఆర్.టి.యు. సిహెచ్ ఈశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జనరల్ సెక్రెటరీ సిహెచ్ ఫణి కుమార్ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు జి ప్రకాశం, తదితర సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవతా శాంతి ర్యాలీ




ద్వారకాతిరుమల, ప్రభాతవార్త : మానవత మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస కాలేజ్ దగ్గర నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆర్చి గేటు వరకు నిర్వహించారు. ఆగస్టు 22వ తేదీ 2004వ సంవత్సరంలో శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి మానవతా దృక్పథంతో స్థాపింపబడిన మానవత సంస్థ అనేక సేవలు అందిస్తూ ప్రజలకు చేరువవుతూ వచ్చింది. అంతేగాక దిన దిన ప్రవర్తమానమై రాష్ట్రంలోని 13 జిల్లాలకు విస్తరించింది. అనేక సేవా కార్యక్రమాలతో దాతల విరాళాలతో కొనసాగిస్తుంది. దానిలో భాగంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 15 నుంచి 22వ తారీకు వరకు మానవత శాంతి వారోత్సవాలు జరుపుకుంటూ వస్తున్నది దానిలో భాగంగా శనివారం ఉదయం ద్వారకాతిరుమలలో శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ శాంతి ర్యాలీలో అనేకమంది ద్వారకాతిరుమల మండల శాఖ కార్యవర్గం మరియు తణుకు మండల శాఖ ముఖ్యులు దాతలు పాల్గొని విజయవంతం చేశారు. ముఖ్యంగా శ్రీనివాస కాలేజ్ విద్యార్థులు ఈ శాంతి ర్యాలీలో పాల్గొని విజయవంతం కావడానికి దోహదపడ్డారు.

## కల్వర్ట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్



ప్రభాతవార్త నరసాపురం : నర్సాపురం పట్టణం, మెయిన్ రోడ్డు నందు నూతనంగా నిర్మిస్తున్న సి సి కల్వర్ట్ పనులను శనివారం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పనులను సరైన సమయంలో, నాణ్యతా లోపం లేకుండా, సక్రమంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంతేగాక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పలు సూచనలు చేశారు. ఆయన వెంట జనసేనపార్టీ పట్టణం అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, గుబ్బల మార్రాజు, ఆకన చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రామరాజుకు ప్రముఖుల పరామర్శ



ప్రభాతవార్త నర్సాపురం : ఇటీవల స్వర్గీయులైన. నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు తండ్రి చిత్రపటానికి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు తోట సీతారామలక్ష్మి. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మొగల్తూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు నర్సాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నరసాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు. నియోజవర్గ జనసేన బిజెపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## భర్త తలపై గునపంతో మోదిన భార్య
### భర్త స్పాట్ లో కన్నుమూత - భార్యపై హత్య కేసు



నిడమర్రు ప్రభాతవార్త తాగిన మైకంలో ఉన్న ఇంటిని కూల్చివేస్తున్న భర్త పైశాచిక లక్షణాన్ని భరించలేక భార్య అతని తలపై గున పంతో మోదిన సంఘటన తెలియ వచ్చింది మృతుడు ఏనుగుపల్లి శ్రీను (37 ) భార్య ఝాన్సీ వీరికు పెళ్లయి 20 సంవత్సరాలు కావస్తుందని వీరికి పెళ్లి అయిన కుమార్తె ఉందని తెలిపారు. పెద్ద నింద్రకొలను కాలనీలో రేకుల షెడ్డు వేసుకొని ఉంటున్నారని ప్రతిరోజు తాగి వచ్చి గొడవ పెట్టుకునేవాడిని శుక్రవారం రాత్రి కూడా అదే ప్రకారం గొడవ జరగగా గునపంతో ఇల్లు కూల్చే ప్రయత్నం చేయగా ఆపే ప్రయత్నం చేసిన వినకపోవడంతో అదే గున పంతో భర్త నెత్తిపై కొట్టడంతో అక్కడకక్కడే శ్రీను మృతి చెందాడు సమాచారం అందుకున్న నిడమర్రు సిఐ సుభాష్ ఎస్ఐ వీర ప్రతాప్ ఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నరు.

## మార్టేరులో మానవతా శాంతి ర్యాలీ




పెనుమంట్ర- ప్రభాతవార్త : పెనుమంట్ర మానవతా శాఖ ఆధ్వర్యంలో మానవతా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్టేరులో ప్రపంచ శాంతి ర్యాలీ శనివారం జరిగింది. ఈ ర్యాలీలో విద్యార్థులు అణు ఆయుధాల నిషేధం, పర్యావరణ పరిరక్షణ ,ప్లాస్టిక్ వాడకం పై నియంత్రణ, జల సంరక్షణ, విద్యావ్యాప్తి తదితర అంశాలపై నినాదాలు ఇస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కర్రి కృష్ణారెడ్డి , కోశాధికారి చదువుల వెంకట నరేంద్ర మాట్లాడుతూ సంస్థ వ్యవస్థాపకుల ఆశయాలకు అనుగుణంగా ఈ శాంతి ర్యాలీని నిర్వహించడం జరిగిందని అన్నారు. ర్యాలీ అనంతరం విద్యార్థులతో మానవహారం జరిగినది . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్త సత్యనారాయణమూర్తి, రీజనల్ చైర్మన్ బాణాల శ్రీనివాసరావు ,చైర్మన్ కడలి సుబ్రహ్మణ్యం, అడ్వైజరీ బోర్డు సభ్యులు చిర్ల సూర్యనారాయణ రెడ్డి, యోగా మాస్టర్ పడాల రామచంద్రారెడ్డి ,ఈసీ ఎమర్జెన్సీ చిర్ల వంశీ హరినాద్ రెడ్డి, ఈసీ అవేర్నెస్ అమృతవాకుల సత్యనారాయణ, అంబులెన్స్ డ్రైవర్ గుబ్బల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువుకోవలసిన రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, తేది: 08-08-2024

ఋణగ్రహీత చిరునామా: తలగడదీవి శ్రీనివాసరావు, తండ్రి : మల్లిఖార్జునరావు, డి.నెం. 76-10/3-15/2, చర్చ్ రోడ్డు, శుభోదయ దగ్గర, భవానిపురం, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. మెస్సర్స్ శ్రీ శ్రీనివాస గ్రూప్ (ఎస్ఎస్ గ్రూప్), ప్రొప్రయిటర్ : శ్రీ లింగాల కిరణ్ కుమార్, డి.నెం. 23/బి/4/64, మెయిన్ రోడ్డు, ఆర్ఆర్ పేట, ఏలూరు, ఏలూరు జిల్లా. శ్రీ లింగాల కిరణ్ కుమార్, డి.నెం. 4-82/3, కొత్తపేట, 4వ వార్డు, కేసరపల్లి గ్రామం, గన్నవరం, కృష్ణాజిల్లా.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 03-05-2017న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.03-05-2017 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.79,22,774/- (అక్షరాల డెబ్బై తొమ్మిది లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది.04.05.2017 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.07.07.2017న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.13-07-2017న (సాక్షి : విజయవాడ అమరావతి (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.03-05-2017న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తుల వివరములు

కృష్ణాజిల్లా, విజయవాడ, భవానీపురం, చర్చ్ రోడ్డు, డి.నెం.76-10/3-15/2 వద్ద ప్లాట్ నెం.32, ఆర్.ఎస్.నెం.74/4 లోని 144 చ॥గ॥లు విస్తీర్ణంలో క్రింది అంతస్తు (ప్లాన్ ప్రకారం) మరియు అసంపూరిత 1వ అంతస్తు (ప్లాన్ లేకుండా)తో కూడిన ఆర్‌సిసి నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీ తలగడదీవి శ్రీనివాసరావు, తండ్రి : మల్లిఖార్జునరావు గారి పేరున కలదు. (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.14211/2004, తేది.09.11.2004 ప్రకారం). హద్దులు : తూర్పు: రోడ్డు, పడమర : కొప్పుల మంగమ్మ, దక్షిణం : కెవి సుబ్బారావు, ఉత్తరం : వి. సాంబశివరావు.

తేది: 17-08-2024
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా




ఏపీడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రుస్తుం బాధ లెప్రసీ ఆసుపత్రిలో రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఇజ్రాయిల్ నాయకత్వంలో నిర్వహించారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ప్రభాతవార్త నరసాపురం

## సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

ఏలూరు, ఆగస్టు, 17.. ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సి.పురుషోత్తమ కుమార్ శనివారం ఏలూరు బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 14వ తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారని ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కేసుల పరిష్కారానికి న్యాయవాదులు తమ సహకారాన్ని అందించాలని సూచించారు. 2024 సంవత్సరములో ఇప్పటివరకు జరిగిన రెండు జాతీయ లోక్ అదాలత్ కు న్యాయవాదులు సంపూర్ణ సహకారాన్ని అందించారని తద్వారా ఉత్తమ ఫలితాలను సాధించగలిగామని తెలియజేశారు. రాజీ యోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ వివాదాల కేసులు, బ్యాంకు లావాదేవీల కేసులు, చిట్ ఫండ్ కేసులు మరియు అమలు పిటిషన్(ఇ.పి) లను ఈ లోక్ అదాలత్ నందు పరిష్కరించడం జరుగుతుందని, ప్రతి రోజు పని దినాల్లో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం నిర్వహిస్తున్నామని కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఏలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొనే సీతారాం మాట్లాడుతూ బార్ కు బెంచ్ కు ఎప్పుడు మంచి స్నేహపూరిత వాతారణం ఉ ందని ప్రతి న్యాయవాది తమ కేసులను పరిష్కరించడానికి కృషి చేయాలని, ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కేసుల పరిష్కారం గురించి తమ కక్షిదారులకు ముందుగా తెలియచేయాలని విజ్ఞప్తి చేశారు మరియు కార్యక్రమంలో ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి ఎం సునీల్ కుమార్, ఫోక్సో స్పెషల్ కోర్టు జడ్జి శ్రీమతి ఎస్ ఉమాసునంద, ఇతర న్యాయమూర్తులు మరియు బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అబ్బినేని విజయకుమార్, జనరల్ సెక్రెటరీ చింతమనేని రమేష్, కల్చరల్ సెక్రెటరీ టి. సుబ్బారావు మరియు బార్ సభ్యులు పాల్గొన్నారు.

## మంచిలి లో ఒడిస్సా కూలీ మృతి

అత్తిలి - ఆగష్టు 17 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం మంచిలి రైల్వే స్టేషన్ సమీపంలో ఒడిస్సా కు చెందిన పింటూ రాణా అనే కూలీ మృతి చెందినట్లు అత్తిలి ఏ ఎస్.ఐ ఎన్ .వెంకట్రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 11 న ఒడిస్సా నుండి రానా మరొకరు పనుల నిమిత్తం మంచిలి వచ్చారు. ఆ గ్రామానికి చెందిన మేస్త్రి వెలగల నర్సారెడ్డి రాణా ను సహాయకునిగాతాపి పనికి పంపారు. రాణా కు ఫిట్సు రావటం తో వారి వూరు వెళ్లిపోవాలని చెప్పటం తో అతుల్ అనేవ్యక్తి తో స్టేషన్ వద్దకు వచ్చారు. ఐతే స్టేషన్ వద్దకు అతుల్ ఒక్కడే రావటం తో రాణా ఏ దని నర్సారెడ్డి అడగగా తర్వాత వస్తానన్నడని అతుల్ చెప్పాడన్నారు . 17 మధ్యాహ్నం నర్సారెడ్డి పొలం వద్ద దుర్వాసన వస్తోందని ఒడిస్సాకు చెందిన రంజాన్ సంద ఫోన్ చేసి చెప్పటం తో మృతుడు పాక వెనుక గల ఖాళి చేనులో కనిపించాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ ఐ వెంక ట్రా వు తెలిపారు.


## స్కిన్నెర పురం లో ఈ పంట నమోదు.

అత్తిలి - ఆగష్టు 17( ప్రభాత వార్త ): రైతులు తాము పండించే పంట వివరాలను ఈ పంట నమోదు చేయించుకోవాలని అత్తిలి తాసిల్దార్ ద శిక వంశీ తెలిపారు. స్కిన్నరపురం లో ఈ పంట నమోదు పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ పంట నమోదు వాళ్ళ ప్రభుత్వపరంగా సహాయాలు అందటంతో పాటు పంట విక్రయం సులభతరమవుతుందని చెప్పారు .గ్రామం లో 800 ఎకరాలకు 4 వందల ఎకరాలను ఈ పంట నమోదు చేసినట్లు తాసిల్దార్ వంశీ చెప్పారు.

## 27న జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం

ఏలూరు సిటీ, ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి ఏలూరులోని జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షుల అధ్యక్షతన జరుగుతుందని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. ఎస్.ఎస్. సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో నూతనంగా ఎన్నికైన గౌరవ లోక్ సభ సభ్యులు మరియు శాసనసభ సభ్యులను స్థాయి సంఘాల యందు ఎన్నిక కార్యక్రమం మరియు జిల్లా అధికారులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించడం జరుగుతుందని సుబ్బారావు తెలియజేశారు.

## భక్తులతో కిటకిటలాడిన చిన్న వెంకన్న ఆలయం



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : శేషాచల కొండపై పోటెత్తిన భక్తులు శ్రావణమాసం 2వ శనివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి శుక్రవారం రాత్రి కాలినడకన వచ్చి భక్తులు స్వామివారి ఆలయ ప్రాంతాల్లో చేత తీరి వేకువజామునే కేశఖండన శాల క్యూలైన్లలో, ప్రసాదం క్యూలైన్లు, అల్టిమేట్ కళ్యాణమండపం భక్తులతో పోటెత్తింది. క్యూలైన్లలో వేచి ఉ న్న భక్తులు అన్ని విభాగాలలో ఆలయ అధికారులు భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలుగకుండా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. సుమారు 20 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అని ఆలయ వర్గాలు తెలిపాయి.

## డెంగ్యూ వ్యాధి సోకకుండా ఉచిత మందులు పంపిణీ

ఏలూరు సిటీ, ప్రభాతవార్త : స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పాత బస్టాండ్ వద్ద ఉన్న గోదావరి హోమియో క్లినిక్, రహమతుల్లా గారి ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధి సోకకుండా ఉచిత మందులు పంపిణీ కార్యక్రమం నిర్వమించారు. జెట్టి గురునాధరావు గారు ముఖ్య అతిథిగా పాల్గొని ఈ మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రహమతుల్లా మాట్లాడుతూ మన ప్రాంతంలో ప్రస్తుతం వర్షాలు కారణంగా దోమలు ఈగలు ప్రబలి జ్వరాలతో ప్రజలు డెంగ్యూ చికెన్ గునియా వ్యాధులకు గురవుతున్నారని వాటి నివారణకు ఈ హాస్పిటల్ వద్ద డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధి నిరోధక ఔషధములుఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. మరియుఅందించారు. ప్రతిరోజు ఉదయం పరగడుపున మూడు రోజులు వాడితే సరిపోతుందన్నారు. ఈరోజు ఉదయం 10 గంటలకు ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ ప్రాంత ప్రజలు హాస్పటల్ వద్దకు వచ్చి ఉచిత మందులు తీసుకొనవలసినదిగా కోరుచున్నాము అందరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ నాయకులు పెద్దలు పాల్గొన్నారు. షేక్ హీరా హకీమ్, ముప్పిడి శ్రీనివాసరావు, అచ్యుత శ్రీనివాసరావు, ఉద్దండం ఏసుబాబు, వీరవల్లి సోమేశ్వరరావు, అక్బర్, జీడిగంటి రామారావు తదితరులు పాల్గొన్నారు.




ప్రభాతవార్తకు విలేకరులు కావలెను

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు, తాడేపల్లిగూడెం, ఆచంట , పెనుగొండ, పెదవేగి, భీమడోలు, గణపవరం , ఆకివీడు,పోలవరం, చింతలపూడి, లింగపాలెం, మొగల్తూరు, బుట్టాయిగూడెం , దెందులూరు, పెంటపాడు, కామవరపు కోట మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

# చాట్రాయి వస్తే మంచం ఎక్కినట్లే

## ఏలూరులో స్టాఫ్ డయేరియా క్యాంపెయిన్



ఏలూరు సిటీ, ప్రభాతవార్త : స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ప్రోగ్రాం లో భాగంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) వారి ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు రాకుండా మలేరియా విభాగం వారితో 46వ డివిజన్ లోని పెన్షన్ లైన్, ఏటిగట్టు రోడ్డు, ఏ ఎస్ ఆర్ స్టేడియం రోడ్డు, ఏ ఆర్ డి జి కె స్కూల్ రోడ్డు, తదితర ప్రాంతాల్లో దోమల లార్వా నిర్మూలనకు స్ప్రేయింగ్, మురుగు కాలువ కల్వర్టు కింద స్ప్రేయింగ్, ఖాళీ స్థలలో ఉన్న నిలవనీటిలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగిందని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. మాలతి శ్రీనివాస ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ ఖలీల్ (వాహిద్), మలేరియా ఇన్స్పెక్టర్ దత్తి వేణుగోపాల్ స్వామి, శానిటరి ఇన్స్పెక్టర్ ఏ. చంద్రశేఖర్, ఆరోగ్య కార్య దర్శి, ఆశా కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## మంచిలి లో ఒడిస్సా కూలీ మృతి .

అత్తిలి – ఆగష్టు 17 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం మంచిలి రైల్వే స్టేషన్ సమీపంలో ఒడిస్సా కు చెందిన పింటూ రాణా అనే కూలీ మృతి చెందినట్లు అత్తిలి ఏ .ఎస్.ఐ ఎన్ .వెంకట్రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 11 న ఒడిస్సా నుండి రాణా మరొకరు పనుల నిమిత్తం మంచిలి వచ్చారు. ఆ గ్రామానికి చెందిన మేడ్డి వెలగల నర్సారెడ్డి రాణా ను సహాయకునిగాతాపి పనికి పంపారు. రాణా కు ఫిట్సు రావటం తో వారి వూరు వెళ్లిపోవాలని చెప్పటం తో అతుల్ అనేవ్యక్తి తో స్టేషన్ వద్దకు వచ్చారు. ఐతే స్టేషన్ వద్దకు అతుల్ ఒక్కడే రావటం తో రాణా ఏ డని నర్సారెడ్డి అడగగా తర్వాత వస్తానన్నడని అతుల్ చెప్పాడన్నారు . 17 మధ్యాహ్నం నర్సారెడ్డి పొలం వద్ద దుర్వాసన వస్తోందని ఒడిస్సాకు చెందిన రంజాన్ సంద ఫోన్ చేసి చెప్పటం తో మృతుడు పాక వెనుక గల ఖాళి చేనులో కనిపించాడు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ ఐ వెంక ట్రా వు తెలిపారు.

## అంధకారంలో మార్టేరు పంచ గ్రామాలు

### ఎన్ని సార్లు ఫోన్ చేసిన పట్టించు కొని విద్యుత్ శాఖ అధికారులు



పెనుమంట్ర ప్రభాత వార్త. మండలం లోని మార్టేరు పంచ గ్రామల లోని శనివారం ఉదయం విద్యుత్ 8 టూ 1 గంట వరకు పవర్ కటింగ్ అని చెప్పి రాత్రి తొమ్మిది అయ్యిన ఇవ్వక పోవడం తో మార్టేరు పంచ గ్రామ ప్రజలు నరకం చుసారు. విద్యుత్ శాఖ అలసత్వం ఇందులో ప్రధానంగా కని పిస్తుంది. కాఫీ హోటల్ లు, బేకరీ లు విపరీతంగా సరుకు నాశనం అయ్యినది. కనీసం ఫోన్ చేసిన విద్యుత్ అధికారులు సమాధానం లేదు. సాయంత్రం ఏడు దాటాక మార్టేరు సబ్ స్టేషన్ లో ట్రాన్ఫరం పేలింది. కరెంట్ ఆలమూరు సబ్ స్టేషన్ నుండి ఇస్తున్నాము అని వార్త వాట్సాప్ లో చక్కరులు కొట్టినది. అది కూడ రెండు మూడు గంటలే, ఆదివారం సాయంత్రం వరకు ఇదే పరిస్థితి అని పెట్టారు. కనీసం సమాచారం ఇవ్వక పోవడం తో విద్యుత్ అధికారులు పై ప్రజలు మండిపడుతున్నారు. గెలిపించిన నాయకులు ఈ అధికారులు పై చర్యలు తీసుకోవాలని ప్రజలు మండిపడ్డారు.విద్యుత్ శాఖ దీనికి సమాధానం చెప్పాలి.

## కోల్ కతా సంఘటనపై వైద్యుల నిరసన .



అత్తిలి – ఆగష్టు 17 ( ప్రభాత వార్త ) :కోల్ కతాలో వైద్యురాలి పై హత్యాచార ఘటనకు నిరసనగా ఇరగవరం లో వైద్యుల ఆందోళన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.వైద్యురాలిపై హత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని , వైద్యుల రక్షణకు ప్రభుత్వం భాధ్యత వహించాలని , బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలని ప్రజారోగ్యం ప్రభుత్వ బాధ్యత అని నినాదాలు ఇచ్చారు.

## వ్యాపారవేత్త బేతు రామకృష్ణ మృతికి సంతాపం



అత్తిలి– ఆగష్టు 17 ( ప్రభాత వార్త ) : అత్తిలి చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు బేతు రామకృష్ణ గాంధీ మరణం వ్యాపార వర్గాలకు తీరని లోటని అత్తిలి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు అన్నారు .కార్యవర్గ సభ్యులతో కలిసి గాంధీ కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతిని తెలియజేశారు. 1997లో ఏర్పడిన అత్తిలి చాంబర్ ఆఫ్ కామర్స్ కు తొలి అధ్యక్షుడిగా ఆయన సేవలందించారని అన్నారు.ఛాంబర్ కార్యదర్శి ముక్కు సత్యనారాయణ,కోటినాధం పరమేశ్వరరావు,కాసా వీరభద్రుడు,పులపర్తి వెంకటేశ్వరరావు,షేక్ మస్తాన్,యడ్లపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.బేతు రామకృష్ణ గాంధీ మరణం తనను త్రివ దిగ్భ్రాంతికి గురిచేసిందని మండల టిడిపి కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ అన్నారు.గాంధీ కుటుంబ సభ్యులను కలసి సంతాపం తెలియజేసారు. కొరిపల్లి హరి,కాసాగాని హనుమంతరావు,షేక్ మస్తాన్ తదితరులు సంతాపం వ్యక్తంచేశారు.

## అత్తిలి లో మానవతా శాంతి ర్యాలీ



అత్తిలి – ఆగష్టు 17 ( ప్రభాత వార్త ):అత్తిలి మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో అత్తిలి పట్టణం లో శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆనాల ఆదినారాయణరావు,అధ్యక్షులు ముదునూరి బాలకృష్ణంరాజు, కార్యదర్శి కొరిపల్లి హరి, కోశాధికారి కుక్కల వెంకట రామారావు, ఉపాధ్యక్షులు ఆకుల ఆంజనేయులు, సహా కార్యదర్శి కొరిపల్లి విజయ కుమార్, మద్దుల జగదీశ్, కొనగళ్ళ అనిల్, సత్తి రామకృష్ణబోస్ , డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్లో మానవ హారం ఏర్పాటు చేసి కోల్కతా జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటనకు నిరసన వ్యక్తం చేయడమైనది.

### - బంధువులారా చాట్రాయి రాకండి
### - తగ్గని జ్వరాలు పట్టించుకోని పంచాయతీలు
### - రివ్యూలతో సరిపెడుతున్న అధికారులు

ప్రభాతవార్త చాట్రాయి : చాట్రాయి మండలం వచ్చారంటే మంచాన పడక తప్పని పరిస్థితి ఏర్పడుతోంది. బంధువులను సైతం చాట్రాయి మండలంలో ఏ గ్రామానికి రావద్దంటూ చెబుతున్నట్టు తెలుస్తోంది. టీవీలో వివాహ ముహూర్తాలు వివాహానికి హాజరవటానికి కూడా ఇతర ప్రాంత వాసులు భయభ్రాంతులను వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. షట్రాయి మండలంలో ఏ గ్రామం వెళ్ళినా జ్వరాలు విచ్చలవిడిగా ఉండటంతో ప్రజలు భయంతో వణికిపోతున్నారు. కరోనా కంటే చికెన్ గున్యా వ్యాధి భయంకరంగా ఉందని ఇంట్లో ఏ ఒక్కరినే వదిలిపెట్టకుండా అందరిని మంచాన పడేస్తోందనిప్రజలు బోరున విలపిస్తున్నారు.ఇంట్లో ఒకరికి వస్తే ఇంటి మొత్తానికి సోపకుండా వదిలిపెట్టి పరిస్థితి కనపడటం లేదు.దీనితో ప్రతి ఇల్లు ఆసుపత్రిని తలపిస్తూ మంచాన పడి ఉ ంటున్నారు. జ్వరం ఒకటి రెండు రోజుల్లో తగ్గుతున్నప్పటికీ కీళ్ల నొప్పులు కాళ్ళ వాపులు, జాయింట్ నొప్పులు తగ్గకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఇన్నిన్ని కాకుండా ఉన్నాయి. మండలంలో దాదాపుగా 90 శాతం ప్రజలకు చికెన్ గున్యా వచ్చినట్టు ప్రతి ఒక్కరూ ఇబ్బందులు అయినట్లు తెలుస్తోంది. చుట్టం చూపుగా వచ్చి వెళ్ళిన వారు సైతం అక్కడికి వెళ్లడంతోనే జ్వరంతో బాధపడుతున్నట్లు కబురు వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఎంత భయంకరంగా ఉన్నప్పటికీ గ్రామాలలో పారిశుధ్య పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదని చెప్పాలి. గ్రామపంచాయతీలో నిధులు కొరత పేరుతో



పట్టించుకోకపోవడంతో పారిశుధ్యం రోజురోజుకు క్షీణిస్తూ దోమలు పెరుగుదలకు దోహదమవుతుందని పలువురు తెలియజేస్తున్నారు. పంచాయతీరాజ్ ఉన్నతాధికారులుమండలానికి రావడం రివ్యూ చేయడం తప్ప ప్రయోజనం మాత్రం కనపడటం లేదని చెప్పటంలో అతిశయోక్తి లేదు. జిల్లా కలెక్టర్ కు చాట్రాయి కి చెందిన కంపసాటి చెన్నారావు, గోగుల శ్రీమన్నారాయణ, దుర్గాప్రసాద్ లు ఫిర్యాదు చేయడంతో ఇటీవల చాట్రాయి వచ్చి హడావుడి చేసిన అధికారులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. దోమల మందు పంపిచికారీ సైతం గ్రామాలలో చేయకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జ్వరాలు ఎప్పటికి తగ్గుముఖం పడతాయో ఎప్పటికి జనజీవన స్రవంతిలో కలిసి తిరుగుతామో అని ప్రజలు బెంగ పెట్టుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోసరైన మందులు ఉన్నప్పటికీ చికిత్స జరుగుతున్నప్పటికీ ఆర్ఎంపీ డాక్టర్ల వద్ద కూడా ప్రజలు క్యూ కడుతున్నారు. అంతేకాకుండా విస్సన్నపేట నూజివీడు విజయవాడ సత్తుపల్లి ఇది గ్రామాలకు జ్వరాలు బాధితులు తరలి వెళ్తున్నారు. ఈ విధంగా సుమారు 45 రోజుల నుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వ స్పందన మాత్రం నామమాత్రంగానే ఉందటంలో ఎటువంటి సందేహం లేదు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా ఇలా ఉన్నతాధికారులు చాట్రాయి



మండలం పై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## కలకత్తా లో వైద్య విద్యార్థిని దారుణ హత్య నిరసన

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం పెదనింద్రకొలను మండల వైద్య శాఖ ఆధ్వర్యంలో కలకత్తాలో వైద్య విద్యార్థిని దారుణ హత్య నిరసన సందర్భముగా పెద్ద నింద్రకొలను ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ భాగ్యశ్రీ, డాక్టర్ తేజశ్రీ మాట్లాడుతూ వైద్యులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని అన్నారు ర్యాలీ అనంతరం మానవహారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు



## పార్టీని నమ్ముకున్న వారికి పెద్దపీట

### - సీనియర్ తెదేపా నేత సూర్యనారాయణకు మంత్రి సన్మానం



చాట్రాయి, ఆగస్టు 17, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన వారికి పార్టీలో పెద్దపీట వేసేందుకు పార్టీ అధినేత,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి అన్నారు. చాక్టరే మండలం చీపురుగూడెం గ్రామానికి చెందిన బొట్టు సూర్యనారాయణ(92)ను మంత్రి సారధి నూజివీడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43 సంవత్సరాలు కాగా అదే పార్టీలో కొనసాగుతూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన సూర్యనారాయణనుఆయన ప్రశంసించారు.చీపురుగూడెం గ్రామానికి సుమారు 18 సంవత్సరాలు పాటు సర్పంచ్ గా కొనసాగి గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేయడంతో పాటు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పార్టీ కోసం త్యాగం చేసిన వారిని మరవకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు బొట్టు లక్ష్మణరావు, నూజివీడు నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువుకోవలసిన రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, తేది: 08-08-2024

ఋణగ్రహీత చిరునామా: మెస్సర్స్ శ్రీ శ్రీనివాస గ్రూప్ (ఎస్ఎస్ గ్రూప్), ప్రొప్రయిటర్ : శ్రీ లింగాల కిరణ్ కుమార్, డి.నెం.4-82/3, కొత్తపేట, 4వ వార్డు, కేసరపల్లి గ్రామం, గన్నవరం, కృష్ణాజిల్లా. వేరొక చిరునామా: మెస్సర్స్ శ్రీ శ్రీనివాస గ్రూప్ (ఎస్ఎస్ గ్రూప్), ప్రొప్రయిటర్ : శ్రీ లింగాల కిరణ్ కుమార్, డి.నెం.23/బి/4/64, మెయిన్ రోడ్డు, ఆర్ఆర్ పేట, ఏలూరు, ఏలూరు జిల్లా. శ్రీ లింగాల కిరణ్ కుమార్, డి.నెం.4-82/3, కొత్తపేట, 4వ వార్డు, కేసరపల్లి గ్రామం, గన్నవరం, కృష్ణాజిల్లా. శ్రీ లింగాల సుబ్బారావు, తండ్రి : ఎల్. రామారావు, డి.నెం.4-82/3, కొత్తపేట, 4వ వార్డు, కేసరపల్లి గ్రామం, గన్నవరం, కృష్ణాజిల్లా. శ్రీ అనంత రంగారావు, తండ్రి : సూర్యచంద్ర రావు, డి.నెం.15-88, శివాలయం వీధి, చింతలపూడి, పశ్చిమ గోదావరి జిల్లా. శ్రీమతి లింగాల దుర్గ హారిక, భర్త : ఎల్. కిరణ్ కుమార్, డి.నెం.4-82/3, కొత్తపేట, 4వ వార్డు, కేసరపల్లి గ్రామం, గన్నవరం, కృష్ణాజిల్లా.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 03-05-2017న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.03-05-2017 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.66,77,895/- (అక్షరాల అరవై ఆరు లక్షల డెబ్బై ఏడు వేల ఎనిమిది వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.04.05.2017 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.07.07.2017న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.13-07-2017న (సాక్షి : పశ్చిమ గోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.03-05-2017న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తుల వివరములు

1. పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపూడి గ్రామం, డి.నెం.15-88 వద్ద, బ్లాక్ నెం.15, ఆర్.ఎస్.నెం.867/1, 868/7 లోని మొత్తం విస్తీర్ణం 200 చ॥గ॥ల స్థలం మరియు ఇంటి నెం.15లో ఎ.0.21 సెంట్లు, ఎ.0.29 సెంట్లు, మొత్తం ఎ.0.50 సెంట్లు స్థల విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్‌డ్ నివాస క్రింది అంతస్తుతో కూడిన భవనం యావత్తు ఆస్తి శ్రీ అనంత రంగారావు, తండ్రి : శ్రీ సూర్య చంద్రరావు గారికి చెందినది. (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.169/2009, తేది.29.01.2009 ప్రకారం). హద్దులు : తూర్పు : ఎస్‌కె ఆదమ్ సొహెల్ గారి స్థలం, పడమర : రోడ్డు, దక్షిణం : పంచాయితీ రోడ్డు, ఉత్తరం : చెరువు.

2. కృష్ణాజిల్లా, బాపులపాడు గ్రామం, డి.నెం.7-91 దగ్గర, ఆర్.ఎస్.నెం.109/1లోని 726 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ నివాస భూమి యావత్తు ఆస్తి శ్రీమతి లింగాల దుర్గ హారిక, భర్త : శ్రీ లింగాల కిరణ్ కుమార్ గారికి చెందినది. (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.871/2016, తేది.25.01.2016 ప్రకారం). హద్దులు : తూర్పు : అమ్మకందారుని మిగిలిన భూమి, పడమర: రోడ్డు, దక్షిణం : జరుగు శ్రీనివాస్ గారి స్థలం, ఉత్తరం : కె. సీతా రామయ్య గారి భూమి.

3. కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, కేసరపల్లి గ్రామం & పంచాయితీ, డి.నెం.4-58 వద్ద పిఆర్ నెం.69/4 లోని 126 చ॥గ॥ల స్థల విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్‌డ్ నివాస క్రింది అంతస్తు 1వ భవనం మరియు 2వ భవనంతో గల యావత్తు ఆస్తి శ్రీ లింగాల సుబ్బారావు, తండ్రి : రామారావు గారికి చెందినది. (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.4310/2005, తేది.24.08.2005 ప్రకారం). హద్దులు : తూర్పు : రోడ్డు, పడమర: రోడ్డు, దక్షిణం : రోడ్డు, ఉత్తరం : కె. సీతా దండ్యాల సుబ్బారావు గారి ఉమ్మడి గోడ.

తేది: 17-08-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## చట్టాలు చేశారు సరే! మరి అమలు ఎప్పుడు?




పెనుమంట్ర, ఆగస్టు-16, ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వయోవృద్ధులు, తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ నిమిత్తం 2007, 2011 సంవత్సరాలలో చట్టాలు అయితే చేశారు కానీ, ప్రభుత్వాల సక్రమంగా దానిని అమలు చేయడం లేదని మండల సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు పడాల జగన్నాథరెడ్డి అన్నారు. ప్రపంచ వృద్ధుల కోర్కెల దినోత్సవం సందర్భంగా శు క్రవారం మండలంలోని మార్టేరులో ర్యాలీ, అనంతరం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు నెరవేర్చవలసిన కోరికలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహసిల్దార్ కు అందించి, తమ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మరియు జిల్లా కలెక్టర్ కు పంపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కర్రీ సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చి ర్లా నరసింహారెడ్డి, కొత్త సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరపతి సంఘాల్లో డిజిటలైజేషన్

### - ప్యాక్ కంప్యూటర్ రైజేషన్ వేగం చేయండి



పాలకొల్లు: ప్రభాతవార్త : జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు సంబంధించి ప్యాక్ కంప్యూటరైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. శనివారం పాలకొల్లు మండలం లంకలకోడేరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సొసైటీలో అకౌంట్స్, ఆడిట్ అభ్యంతరాలు తదితర విషయాలపై సమీక్షించి, జరుగుతున్న కంప్యూటరైజేషన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ప్యాక్ కంప్యూటరైజేషన్ ప్రక్రియను చేపట్టడం జరుగుతోందని, జిల్లాలో ఉన్న 122 సంఘాలు ప్యాక్ కంప్యూటరైజేషన్ ప్రక్రియను గడువులోగా వేగంగా చేపట్టాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో రికార్డులు మాన్యువల్ గా ఉండగా, సంఘాల్లో మెంబర్షిప్, లోన్, తదితర అన్ని రికార్డులను కంప్యూటరైజేషన్ పూర్తి చేయడం చేయాలన్నారు. జిల్లాలోని పరపతి సంఘాలకు డిసిసిబి ఫైనాన్స్ చేయడం జరుగుతోంది. నాలుగు స్థాయిల్లో కంప్యూటరైజేషన్ చేపట్టాల్సి ఉండగా, సంఘాల్లో ప్రస్తుతం డేటా క్యాప్చర్ టూల్ స్థాయిలో కంప్యూటరైజేషన్ జరుగుతోందని, కేటాయించిన గడువులోపు వేగంగా ఈ ప్రక్రియను పూర్తి చేసి పంపించాలని ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రుణాలు మంజూరు, డిపాజిట్స్, ఇన్వెస్ట్మెంట్స్, తదితర వాటికి సంబంధించి కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని, ఇందుకోసం అధికారులంతా అప్రమత్తంగా పనిచేయాలన్నారు. సంఘాలు ఉత్తమ పనితీరు కనబరిచేలా వేగంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కోపరేటివ్ అధికారి ఎం.నాగరాజు, డిసిసిబి జనరల్ మేనేజర్ మాధురి, పర్సన్ ఇంచార్జ్ విజయలక్ష్మి, బ్యాంకు సూపర్వైజర్ ప్రవీణ, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువుకోవలసిన రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, తేది: 12-08-2024

సర్ / మేడమ్

... తేది.09-11-2022 ... రూ.1,45,10,949/- ... తేది.23.02.2023న ...


తేది: 17-08-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## మండల పరిషత్ సమావేశం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ కొదమ జ్యోతి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు, జెడ్పీటీసీ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఉత్తమ మండలంగా పేరు తేవాలని కోరారు. పంగిడిగూడెం, గుర్వాయిగూడెం, వేగవరం, అక్కంపేట, చక్రదేవరపల్లి, తాడువాయి, సర్పంచ్‌లు కోట వెంకటేశ్వరరావు, గుబ్బల సత్యవేణి, లక్కాబత్తులనాగరాజు, పారేపల్లి నాగేంద్రబాబు, ఎమ్పీటీసీలు జుజ్జివరపు తాతారావు, పొడపాటి నందిని, కుక్కల సత్యనారాయణ, తానిగడప నిర్మల కుమారి, వైస్ ఎంపీపీ నరెడ్ల వెంకటసుబ్బారావు, దల్లి మోహన్‌రెడ్డి, షేక్ లాల్ అహ్మద్ తదితరులు పలు సమస్యలను ప్రస్తావించారు. వివిధ శాఖల అధికారులు కేవీఎన్.పోశారావు, డాక్టర్ ఎం.భీమేశ్వరరావు, బి.రాముడు, రాములు, నంబూరి ఝాన్సీ, పి.బ్యూలా, ఆషిక్ తదితరులు తమ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర మంత్రి పార్థసారధిచే ఉత్తమ పరిపాలనాధికారిగా అవార్డు పొందిన ఎంపీడీవో కేవీ.ప్రసాద్‌ను, తహాశీల్దార్ స్లీవ జోజి, జెడ్పీటీసీ బాబ్జీ, ఎంపీపీ జ్యోతిలు, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు.

## బాలికల విద్యాలయాలను పరిశీలించిన న్యాయమూర్తి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు ఈరోజు కుక్కునూరు , వేలేరుపాడు, వేలేరు లలో గల కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయ స్కూల్స్ కాలేజ్ మరియు హాస్టల్లను జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్,.కె.ఎస్ .ఆర్ . తేజస్వి శనివారం ఆకస్మిక తనికి చేసినారు. క్లాస్ రూమ్స్ , స్కూల్స్ , కాలేజ్ మరియు హాస్టల్ ఆవరణలో పరిసర ప్రాంతాలను పరిశీలించారు. హాస్టల్లో మరుగుదొడ్ల నిర్వహణ , నీటి వసతి , విద్యుత్ సౌకర్యం , స్కూల్స్ మరియు కాలేజ్ ఆట స్థలాలు లను పరిశీలించారు అంతేకాకుండా జనరేటర్ సౌకర్యం ప్రతిరోజు అమలు జరిగే మెనూలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు మరియు ఇతర రికార్డులు పరిశీలించారు . విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయేమో అడిగి తెలుసుకున్నారు

## శ్రీవారి ఆలయంలో కళ్యాణోత్సవం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఉత్తరం వైపు ఏడుకొండల్లో ఆరో కొండపై పారిజాత వృక్షాల్లో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో శనివారం వేకువ జామున సుప్రభాత సేవ తోమల సేవ ఆరాధన తీర్థ ప్రసాద గోష్టి బాల భోగ నివేదన అనంతరం భక్తులకి దర్శించారు. గోపాలపురం మండలం గోపవరం గ్రామస్తులు శ్రీ వెంకటేశ్వర గానామృతం బృందం 95వ కళ్యాణోత్సవం శ్రీనివాసుని పారిజాత గిరిపై కళ్యాణోత్సవం నిర్వహించారు. వివిధ దేవాలయాల్లో ద్వారకాతిరుమల వాడపల్లి దేవస్థానాల్లోచేసి యున్నారు వీరికి ఆలయ కార్య నిర్వహణ అధికారి వారు వారికి ప్రత్యేక దర్శనాలు ప్రత్యేక ప్రసాదాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఉన్నారు ఈరోజు భక్తులు చల్లవారిగూడెం గ్రామస్తులు స్వామివారి దర్శనముకు కాలినడకన అధిక సంఖ్యలో గ్రామస్తులు స్వామివారి దర్శించుకున్నారు శ్రావణమాసం కావడంతో భక్తులు విశేషా సంఖ్యలో శ్రీనివాసుని దర్శించుకుని అష్టోత్తర పూజలు ప్రత్యేక దర్శనాలు చేసుకున్నారు స్వామివారికి కానుకు లు మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ దాతలుగా మన జంగారెడ్డిగూడెంకు చెందిన మాదాల రామమోహన్ రావు – దమయంతి, వారి కుటుంబ సభ్యులు ఉచిత అన్న ప్రసాద దాతలుగా వ్యవరించినారు వీరికి ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు, రాఘవాచార్యులు స్వామివారి శేష వస్త్రాలు స్వామి వారి ప్రసాదాలు శ్రీస్వామి వారి వేద పండితులు ఆశీస్సులతో సన్మానించారు

# అత్యంత ఘనంగా 'ప్రభాస్‌హను' షురూ



సలార్, కల్కి 2898 ఎడి లాంటి వరుస బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌లతో ప్రేక్షకులని అద్భుతంగా అలరిస్తున్న రెబల్ స్టార్ ప్రభాస్ న్యూ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. ఈ లార్జర్ దెన్ లైఫ్ మూవీకి క్రియేటివ్ డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రీ మేకర్స్ నిర్మిస్తోంది. ప్రభాస్‌హను కోసం ప్రభాస్, హను రాఘవపూడి, మైత్రీ మూవీ మేకర్స్ ఫస్ట్ టైం చేతులు కలిపారు. ఈ కాంబినేషన్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ప్రభాస్‌హను హ్యూజ్ కొలాబరేషన్ మునుపెన్నడూ లేని గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించబోతోంది. డైరెక్టర్ హను రాఘవపూడి ఈ సినిమా కోసం 1940 బ్యాక్ డ్రాప్‌లో హిస్టారికల్, పవర్ ఫుల్ వారియర్ స్క్రిప్టుని సిద్ధం చేశారు. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రముఖ స్టార్‌యాక్టర్స్ మిథున్ చక్రవర్తి, జయప్రద కీలక పాత్రలు పోషిస్తున్నారు. అత్యంత భారీ బడ్జెట్, హై ప్రొడక్షన్ వాల్యూస్, వరల్డ్ క్లాస్ స్టాండర్డ్స్‌తో ఈ మూవీ తెరకెక్కనుంది. ప్రభాస్‌హను చిత్రం మూవీ టీమ్ సమక్షంలో అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ప్రభాస్, ఇమాన్వి హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ ప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో ప్రముఖ సాంకేతిక నిపుణులుపనిచేస్తున్నారు. సుదీప్ ఛటర్జీ ఐఎస్‌సి డివోపి కాగా, విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. రామకృష్ణ-మోనికా ప్రొడక్షన్ డిజైన్‌ను నిర్వహిస్తుండగా, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్. త్వరలోనే ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది. నటీనటులు: ప్రభాస్, ఇమాన్వి, మిథున్ చక్రవర్తి, జయప్రద తదితరులు.

# 'మారుతి నగర్ సుబ్రమణ్యం' విడుదలకు రెడీ

క్రియేటివ్ జీనియస్ సుకుమార్‌భార్య తబిత సమర్పణలో విడుదలవుతున్న సినిమా 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' రావు రమేష్ కథానాయకుడు. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మించారు. రావు రమేష్ సరసన ఇంద్రజ.. అంకిత్‌కొయ్య, రమ్యపసుపులేటి మరో జంటగా, హర్షవర్ధన్ కీలక పాత్రలో ఆగస్టు 23న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు లక్ష్మణ్ కార్య మీడియాతో మాట్లాడారు. ఈ ఇంటర్వ్యూ..

**లక్ష్మకార్య మీ గురించి చెప్పండి?** మాది తిరుపతి. స్నేహితుడికి యాక్టింగ్ అంటే ఇష్టం. అతని కోసం ఫొటో షూట్, షార్ట్ ఫిల్మ్స్ తీసేవాడిని. ఓంకార్ 'జీనియస్' షో కోసం ఆడిషన్స్ విషయం తెలిసి నేను తీసిన షార్ట్ ఫిల్మ్స్, ఫోటోలతో ఫ్రెండ్, నేను హైదరాబాద్ వచ్చాం. నా స్నేహితుడు ఎంపిక అయ్యాడు. ఈ షార్ట్ ఫిలిమ్స్ ఎవరు తీశారని అడిగితే మాఫ్రెండ్ నా గురించి చెప్పాడు. అలా 'జీనియస్'కు అతను నటుడిగా, నేను సహాయ దర్శకుడిగా చేరాం. ఆ తర్వాత ఊరు వెళ్లి గ్రాడ్యుయేషన్ (బీ ఫార్మసీ) పూర్తి చేశా. సినిమాల మీద ఆసక్తితో మళ్లీ హైదరాబాద్ వచ్చా. సినిమాటోగ్రాఫర్ శ్రీకాంత్ సరోజ్ దగ్గర సహాయకుడిగా చేరా. ఆయన సాయంతో ఆటోనగర్ సూర్యకు దర్శకత్వం శాఖలో చేరాను. ఎందుకుఇలా వెబ్ సిరీస్‌తో దర్శకుడినయ్యా. 'మారుతి నగర్ సుబ్రమణ్యం' నా రెండో సినిమా.

**తొలి సినిమాకు రెండు సినిమా ఎంత గ్యాప్ వచ్చింది?** 'హ్యాపీ వెడ్డింగ్'లో ఎక్కడ తప్పు జరిగిందో తెలుసుకోవడానికి ఆర్నేళ్లు పట్టింది. ఈ సారి తప్పు జరగకూడదని ఎలాగైన సక్సెస్‌కొట్టాలని ముందు కత, హీరో క్యారెక్టర్‌రాసుకున్నా. అయితే కరోనా రావడంతో అనుకోకుండా రెండేళ్లు ఖాళీగా వున్నాను. ఈ తర్వాత సినిమా స్టార్ట్‌చేశాం.

**రావురమేష్‌ని దృష్టిలోపెట్టుకుని కథ రాశారా?** ముందు కథ రాశాను. బావుంటుందని ఆలోచించి తర్వాతే రావు రమేష్ గుర్తుకు వచ్చారు.

**'మారుతినగర్ సుబ్రమణ్యం' కథకు స్ఫూర్తి ఏంటి? ఏదైనా ఇన్స్పిరేషన్?** ఒక రోజునా వైఫ్ అకౌంట్‌లో 80 వేలుపడ్డాయి. ఎవరు వేశారోతెలియలేదు. ఒక వేళ పొరపాటున ఎవరైనా ఫోన్‌చేస్తారని చూశాం. ఎవరూ చేయలేదు. ఆ ఒక రోజు నా వైఫ్ అకౌంట్‌లో 80 వేలు పడ్డాయి. ఎవరు వేశారో తెలియలేదు. ఒకవేళ పొరపాటున వేస్తే ఫోన్ చేస్తారని చూశాం. ఎవరూ చేయలేదు. ఆ డబ్బులు ఖర్చు పెట్టాలా ఏం చేయాలి? అని ఆలోచించి స్నేహితులకు ఫోన్ చేసింది. మాకు తెలియదన్నారు. రెండు రోజులతర్వాత క్లారిటీ వచ్చింది. మా అత్తగారు వేశారని! ఆ రెండు రోజులు ఇంట్లో జరిగిన విషయాలు ఫన్నీగా అనిపించాయి. అల్లుఅరవింద్ డైలాగ్, అల్లు అర్జున్ స్ఫూర్తితో ఓ సాంగ్ తీశారు. ఆ కథేంటి; మా సినిమాలో రావురమేష్, అంకిత్‌కొయ్య తండ్రి కొడుకులు. అంకత్ తానొకగొప్ప ఇంటి బిడ్డను అల్లు అర్జున్ తన వైకుంఠపురంలో కాన్సెప్ట్ టైపులో తనను చినప్పుడు మార్చేశారని అనుకుంటాడు. అల్లు అరవింద్ కొడుకుని అతని ఫీలింగ్ అల్లు అర్జున్ తన అన్నయ్య అనుకంటాడు. ప్రేమించినఅమ్మాయిని చూడానే అల్లు అర్జున్ సినిమాల్లో జరిగినట్లు ఊహించుకున్నాడు. ఇటీవల కాలంలో వచ్చిన సినిమాల్లో బెస్ట్ ఫాదర్ అండ్ సన్ రిలేషన్ 'మారుతి నగర్ సుబ్రమణ్యం' లో చూస్తారు అన్నారు.



దర్శకుడు లక్ష్మణ్ కార్య

# 'హరి హర వీర మల్లు' ప్రత్యేక పోస్టర్

పవన్‌స్టార్ పవన్‌కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న 'హరిహర వీరమల్లు' చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రంతో సినీ ప్రేక్షకులకు మునుపెన్నడూ లేని విధంగా అద్భుతమైన విజువల్ ఫీస్ట్ అందించేందుకు పవన్ కళ్యాణ్ సిద్ధం అవుతున్నారు. ఇప్పటి వరకు చేయని చారిత్రాత్మక యోధుడు పాత్రలో ఆయన కనిపించనున్నారు. కొంత విరామం తర్వాత ఆగస్టు 14 నుంచి ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ తిరిగి ప్రారంభమైన విషయం విదితమే. ప్రస్తుతం యాక్షన్ దర్శకుడు స్టంట్ సిల్వ పర్యవేక్షణలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. ఇక ఇప్పుడు చిత్ర బృందం మరో అప్డేట్ ఇచ్చింది. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న నిధి అగార్వాల్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పోస్టర్‌లో శుభాకాంక్షలు తెలిపింది. పోస్టర్‌లో నిది మహాలక్ష్మిదేవి అవతారంగా, బంగారు చీరలో, అద్భుతంగా కనిపిస్తున్న నగలతో మెరుస్తోంది. తనదైన అందంతో ఆమె మాయ చేసేలా కనిపిస్తోంది. అణగారిన వర్గాల కోసం పాలకుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడే ఒక యోధుడిగా ఈ చిత్రంలో పవన్‌కళ్యాణ్ కనిపించనున్నారు. యువ దర్శకుడు జ్యోతికృష్ణ ఈ సినిమా దర్శకత్వం బాధ్యతలు తీసుకొని, సినీ ప్రేమికులకు, పవన్ కళ్యాణ్ అభిమానులకు వెండితెరపై ఒక అద్భుతమైన అనుభూతిని అందించడానికి సిద్ధం అవుతున్నారు. ఈప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్‌సంచలన నటుడు బాబీడియోల్, లెజెండరీ నటుడు అనుపమ్‌ఖేర్ సహా అనేకమంది ప్రముఖ నటీనటులు కూడా భాగమయ్యారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తుండగా, లెజెండరీ కళాదర్శకుడు తోట తరణి ఈ చిత్రం కోసం అద్భుతమైన సెట్‌లను రూపొందిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు. లెజెండరీ నిర్మాత ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు ఈ చిత్రాన్ని భారీ వ్యయంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.



# 'పద్మశ్రీ' బ్రహ్మానందం ఫస్ట్‌లుక్ రిలీజ్

హాస్య బ్రహ్మ, పద్మశ్రీ బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ఔట్ అండ్ ఎంటర్‌టైనర్ 'బ్రహ్మ ఆనందం'లో తాత, మనవళ్లుగా అలరించబోతున్నారు. ఈ చిత్రానికి ఫస్ట్ టైమర్ ఆర్‌విఎస్ నిఖిల్ దర్శకత్వం వహిస్తున్నారు. మేకర్స్ మూవీ నుంచి బ్రహ్మానందం ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఫస్ట్‌లుక్‌లో సంప్రదాయ పంచెకట్టులో, సంతోషకరమైన చిరునవ్వుతో ఆకట్టుకున్నారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ పాజిటివ్ ఇంప్రెషన్ కలిగిస్తుంది. మేకర్స్ అనౌన్స్ చేసినట్లుగా, ఈ చిత్రం ఫస్ట్‌గ్లింప్స్ ఆగస్టు 19న విడుదల అవుతుంది. స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ 100% సక్సెస్ రేట్‌తో న్యూ ఏజ్‌కంటెంట్ బెస్ట్ సినిమాలను రూపొందిస్తోంది. వారి గత చిత్రాలు మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ, మసూద బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాలను అందించాయి. దీంతో ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ హీరోయిన్స్‌గా కనిపించనున్నారు. వెన్నెలకిషోర్ ఫుల్‌లెంగ్త్ రోల్ పోషిస్తుండగా, సంపద్, రాజీవ్ కనకాల కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. సావిత్రి, శ్రీ ఉమేష్ యాదవ్ సమర్పిస్తున్నారు. ఈచిత్రానికి శాండిల్య పిసపాటి మ్యూజిక్ అందిస్తున్నారు. మితేష్ పర్వతనేని డీవోపీగా పనిచేస్తున్నారు. ప్రసన్న ఎడిటర్. తారాగణం: రాజా గౌతమ్, బ్రహ్మానందం, వెన్నెలకిషోర్, ప్రియావడ్లమాని. ఐశ్వర్య హోలక్కల్, సంపత్, రాజీవ్ కనకాల. సాంకేతిక సిబ్బంది: ఆర్‌విఎస్ నిఖిల్, నిర్మాత: రాహుల్ యాదవ్‌నక్కా, బ్యానర్: స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్, సమర్పణ: శ్రీమతి, సావిత్రి, శ్రీఉమేష్ యాదవ్, డివోపి: మితేష్ పర్వతనేని, సంగీతం: శాండిల్య పీసపాటి, ఎడిటర్: ప్రసన్న, ఆర్ట్ డైరెక్టర్: క్రాంతి ప్రియం, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: పి.దయాకార్ రావు, పీఆర్వో: వంశీ శేఖర్, పబ్లిసిటీ డిజైన్స్: మాయా బజర్.



# 'రేవు' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

వంశీ రామ్ పెండ్యాల, అజయ్, స్వాతి భీమిరెడ్డి, ఏపూరి హరి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా రేవు. ఈ చిత్రాన్ని సంహిత్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్, పారుపల్లి ప్రొడక్షన్ పై నిర్మాత డా. మురళీ గింజుపల్లి, నవీన్ పారుపల్లి సంయుక్తంగా నిర్మించారు. నిర్మాణ సూపర్ విజన్‌గా జర్నలిస్ట్ ప్రభు, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు వ్యవహరిస్తున్నారు. హరినాథ్ పులి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ఆగస్టు 23న రిలీజ్ కానుంది. ఈ క్రమంలో ట్రైలర్ లాంచైంది ఈ మేరకు నిర్వహించిన ఈవెంట్‌లో దిల్‌రాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. దిల్‌రాజు మాట్లాడుతూ, కొత్తవాళ్లు.. కొత్తవాళ్లతో ప్రయోగం చేస్తూనే ఉంటారు. కానీ 99 శాతం ఫెయిల్యూర్..వన్‌పర్సెంట్‌సక్సెస్ ఉంటుంది. ఇలాంటి సినిమాను తీయడం గొప్ప కాదు. ప్రేక్షకుడ్ని థియటర్ వరకు తీసుకు రావడం గొప్పవిషయం. రేవు కాన్సెప్ట్‌బాగుంది. రాంబాబు, ప్రభు నాకు చాలా మంచి సన్నిహితులు. వారు ఈచిత్రం గురించి చెప్పారు. వీళ్ల వెనకాల ఉండి సినిమా తీశారు. కాబట్టి నేను ముందుండి నడిపించాలని అనుకున్నాను. ఇంతవరకు వీళ్ల సినిమాని చూసి రివ్యూ రాశారు. ఇప్పుడు వీళ్ల సినిమాను తీశారు. కాబట్టి వీళ్ల సినిమాని చూసి నేను రివ్యూ రాస్తా అని అన్నారు. దర్శకుడు కోదండ రామిరెడ్డి మాట్లాడుతూ, మురళీ నాకు ఎంతోకాలం నుంచి పరిచయం. ఈమూవీ పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ, సినిమాను నేను చూశాను దీన్ని ముందుకు ఎలా తీసుకెళ్లాలని అనుకున్నారు. ఈ టైంలోనే ఎన్నారై నిర్మాత మురళీ పరిచయం అయ్యారు. వారు కూడా ఈ సినిమాను చూసి రిలీజ్ చేసేందుకు ముందుకువచ్చారు. తక్కువ బడ్జెట్ లోనే ఉన్న పరిమితులతో ఎంత అద్భుతంగా సినిమాను తీయవచ్చు ఉదాహరణగా నిలుస్తుంది. నిర్మాత మురళీ మాట్లాడుతూ, ఈ చిత్రాన్ని నాకు రాంబాబు, ప్రభు చూపించారు.







# అక్టోబర్‌లో 'యూఐ ది' రిలీజ్

కన్నడ సూపర్, స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వం వహిస్తున్న మూవీ యూఐ ది మూవీ. లహరి ఫిల్మ్స్, జి మనోహరన్ అండ్ వీనస్ ఎంటర్‌టైనర్స్, కేపీ శ్రీకాంత్ నిర్మాతలుగా, నవీన్ మనోహరన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. యూనిక్ టీజర్‌తో వీక్షకులను ఫాంటసీ ప్రపంచంలోకి తీసుకెళ్లారు ఉపేంద్ర. తాజాగా మేకర్స్ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రాన్ని అక్టోబర్‌లో రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ఉపేంద్ర రూలర్ లుక్ అదిరిపోయింది. ఈ చిత్రంలో రీష్మా నానయ్య(లీడ్ యాక్టర్), నిధి సుబ్బయ్య, మురళీశర్మ అండ్ పి. రవిశంకర్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కాంతార ఫేమ్ అంజనీష్ బి లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఆర్ట్ డైరెక్టర్: శివకుమార్‌జె (కెజిఎఫ్1 అండ్ 2 ఫేమ్), సినిమాటోగ్రఫీ హెచ్‌సివేణుగోపాల్ (ఎఅండ్ హెచ్2ఓఫేమ్), విఎఫ్‌ఎక్స్‌ని నిర్మల్ కుమార్ (విక్రాంత్‌రోనాఫేమ్) పర్యవేక్షిస్తున్నారు.



# 'కార్తికేయ2'కి నేషనల్ అవార్డ్ రావడం చాలా హ్యాపీ

'కార్తికేయ2 చిత్రానికి నేషనల్ అవార్డ్ రావడం మా సంస్థకు మైల్‌స్టోన్ మూమెంట్ అన్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్. నిఖిల్ సిద్ధార్థ హీరోగా చందూ మొండేటి దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్‌బ్యానర్‌పై నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఎపిక్ బ్లాక్‌బస్టర్ మూవీ 'కార్తికేయ2' ఉత్తమ ప్రాంతీయ చిత్రం (తెలుగు)గా నేషనల్ అవార్డ్ గెలుచుకుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రెస్‌మీట్‌ని నిర్వహించారు. ప్రెస్‌మీట్ నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, కార్తికేయ2 చిత్రానికి నేషనల్ అవార్డు రావడం మా సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి మైల్ స్టోన్ మూమెంట్. ఇది మా మొదటి నేషనల్ అవార్డ్. మా అభిషేక్‌కి సెకండ్ నేషనల్ అవార్డ్. ఈ సందర్భంగా నిఖిల్‌కి థాంక్స్ చెబుతున్నాను. నిఖిల్ మాకు డైరెక్టర్ చందూ మొండేటితో పరిచయం చేశారు. కార్తికేయ 2 అభిషేక్, మేము కలిసి చేసిన సినిమా. కార్తికేయ 2 మొదలు పెట్టిన పెట్టినప్పుడే పెద్ద సినిమా అనుకున్నాం. కానీ ఇంత సక్సెస్ సక్సెస్ ఉందని ఊహించలేదు. తెలుగు ప్రేక్షకులే కాకుండా పాన్ ఇండియాతో యూస్ ఆడియెన్స్ అద్భుతంగా ఆదరించారు. ఈ రోజు మైల్‌స్టోన్ నేషనల్ అవార్డ్ రావడం చాలా ఆనందంగా వుంది. మా సంస్థకు ఇది చాలా గొప్ప విషయం. కార్తికేయ 3 డెఫినెట్‌గా వుంటుంది' అన్నారు. నిర్మాత అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ, కృష్ణఈజ్ ట్రూత్. ఈ రోజు మరోసారి ప్రూఫ్ అయింది. ఈ అవార్డ్ కృష్ణుడే తీసుకొచ్చారని భావిస్తున్నాను. ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. మా సినిమాలన్నింటికీ ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు. నిఖిల్ చందూ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు, వారితో మా కొలాబరేషన్ కొనసాగుతుంది' అన్నారు. డైరెక్టర్ చందూ మొండేటి మాట్లాడుతూ, కార్తీకేయ2 అద్భుత విజయం సాధించినప్పుడు ఎంత హ్యాపీగా ఫీలయ్యామో ఇప్పుడు అదే ఫీలింగ్‌లో వున్నాం. నేషనల్ అవార్డ్ మరింత బాధ్యతని పెంచింది. కార్తీకేయ3 ఖచ్చితంగా వుంటుంది. ప్రస్తుతం రైటింగ్‌లో వుంది. కార్తీకేయ2 తర్వాత దానిపై అంచనాలు ఎంతలా పెరిగాయో మాకు తెలుసు. ఆ అంచనాలకు తగ్గట్టుగా కార్తీకేయ 3 వుంటుంది. నేషనల్ అవార్డ్ రావడం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. థాంక్ యూ జూరీ మెంబర్స్ జై కృష్ణ అన్నారు.



నిర్మాత అభిషేక్ అగర్వాల్

# 'తంగలాన్' హయ్యేస్ట్ ఓపెనింగ్స్

చియాన్ విక్రమ్ హీరోగా నటించిన పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్' ఈ నెల 15న థియేటర్స్‌లోకి వచ్చి అన్ని చోట్ల నుంచీ బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకుంది. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించగా.. నీలమ్ ప్రొడక్షన్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించారు. 'తంగలాన్' సినిమాకు వస్తున్న హ్యూజ్ రెస్పాన్స్ పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. నిర్మాత కే ఈ జ్ఞానవేల్ రాజ. ఒక మంచి సినిమాను ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకాన్ని 'తంగలాన్' నిలబెట్టిందని ఆయన అన్నారు. తాజా ఇంటర్వ్యూలో 'తంగలాన్' సినిమా సక్సెస్ గురించి నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా మాట్లాడారు.

'తంగలాన్' సినిమాకు మంచి ఓపెనింగ్స్ వస్తున్నాయి. మేము ఇంత భారీ ఓపెనింగ్స్ తెలుగులో ఎక్స్‌పెక్ట్ చేయలేదు. మేము అనుకున్నదానికంటే రెట్టింపు కలెక్షన్స్ వస్తున్నాయి. కలెక్షన్స్‌తో మేము ఆశ్చర్యపోతున్నాం. ఏ,బీ,సీ సెంటర్స్ అన్నింటా మంచి వసూళ్లు వస్తున్నాయి. చియాన్ విక్రమ్ కెరీర్‌లో ఇవే హయ్యెస్ట్ ఓపెనింగ్స్. 200కోట్ల రూపాయల వరకు రాబడుతుందని ఆశిస్తున్నాం. అందుకే టీమ్‌థియేట్రికల్ విజిట్‌కు వెళ్తున్నారు. ఆడియెన్స్‌కు తంగలాన్‌ను మరింత చేరువచేయాలని ప్రయత్నిస్తున్నాం. విక్రమ్ కూడా తెలుగులో బాగా ప్రమోట్ చేస్తున్నారు. హైదరాబాద్‌తో పాటు విజయవాడ కూడా వెళ్లారు. తమిళంలో తంగలాన్‌తో పాటు డీమాంటీ కాలనీ2 కూడా రిలీజైంది. తంగలాన్‌కు బిగ్ ఓపెనింగ్స్ వచ్చాయి. డీమాంటీ కాలనీ2 కూడా బాగానే ఆడుతోంది. తెలుగులో మాతోపాటు 15న రిలీజైన అన్ని సినిమాలు బాగా ఆడాలని కోరుకున్నాను. ఇప్పుడు అదే మాట చెబుతున్నా. తంగలాన్‌కు థియేటర్స్ పెరుగుతున్నాయి. అన్ని ఏరియాల్లో స్క్రీన్స్ యాడ్ చేస్తున్నారు. హిందీలో మూడు బిగ్ ఫిల్మ్స్ రిలీజ్ అయ్యాయి. అందుకే అక్కడ రిలీజ్ 30వ తేదీన చేస్తున్నాం. మిగతా అన్ని భాషల్లో 30న తంగలాన్ రిలీజ్‌కు రాబోతోంది. మా సంస్థ నుంచి బడ్డీ, తంగలాన్ రెండూ భిన్నమైన సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. నిర్మాతగా నేనెప్పుడూ దర్శకుడినే నమ్ముతాను. ఆ తర్వాత స్క్రిప్ట్. పా రంజిత్ ఎంత బాగా మూవీ చేయగలరో నాకు తెలుసు. నాకు చియాన్ విక్రమ్‌తో మూవీ చేయాలనే డ్రీమ్ ఉండేది. విక్రమ్ తంగలాన్ చేసేందుకు ముందుకు రావడం ఇంకా సంతోషంగా అనిపించింది. ఈమూవీ సక్సెస్ తర్వాత విక్రమ్‌తో ఇంటికి బోకే పంపాను. ఆయన ఫోన్ చేసి మాట్లాడారు. కలెక్షన్స్ ఎలా ఉన్నాయి కనుక్కొన్నారు. మా స్టూడియో గ్రీన్ సంస్థలో చేసిన మొదటి సినిమా పరుత్తి వీరన్ పీరియాడిక్ మూవీ. ఇలాంటి ప్రయత్నాలు మేము గతంలోనే చేశాం. అయితే తంగలాన్ లాంటి మూవీ చేయాలంటే కనీసం పదీ పదిహేనేళ్ల టైమ్ పడుతుంది.



నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా

# సిద్దరామయ్యపై ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి

## కర్ణాటకలో రాజకీయ ప్రకంపనలు



**బెంగళూరు, ఆగస్టు 17:** ముడా భూముల కుంభకోణంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యను విచారించేందుకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోత్ అనుమతించడంతో ఇపుడు కర్ణాటక రాజకీయాల్లో ప్రకంపనలు రేకెత్తాయి.ముగ్గురు కార్యకర్తలు దాఖలుచేసిన పిటిషన్లను పరిశీలించిన గవర్నర్ విచారణకు అనుమతించినట్లు రాజ్‌భవన్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, హైకమాండ్ వద్ద మంచి పట్టున్న కాంగ్రెస్‌నేతగా పేరున్న సిద్దరామయ్యకు మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా)పనరిధిలో భూమి కేటాయింపుల్లో అనేక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. ప్రదీప్‌కుమార్, టిజె అబ్రహాం, స్నేహమయి కృష్ణలు దాఖలుచేసిన పిటిషన్ల ఆధారంగా సిద్దరామయ్యను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతించారు. గవర్నర్ మార్గదర్శకాలను అనుసరించి అవినీతినిరోధక చట్టం 1988 సెక్షన్ 17 ప్రకారం, భారతీయ నాగరిక సురక్షా సంహిత 2023లోని సెక్షన్ 218 ప్రకారం తాను ఈ అవకతవకలు జరిగాయన్న పిటిషన్లపై విచారణ జరిపించాలని అనుమతించినట్లు గవర్నర్ సంతకంతో కూడిన లేఖ తమకు అందిందని పిటిషన్ దారులు తెలిపారు. ముఖ్యమంత్రి కార్యాలయానికి కూడా రాజ్‌భవన్ నుంచి ఈ సమాచారం అందిందని ధృవీకరించారు. గవర్నర్ నిర్ణయాన్ని బిజెపి స్వాగతించింది. కాంగ్రెస్ ప్రభుత్వ కుంభకోణాలు, అవినీతిపై సాక్ష్యాలు ఆధారాలు, తగినన్ని రికార్డులు ఉన్నాయని, ముఖ్యమంత్రి బంధువులు కుటుంబీకుల అవినీతి కూడా ఎక్కువయిందని అంతేకాకుండా సిద్దరామయ్యకు కూడా నన్నెవరూ చేయలేరన్న ధైర్యం పెరిగిపోయిందని బిజెపి చీఫ్ బివై విజయేంద్ర సోషల్‌మీడియాలో చేసిన పోస్టులో విమర్శించారు. అందుకు ధీటుగా కాంగ్రెస్ కూడా స్పందించింది. గవర్నర్ మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి, మాజీ కర్ణాటక మంత్రులు శశికళా జోల్లే, మురుగేష్ నిరానిలపై దర్యాప్తులను కావాలనే తొక్కిపెట్టి ఉంచారని, నిరాధారమైన ప్రైవేటు ఫిర్యాదు ఆధారంగా ఇపుడు హడావిడిగా ముఖ్యమంత్రి సిద్దరామయ్యపై విచారణకు ఆదేశించడం రాజకీయ కుట్రలో భాగమేనని పార్టీ ఖండించింది. అయితే గవర్నర్ గెహ్లోత్ గతనెలలోనే ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రికి నోటీసులు జారీచేసారు. ఏడు రోజుల్లోపు వివరణ ఇవ్వాలని ఎందుకు ప్రాసిక్యూట్ చేయరాదో వివరణ ఇవ్వాలని ఆలేఖలో కోరారు. దీనిపై కాంగ్రెస్ పెద్ద ఎత్తున స్పందించింది. అంతేకాకుండా రాష్ట్ర కేబినెట్ ఒక తీర్మానం చేస్తూ గవర్నర్ సీఎం సిద్దరామయ్యను ప్రాసిక్యూషన్‌కు అనుమతించకూడదని కోరింది. ఆ తీర్మానాన్ని కూడా గవర్నర్‌కు పంపించింది. అవినీతినిరోధక కార్యకర్త టిజె అబ్రహాం సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్‌చేయాలని పిటిషన్ దాఖలుచేసారు. కోట్లాది రూపాయల కుంభకోణంలో రాష్ట్ర ఖజానాకు విపరీత నష్టం వాటిల్లుతున్నదని ఆయన గవర్నర్‌కు ఫిర్యాదులు చేసారు. లోకాయుక్త పోలీస్‌కు జులైలోనే ఫిర్యాదులు చేసారు. 14 ప్రత్యామ్నాయ ప్లాట్లను మైసూరు పరిసరాల్లో సిద్దరామయ్య భార్య బిఎం పార్వతికి కేటాయించడం అక్రమమని దీనివల్ల 45కోట్లునష్టం జరిగిందని ఆరోపించారు. సిద్దరామయ్య భార్య, కుమారుడు యతీంద్ర, సీనియర్ ముడా అధికారులు పేర్లను ఈ ఫిర్యా దులో చేర్చారు. మరో కార్యకర్త స్నేహమయి కృష్ణ తన ఫిర్యాదులో సిద్దరామయ్య ప్రమేయం ఉందని ఆరోపించారు. ఆయన భార్య, ముడా పాలనా అధికారులు ఈ భూకుంభకోణంలో ఉన్నారని ఆరోపించారు. అయితే ఆమె ఫిర్యా దుపై మరో ఎఫ్ఐఆర్‌ను దాఖలుచేయని పోలీసులు ఇప్పటికే ఆకేసు దర్యాప్తులో ఉందని తెలిపారు. ఇందుకు సంబంధించి సిద్ధరామయ్య కూడా తన వాదనను వినిపించారు. ఆభూమిని తన సోదరుడు మల్లిఖార్జున 1998లోనే తన భార్యకు బహుమతిగా ఇచ్చారని తెలిపారు. అయితే కృష్ణ మాత్రం మల్లిఖార్జున ఈభూమిని 2004లో అక్రమంగా కొనుగోలుచేసారన్నారు. ఈ భూమిని 1998లో కొన్నట్లు చూపించా రన్నారు. పార్వతి ఈభూమిపై తనకు పరిహారం రావాలని 2014 లో డిమాండ్ చేస్తూ దరఖాస్తు చేసారని ఆసమయంలో సిద్దరామయ్య ముఖ్యమంత్రిగా ఉన్నారన్నారు. ఈకేసులో సిబిఐ దర్యాప్తు జరగాలని బిజెపిడిమాండ్ చేస్తోంది. అంతేకాకుండా బెంగళూరు నుంచి మైసూరుకు వారం రోజులపాటు పాదయాత్రను కూడా నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసనను తెలియజేసింది. బిజెపి అధికారంలో ఉన్న కాలంలోనే తన భార్యకు పరిహారం వచ్చిం దని, పరిహారం పొందే హక్కు ఆమెకు ఉన్నదని అన్నారు. వారి హయాంలో ఇచ్చిన భూములే ఇపుడు అక్రమమని చెపుతున్నారని దీనిపై ఎలా స్పందించాలని సిద్ధరామయ్య ఎదురు ప్రశ్నలు వేసారు.



# బంగ్లాదేశ్ ఘర్షణల్లో 650మందికిపైగా మృతి

## ఐక్యరాజ్యసమితి మానవహక్కుల వేదిక నివేదిక

**న్యూయార్క్, ఆగస్టు 17:** బంగ్లాదేశ్ ఘర్షణల్లో సుమారు 650 మందివరకూ చనిపోయారని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిటీ ఆందోళన వ్యక్తంచేసింది. నిష్పాక్షిక పారదర్శక విచారణ అవసరమని, చట్టాలను అతిక్రమించి హత్యలుచేసారని, ఏకపక్షంగా అరెస్టులు, అదుపులోకి తీసుకోవడం వంటివి జరిగాయని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిటీ నివేదిక విడుదలచేసింది. పదిపేజీలున్న నివేదికలో జులై 16 నుంచి ఆగస్టు 4వ తేదీ మధ్యలో సుమారు 400 మంది మృతిచెందారని ఆ తర్వాత ఆగస్టు ఐదు, ఆరుతేదీల్లో జరిగిన ఘర్షణల్లో 250 మంది చనిపోయారని సమితి మానవహక్కుల కమిటీ నివేదికలో వివరాలను వెల్లడించింది. షేక్ హసీనా గద్దెదిగాలన్న ఆందోళనల్లోనే ఈ హత్యలు ఎక్కువ జరిగాయన్నారు. మొత్తంగా చూస్తే జులై 16 నుంచి ఆగస్టు 11వ తేదీ మధ్యలోనే 600 మందిని హత్యచేసారని విద్యార్థుల నిరసన ఆందోళనలు విచక్షణలేకుండా జరిగినట్లు అభిప్రాయపడింది. ఈ హత్యలకు ప్రతీకారంగా జరిగిన దాడులు కూడా ఉన్నాయని, ప్రత్యేక వర్గాలకు చెందినవారిపై దాడులు ఆస్తుల విధ్వంసం జరిగినట్లు గుర్తించింది. సమితి మానవహక్కుల కమిటీ తన నివేదికను జెనీవాలో జరిగిన ప్రత్యేక సమావేశంలో విడుదలచేసింది. ఏడో తేదీనుంచి 11వ తేదీ మధ్యలో కూడా అనేకమంది హత్యకు గురయ్యారని, తీవ్ర గాయాలపాలయి చికిత్స పొందుతున్న సమయంలో మరణించినవారు మరింతగా ఉన్నారని యూఎన్ హెచ్‌సీఆర్ వెల్లడించింది. వీరిలో నిరసనకారులు, అమాయకులు, జర్నలిస్టులు, అనేకమంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నట్లు నివేదికలో పరిశీలకులు వెల్లడించారు. అలాగే ఆసుపత్రులకు కూడా వివరాలు ఇవ్వవద్దన్న ఆదేశాలు అందాయని అందువల్ల సమగ్ర వివరాలు కూడా రాలేదని సమితి నివేదికలో ప్రస్తావించింది. ఏకపక్షంగా కొన్ని వర్గాలపై జరిగిన దాడులు, ఆస్తుల విధ్వంసం, అరెస్టులు, అక్రమ నిర్బంధాలపై సమగ్ర నిష్పాక్షిక విచారణ జరగాలని కమిటీ సిఫారసు చేసింది.

# భారత ఆర్థిక వ్యవస్థపై వాతావరణ మార్పుల ప్రభావం

## మరింతగా ప్రత్యేక కార్యాచరణ అనివార్యం

### ఐఎంఎఫ్ ఆర్థికవేత్త గీతాగోపీనాథ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** వాతావరణ మార్పుల ప్రభావం భారత ఆర్థికవ్యవస్థపై మరింతగా పడుతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ ఆర్థికవేత్త గీతాగోపీనాథ్ అభిప్రాయపడ్డారు. ఈ సవాల్‌ను అధిగమించేందుకు మరింత కార్యాచరణ అవసరమని ఆమె అన్నారు. భారత్ ఆర్థికవృద్ధిపై ఈప్రభావం, ఉపాధికల్పనలో కూడా ఉంటుందని ఆమె చెప్పారు. వర్షపాతంలో ఉన్న అనిశ్చితి హెచ్చుతగ్గులు వంటివి గ్రామీణ ప్రాంతాల్లో పంటలసాగుపై ప్రభావం చూపుతుందని, గ్రామీణ ఆదాయవనరులను దెబ్బతీసే ప్రమాదం లేకపోలేదని అన్నారు. ఆసియా దేశాల్లో ఉష్ణోగ్రతల పెరుగుదల ప్రపంచ సగటు కంటే ఎక్కువ ఉన్నదని ఆమె అన్నారు ప్రత్యేకించి భారత్‌లో చూస్తే 1950 నుంచి 2018వరకూ ఉష్ణోగ్రతలు ఒక అర్ధసెంటీగ్రేడ్ డిగ్రీలు పెరిగాయని ఆ ప్రభావం ఇపుడు మనం చూస్తున్నామని గోపీనాథ్ అన్నారు. వచ్చేదశాబ్దంలో ఈ వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని, వాతావరణ ఉపద్రవాలు ప్రపంచ వ్యాప్తంగా చూస్తున్నామని, 1980 నుంచే మరింత ఎకునకవగా ఉన్నాయని ఆమె చెప్పారు. జిడిపిలో ఒకపర్సంటేజి పాయింట్‌లో సగం దెబ్బతింటున్నామని, వచ్చే దశాబ్దకాలంలో ఇదే కొనసాగితే 0.3పర్సంటేజి పాయింట్ల జిడిపి నష్టానికి దారితీస్తుందని గోపీనాథ్ అన్నారు. అందువల్లనే ప్రపంచదేశాలకు ప్రత్యేకించి భారత్‌కు ఈ వాతావరణ మార్పుల ప్రభావం ఎక్కువ అని చెప్పగలుగుతున్నామన్నారు. ఇందుకోసం స్వచ్ఛ ఇంధన వ్యవస్థకు 90శాతం పెట్టుబడులు ప్రైవేటురంగం నుంచే రావాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పునరు త్పత్తి ఇంధన ఉత్పత్తికి సబ్సిడీలతోపాటు కర్బన ఉద్గారాల తగ్గింపునకు ప్రోత్సహం వంటివి తప్పనిసరి అని ఆమె అన్నారు. ఇప్పటి వరకూ జరిగిన కృషిపరంగాచూస్తే భారత్ అత్యంత మెరుగైన కృషిచేసిందని, శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశానికి అవసరమైన కృషి జరిగిందని ఆమె అన్నారు. ఉపాధి కల్పన కూడా రెండుశాతం కంటే తగ్గిందని, భారత్ వృద్ధి మూలధన వనరుల ఆధారంగా జరుగుతుందని, ఉద్యోగుల నియాయమకాలు కూడా తక్కువగా ఉన్నాయన్నారు. నిపుణులైన ఉద్యోగులు మరింతగా రావాలని, 2030 నాటికి భారత్‌లో 60నుంచి 148 మిలియన్ల ఉద్యోగులు నియామకాలు జరగాల్సి ఉంటుందని ఆమె అన్నారు. దేశంలో 24శాతం మంది ఉద్యోగులు కృత్రిమమేధకు అలవాటు పడ్డారని, భారతీయ జాబ్‌మార్కెట్‌కు ఇపుడు కృత్రిమ మేథ కీలకంగా మారిందని గీతానాథ్ వ్యాఖ్యానించారు.



# మీరు దేశం వీడండి మేం డబ్బులిస్తాం..

## స్వీడన్ ప్రభుత్వం కొత్త ప్రతిపాదన!

**స్టాక్‌హోం, ఆగస్టు 17:** దేశ పౌరుల వలసలు నియంత్రించాలని చాలా దేశాలు ప్రయత్నిస్తున్నాయి. కానీ, స్వీడన్ మాత్రం వేరే దేశాల్లో పుట్టి ప్రస్తుతం స్వీడన్‌లో నివాసం ఉంటున్న పౌరులకు ఒక పథకాన్ని తీసుకొచ్చింది. దీని ప్రకారం ఇతర దేశాల్లో జన్మించి అనంతరం స్వీడన్లో స్థిరపడిన పౌరులు దేశం వీడితే కొంత సొమ్మును బహుమతిగా ఇవ్వనుంది. అంతేకాకుండా వారి ప్రయాణ ఖర్చులు సైతం ప్రభుత్వమే భరిస్తుంది. ఆ దేశ ఇమిగ్రేషన్ మంత్రి మరియా మాల్మెర్ స్టెనార్గర్డ్ ఈ మేరకు వెల్లడించారు. స్వీడన్‌లో నివసిస్తున్న వలసదారులు స్వచ్ఛందంగా దేశాన్ని వీడితే 10వేల స్వీడన్ క్రౌన్స్ అంటే భారత కరెన్సీ ప్రకారం రూ.80 వేలు ఇస్తారు. ఇక చిన్నారులకు అందులో సగం అందచేస్తారు. ఈ మొత్తాన్ని ఒకేసారి చెల్లిస్తారు. వీటితోపాటు వారి ప్రయాణానికి కావలసిన ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది. అయితే ఇప్పటి వరకు ఈ పథకాన్ని కేవలం వలసదారులకే వర్తింపచేసింది. ఇప్పటి నుంచి వేరే దేశాల్లో పుట్టిన స్వీడన్ పౌరులకు దీన్ని వర్తింపచేస్తూ ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. ఇందుకు ఇచ్చే గ్రాంట్‌ని సైతం పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటువంటి విభిన్నమైన ప్రతిపాదనలు ఏర్పాటుకు ప్రధాన కారణం దేశ జనాభా పెరగడమే. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి వలస వస్తున్న ప్రజలు స్వీడన్ వాతావరణంలో ఇమడలేకపోతున్నారు. అటువంటి వారికి ఇది గొప్ప అవకాశం అని ఇమిగ్రేషన్ మంత్రి మాల్మెర్ పేర్కొన్నారు. అయితే స్వీడన్ ప్రతిపాదనపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. భారత ఆర్థికవేత్త, భారత ప్రధాని మోడీ ఆర్థిక సలహామండలి సభ్యుడు సంజీవ్ సన్యాల్ దీనిపై ఎక్స్ వేదికగా స్పందించారు. స్వీడన్ ప్రభుత్వం ఆ దేశ పౌరులు, వలసదారులను దేశం విడిచి వెల్లమని సరికొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. ఇది ఎలాంటి ప్రజాస్వామ్యాన్ని సూచిస్తుంది? అని ప్రశ్నించారు. విడెమ్ ఇన్‌స్టిట్యూట్ స్వీడన్ చేసిన ప్రతిపాదనలకు ఎన్ని పాయింట్లు ఇస్తుందో చూడాలని విమర్శించారు.

# వైద్యుల బదలీలను ప్రశ్నించిన బిజెపి

## కోల్‌కతా ఘటన..



**లక్నో, ఆగస్టు 17:** బెంగాల్ ప్రభుత్వం కోల్‌కత్తాలోని మెడికల్ కాలేజీ నుంచి 42 మందిని బదిలీ చేయడం పట్ల బిజెపి ఆగ్రహం వ్యక్తం చేసింది.కోల్‌కత్తా ట్రెయినీ డాక్టర్ హత్యాచార ఘటన నేపధ్యంలో భారతీయ జనాతాపార్టీ రాష్ట్ర ప్రభుత్వంలపై విమర్శలు గుప్పించింది. హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు రేకెత్తుతున్ననేపథ్యంలో 42 మంది డాక్టర్లను బెంగాల్ ప్రభుత్వం బదిలీ చేసింది. బిజెపి నేత అమిత్ మావీ ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండించారు. ఆగస్టు16న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆరోగ్యమంత్రివ శాఖ 8పేజీల సుదీర్ఘ బదిలీ ఉత్తర్వుల జాబితాను జారీ చేసింది. ఇప్పటికే అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితి ఇది మరింత తీవ్రం చేస్తోంది. కోల్‌కత్తా మెడికల్ కాలెజీ, కలకత్తా నేషనల్ మెడికల్ కాలేజీల్లో ఆందోళనలు జరగడంతో మమతా వీటిని లక్ష్యంగా చేసుకుని బదిలీలు చేస్తున్నారు.అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. ఇప్పటి వరకు ఈ రెండు సంస్థల నుంచి ఐదుగురు ప్రొఫెసర్లను సిలిగుడి, తమ్‌లుక్, ఝర్‌గ్రామ్ కళాశాలలకు బదిలీ చేశారని, దీని ద్వారా సీనియర్ వైద్యుల సంఘాన్ని భయపెట్టడానికి ప్రత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి హెహజాద్ పూనావాలా స్పందిస్తూ 'గ్యాంగ్ రేప్‌కు పాల్పడి వారిని శిక్షించడానికి బదులుగా న్యాయం కోసం పోరాడతున్న వారిని అణిచివేసే పనిలో మమతా ప్రభుత్వం బిజీగా ఉంది.నిరసల్లో పాల్గొంటున్న ప్రజలకు, జర్నలిస్టులకు నోటీసులు పంపుతుంది. క్రైమ్ సీన్ నాశనం చేయడానికి 5000 మంది గుండాలను పంపింది. 42 మంది వైద్యులను బదిలీ చేసింది. ఇది డాక్టర్లపై ప్రభుత్వం చేస్తున్న కుట్రపూరిత, బెదిరింపు చర్య అని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని రక్షిస్తున్నాం అంటూ తిరిగే కాంగ్రెస్ నేత ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. యువ వైద్యురాలిపై హత్యాచారం కేసులో వాలంటీర్ అయిన నిందితుడిని అరెస్టు చేశారు. అనంతరం ఈ కేసును సీబీఐకి అప్పగించడంతో కేంద్ర దర్యాప్తు సంస్థ దర్యాప్తు జరుపుతోంది. అయితే మృతురాలి తల్లిదండ్రులు ఇందులో ఆమె సహచరుల హస్తం ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేసున్నారు.కొందరు అనుమానితుల పేర్లతో కూడిన జాబితాను వారు సీబీఐకు ఇచ్చినట్లు అధికారులు తెలిఏయా అయితే ఈ కేసులో ఇప్పటి వరకు ఒక్క వాలంటీర్ పేరు మినహా ఇతర అనుమానితుల పేర్లను రికార్డుల్లో నమోదు చేయలేదు.

# తహవూర్ రాణాకు ఎదురు దెబ్బ..

## భారత్‌కు అప్పగించవచ్చన్న యుఎస్ కోర్టు



**వాషింగ్టన్, ఆగస్టు 17:** 23/ 11 ముంబయి దాడుల కేసులో కీలక నిందితుడైన తహవూర్ రాణాకు ఎదురుదెబ్బ తగిలింది. అతడిని భారత్‌కు అప్పగించవచ్చని యూఎస్ కోర్టు తీర్పు చెప్పింది. పాకిస్థాన్‌కు చెందిన తహవూర్ రాణా ప్రస్తుతం కెనడాలో వ్యాపారవేత్తగా రాణిస్తున్నాడు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం రాణాను అప్పగించాలని భారత్ చేసిన అభ్యర్థనకు అనుకూలంగా గత ఏడాది కాలిఫోర్నియా జిల్లా ఆదేశాలు ఇవ్వడంతో ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ రాణా ఇదే కోర్టులో ది రైటాఫ్ హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఇది రెండు రకాలుగా అమెరికా, భారత్ నేరస్థుల అప్పగింత ఒప్పందాన్ని ఉల్లంఘిస్తుందని రాణా తరఫు అటార్నీ సదరు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన చేసిన అప్పీల్‌పై తాజాగా తీర్పు వెలువరించిన న్యాయస్థానం అతడు దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు ధృవీకరించింది. భారత్, అమెరికా మధ్య ఉన్న నేరస్థుల అప్పగింత ఒప్పందానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారత్ అతడిపై మోపిన అభియోగాల నేపథ్యంలో తగిన సాక్ష్యాధారాలను అందించిందని ప్యానెల్ పేర్కొంది. అయితే అప్పగింత ఆదేశాలను సవాల్ చేసేందుకు రాణాకు ఇంకా అవకాశాలున్నట్లు తెలుస్తోంది. 2008 నవంబర్ 26న ముంబయిలో ఉగ్రమూకలు జరిపిన భీకర దాడిలో దాదాపు 166 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ కేసులో రాణా కీలక నింతుడిగా ఉన్నాడు. పాకిస్థాన్ మూలాలున్న రాణా దాడులకు ఆర్థిక సాయం చేశాడన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. అంతేగాక ఈ కేసులో ప్రస్తుతం ప్రధాన నిందితుడిగా ఉన్న దేవిడ్ హెడ్లీకి ఇతడు అత్యంత సన్నిహితుడు, అలాగే దాడులకు ముందు ముంబయిలో తుది రెక్కీ నిర్వహించింది కూడా తహవూరేనని విచారణలో భాగంగా హెడ్లీ గతంలోనే వెల్లడించారు. కాగా మరో కేసులో ఉగ్రమూకలకు సాయం చేశాడన్న ఆరోపణల కింద గతంలో షికాగో కోర్టు 14 సంవత్సరాలు జైలు శిక్ష విధించింది. రాణా ప్రస్తుతం లాస్ ఏంజెలెస్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో శిక్ష అనుభవిస్తున్నాడు.

# లక్నో ఎయిర్‌పోర్టులో రేడియోధార్మికాల కలకలం

**లక్నో,ఆగస్టు 18:** లక్నోలోని చౌదరి చరణ్‌సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రేడియోధార్మిక పదార్థాల గుర్తింపు కలకలం రేపింది. క్యాన్సర్ మెడిసిన్ ఉన్న పార్సిల్ స్కానింగ్ సమయంలో అలారం మోగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శనివారం అధికారులు వీటిని గుర్తించారు. కార్గో ప్రాంతంలో ఇవి లభ్యమైనట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. విమానాశ్రయంలోని కార్గో ప్రాంతంలో పార్సిళ్లు ఒక్కొక్కటిగా స్కానింగ్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే క్యాన్సర్ మెడిసిన్ ఉన్న ఓ పార్సిల్ స్కానింగ్ సమయంలో అలారం మోగింది. దీంతో ఆ పార్సిల్‌లో రేడియో ధార్మిక పదార్థాలు ఉన్నట్లు అనుమానించారు. ప్రయాణికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అప్రమత్తమైన అధికారులు ఆప్రాంతాన్నంతా ఖాళీ చేయించారు. ఈ సమాచారం అందించడంతో ఎన్‌డీఆర్ఎఫ్ రంగంలోకి దిగింది. ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.'అలారం మోగగానే నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌కు సమాచారం అందించాం. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ఎవరూ గాయపడలేదు. ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలకు ఆటంకం కలగలేదు' అని ఎయిర్‌పోర్టు ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కాగా అత్యంత విలువైన రేడియో ధార్మిక పదార్థాం కాలిఫోర్నియంను బీహార్‌లోని గోపాల్‌గంజ్‌లో పోలీసులు ఇటీవల స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే.ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి నాలుగు ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నారు. వీరు కొన్నినెలలుగా రేడియో ధార్మిక పదార్థాలు విక్రయించేందుకు యత్నిస్తున్నట్లు గుర్తించారు.50 గ్రాములున్న ఈ పదార్థం విలువ అంతర్జాతీయ మార్కెట్లో రూ.850 కోట్లకుపైగా వుంటుందని తెలుస్తోంది. తాజాగా లక్నోలో ఈ ఘటన ఆందోళనకు గురిచేస్తోంది. కాలిఫోర్మియంను అణురియాక్టర్లు, బొగ్గురియాక్టర్లు, బొగ్గు విద్యుత్ ప్లాంట్లు, క్యాన్సర్ చికిత్స, చమురు డ్రిల్లింగ్‌లలో విని యోగిస్తుంటారు.

# మమతా బెనర్జీపై నిర్భయ తల్లి ఆశాదేవి ఆగ్రహం




**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** కోల్‌కత్తాట్రైనీ డాక్టర్‌పై పాశవిక హత్యాచారం కేసుపై ఢిల్లీ గ్యాంగ్‌రేప్ బాధితురాలు నిర్భయ తల్లి ఆశాదేవి ఘాటుగా స్పందించారు. కేసును సమర్థవంతంగా పరిష్కరించడం, చర్యలు తీసుకోవడంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విఫలం అయ్యారని ఆమె తక్షణం సీఎం పదవికి రాజీనామాచేయాలని డిమాండ్ చేసారు. సీఎంకు ఉన్న అధికారులతో తక్షణ చర్యలు తీసుకోవడానికి బదులు నిరసనల పేరుతో ప్రజల దృష్టి మరల్చేందుకు మమతా ప్రయత్నిస్తున్నారని ఆమె తప్పుపట్టారు. ఒక అమ్మాయికి అన్యాయం జరిగింది. ఆమెకు న్యాయంచేసేందుకు దోషులపై చర్యలు తీసుకోవడానికి తన అధికారం ఉపయోగించవచ్చు కానీ సీఎం మమతా బెనర్జీ అలా చేయలేదని, అందుకుబదులు నిరసనల్లో పాల్గొన్నారని అసలు సమస్యనుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రయత్నిస్తున్నారని ఆశాదేవి ఆరోపించారు. రాష్ట్రాధినేత స్థానంలో ఉన్న ఆమె ఈఘటనకు కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కానీ పరిస్థితి ఎదుర్కొనడంతో విఫలమైనందుకు సీఎం పదవికి రాజీనామా చేయాలి. కోల్‌కత్తా వైద్యకళాశాలలో అమ్మాయిలకు రక్షణ లేదు. వారిపట్ల కొందరు రాక్షసులు క్రూరంగా ప్రవర్తిస్తున్నారని దేశంలో మహిళతకు భద్రత ఏస్థాయిలో ఉందో ఈఘటన ద్వారా అవగతం అవుతోందని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు దీనిని తీవ్రంగా పరిగణించాలని జూనియర్ వైద్యురాలికి ఈపరిస్థితి కల్పించిన దుర్మార్గులను కఠినంగా శిక్షించేంతవరకూ ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయని ఆవేదన వ్యక్తం చేసారు.

# సూడాన్‌లో పారామిలటరీ బలగాల దాడి: 80 మంది మృతి



**ఖర్టూం,ఆగస్టు 17:** సూడాన్‌లో సామాన్యుల ప్రాణాలు గాల్లో దీపంలా మారాయి. ప్రభుత్వం, ప్రైవేటు బలగాలు పోరులో వేరే బాధితులుగా మారుతున్నారు. సూడాన్‌లో పారామిలటరీ ర్యాపిడ్ సపోర్ట్‌ఫోర్స్ బలగాలు దాడికి పాల్పడ్డాయి. సెంట్రల్ సూడాన్‌లోని స్పిన్నర్‌లో కాల్పులు జంపడంతో దాదాపు 80 మంది ప్రాణాలు కోల్పోయారు. బాలికను కిడ్నాప్ చేసేందుకు ఆర్ఎస్ఎఫ్ ప్రయత్నించగా స్థానికులు అడ్డుకోవడంతో రక్తపాతం చోటు చేసుకుంది. అయితే, దీనిపై ఆర్ఎస్ఎఫ్ మాత్రం ఎలాంటి ప్రకటన జారీచేయలేదు. పారా మిలటరీ దాడిపై సిన్నర్ యూత్ తీవ్రనిరసన వ్యక్తం చేశారు. వారి ఆగడాలు ఎక్కువైపోయాని విమర్శలు గుప్పించారు. ఆర్ఎస్ఎఫ్ బలగాలు మా ప్రాంతంపై గురిపెట్టాయి. సిన్నార్ స్టేట్‌లోకి జలక్ని గ్రామాన్ని ముట్టడించిన ఐదు రోజుల తర్వాత దాడులకు తెగబడ్డాయి. ఇందులో 80 మందికి పైగా మృతి చెందారు. చాలా మంది గాయాల పాలయ్యారు అని వెల్లడించారు. గత జూన్ నుంచి ఆర్ఎస్ఎఫ్ బలగాలు నియంత్రణలోనే ఈ ప్రాంతం ఉంటోంది. దాదాపు 7.25 లక్షలమంది ఇప్పటి వరకు వెళ్లిపోయినట్లు అంతర్జాతీయ మేగ్రేషన్ సంస్థ ఒకటి వెల్లడించింది. సూడానీస్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య దాడుల వల్ల గతేడాది ఏప్రిల్‌నుంచి ఇప్పటివరకు 16,650 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. కోటికి పైగా సూడాన్‌ను వదిలివెళ్లినట్లు, 2కోట్ల మందిని పక్కదేశాలు తిరస్కరించినట్లు ఐక్యరాజ్యాసమితి గణాంకాలు చెబుతున్నాయి.

# బీహార్‌లో కూలిన మరో వంతెన



**పాట్నా, ఆగస్టు 17:** బీహార్‌లో పాత వంతెనలు, నిర్మాణంలో ఉన్న వంతెనలు వరుసగా కుప్పకూలిన ఘటనలు ఇటీవల బెంబేలెత్తించగా, తాజాగా అగువనీఘాట్-సుల్తాన్ గంజ్ మధ్య నిర్మాణంలో ఉన్న వంతెనలోని ఒక భాగం శనివారం ఉదయం కుప్పకూలింది. నిర్మాణంలో ఉన్న ఈ వంతెనలోని వివిధ భాగాలు కుప్పకూలడం వరుసగా ఇది మూడోసారి. రోడ్ కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్ (ఆర్‌సిడి) అధికారుల సమాచారం ప్రకారం, ఈ వంతెనలోని కొంతభాగం 2023జూన్ 5న కుప్పకూలి గంగానదిలో కొట్టుకుపోయింది. ఇదే వంతెనలోని మరికొంత భాగం 2022 ఏప్రిల్‌లో కుప్పకూలింది. తాజాగా, నెంబరు 9-10 స్తంభాల మధ్య భాగం కూలిపోయింది. రూ. 1710 కోట్ల నిర్మాణ వ్యయంతో ఎస్‌పి సింగ్లా కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ ఈ వంతెన నిర్మాణం జరుపుతోంది. గంగానదిపై నిర్మిస్తున్న ఈ వంతెన నిర్మాణం వల్ల సుల్తాన్‌గంజ్, ఖగరియా, సహర్సా, మాధేపుర, సుపౌల్ మధ్య ప్రయాణ సమయం ఆదా అవుతుంది. గంగానది వెంబడి ఎన్‌హెచ్ 31, ఎన్‌హెచ్ 8కలను కూడా ఈ వంతెన కలుపుతుంది. డిజైన్ లోపాలతో పాటు నిర్మాణ సామగ్రి నాణ్యతతో రాజీపడినట్లు ఐఐటి రూర్కీ నిపుణులు ఇటీవల వెల్లడించినప్పటికీ వంతెన నిర్మాణ సంస్థకే తిరిగి పునర్నిర్మాణ బాధ్యతను ఆర్‌సిడి అప్పగించింది. తొలుత నిర్మాణ కంపెనీలను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌సిడి చెప్పినప్పటికీ అదే నిర్మాణ సంస్థకు పునర్నిర్మాణ బాధ్యతలను అప్పగించింది. వంతెనల నిర్మాణంలో నాసిరకం ప్రమాణాలు పాటిస్తున్నారని పలువుఉ8 ఆందోళనలు వ్యక్తం చేసినప్పటికీ ఆస్‌సిడి కానీ, ఆర్‌సిడి బాధ్యతలు నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి విజయ్‌కుమార్ సిన్హా కానీ వాటిని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

# షేక్ హసీనాపై రెండో హత్యకేసు, గత ప్రభుత్వ కేబినెట్ మంత్రులపైనా కేసులు

**ఢాకా, ఆగస్టు 17:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై మరో హత్యకేసు నమోదయింది. ఆమెతోపాటు ఆమె కేబినెట్‌మంత్రులపైనా ఈ కేసులో నేరారోపణచేసారు. 2015లో ఒక న్యాయవాదిని కిడ్నాప్ చేసి హింసించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. న్యాయవాది సోహెల్ రాణా ఈకేసును దాఖలు చేసారు. సుప్రీంకోర్టు న్యాయవాది అయిన తనను బలవంతంగా అదృశ్యం అయ్యేటట్లు ఒత్తిడిచేసి హింసించారని ఈ కేసులో విచారించి న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికే ఒక కిరాణా షాపు యజమాని హత్య కేసుకు సంబంధించి షేక్ హసీనా, ఆదేశ మంత్రులపై కేసులు నమోదుచేసారు. రిజర్వేషన్ల ఆందోళనలతో అట్టుడికిన బంగ్లాదేశ్‌లో హసీనా రాజీనామాచేసి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఆవామీలీగ్‌పార్టీ కార్యకర్తలు, నాయకుల ఇళ్లపై ఆందోళనలు, విధ్వంసం దాడులు యధేచ్ఛగా సాగిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి హసీనా ఆమె కేబినెట్ సహచరులపై ఇపుడు ప్రతిపక్షపార్టీల సాను భూతిపరులు ఈకేసులు నమోదుచేస్తున్నారని హసీనా సహచరులు ఆరోపిస్తున్నారు. అయితే రెండో హత్యకేసుకు సంబంధించి హసీనాతోపాటు ఆమె కేబినెట్‌సీనియర్ మంత్రులు మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్‌ఖాన్, మాజీ న్యాయమంత్రి అనిశుల్ హక్, మాజీ ఐజిపి షాహీదుల్ హక్, మాజీ ర్యాపిడ్ యాక్షన్ బెటాలియన్ డిజి(రాబ్) బేనజీర్ అహ్మద్, మరో 25 మంది రాబ్ సభ్యులపైనా ఈ కేసును దాఖలుచేసారు.

ఈ ఫిర్యాదుపై ఢాకా మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఫర్జానా షకీలా సుము చౌదరి ఈ ఆరోపణలు కేసునమోదుకు పరిగణిం చేవిగానే ఉన్నాయని ఆమోదించారు.

# చెన్నై సూపర్ కింగ్స్‌లో షాకింగ్ ప్లేయర్లు



## రిటైనర్స్ జాబితాలో ఆరుగురు

### కీలక నిర్ణయం తీసుకున్న చెన్నై ఫ్రాంచైజీ

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో చెన్నై సూపర్ కింగ్స్ మరోసారి అద్భుత ప్రదర్శన చేసింది. కానీ ప్లే ఆఫ్స్‌లో చోటు కోల్పోయింది. ఇప్పుడు జట్టు తదుపరి సీజన్ కోసం సన్నాహాలు ప్రారంభించింది. ఐపీఎల్-2025కు ముందు మెగా వేలం నిర్వహించనున్న నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ తమ జట్టు నుండి చాలా మంది ఆటగాళ్లను తొలగించవలసి ఉంటుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఏజట్టు అయినా కేవలం నలుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకోవచ్చు (జట్టులో ఉంచుకోవడం). అయితే ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్నందున ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు ఫ్రాంచైజీలకు అనుమతి ఇచ్చే వీలుందనే నమ్మకంతో ఉన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు నిర్ణయం తీసుకుంది. వీరిలో చైన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ రిటైర్మెంట్ గురించి ఇప్పటికే చర్చ నడుస్తోంది. అయితే ధోనీని ఎలాగైనా తమ వద్దే ఉంచుకోవాలని ఫ్రాంచైజీ భావిస్తోంది. అలాగే చెన్నై జట్టులో ధోనీ తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన రుతురాజ్ గైక్వాడ్ ఈ సీజనులో అద్భుత ప్రదర్శన చేశాడు. అతడు జట్టుకు అత్యంత ముఖ్యమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడు. అతనిని నిలుపుకోవడం చాలా ముఖ్యమని చెన్నై భావిస్తోంది. ఐపీఎల్‌లో 66 మ్యాచ్‌లు ఆడిన గైక్వాడ్ 2,380 పరుగులు చేశాడు. అతను 41.75 సగటు, 136.86 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. రుతురాజ్ పేరిట 2 సెంచరీలు కూడా ఉన్నాయి. ఇక చెన్నై జట్టులోని అత్యంత ముఖ్యమైన సభ్యుల్లో రవీంద్ర జడేజా ఒకడు. అతను అద్భుతమైన ఆల్ రౌండర్ మాత్రమే కాదు, జట్టు నాయకత్వ సమూహంలో కూడా సభ్యుడిగా ఉన్నాడు అతని ఆల్ రౌండ్ సార్థ్యం అతన్ని చెన్నైకి అవసరమైన ప్లేయర్‌గా చేసింది. ఐపిఎల్‌లో ఇతరు 240 మ్యాచ్‌ల్లో 2,959 పరుగులు చేశాడు. 160 వికెట్లు కూడా తీశాడు. అలాగే తుఫాన్ బ్యాటింగ్‌కు ప్రసిద్ధి చెందిన శివమ్‌దూబె చెన్నై తరఫున అద్భుత ప్రదర్శన చేశాడు. అతడు శక్తివంతమైన బ్యాట్స్‌మెన్ కావడంతో పాటు, జట్టు మిడిల్ ఆర్డర్‌కు బలాన్ని అందిస్తున్నాడు. ఐపిఎల్ 2024లో భారీ సిక్సర్లు కొట్టిన అతన్ని ఎలాగైనా అట్టిపెట్టుకోవాలని యాజమాన్యం పట్టుదలతో ఉంది. శివమ్ ఇప్పటి వరకూ ఐపిఎల్‌లో 65 మ్యాచ్‌లు ఆడాడు.

ఈ కాలంలో అతను 30.04 సగటు, 146.68 స్ట్రైక్ రేట్‌తో 1,502 పరుగులు చేశాడు. అతని పేరిట 101 సిక్సర్లుకూడా ఉన్నాయి. ఇక శ్రీలంకకు చెందిన మతిష పతిరన ప్రతిభావంతుడైన యువ బౌలర్. చైన్నై కోసం చాలా ముఖ్యమైన వికెట్లు పగడొట్టాడు. జట్టు బౌలింగ్ దాడిని బలోపేతం చేశాడు. పతిరానాపై ధోనీకి చాలా నమ్మకం ఉంది. పతిరన 20ఐపిఎల్ మ్యాచ్‌ల్లో 34 వికెట్లు తీశాడు. న్యూజిలాండ్ తుఫాన్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ రచిన్ రవీంద్ర తొలి ఓవర్లలో వేగంగా పరుగులు చేయడంలో ఫేమస్ అయిన రచిన్ తాను లాంగ్ రేజ్ హార్స్ అని నిరూపించుకున్నాడు. రచిన్ 10 ఐపిఎల్ మ్యాచ్‌ల్లో 22.2 సగటుతో 160.87 స్ట్రైక్ రేట్‌తో 222 పరుగులు చేశాడు. చెన్నై జట్టు ఎప్పుడూ టాప్ ఆర్డర్‌లో లెఫ్ట్ ఆర్మ్ బ్యాట్స్‌మెన్‌కే ప్రాధన్యతనిస్తోంది.



## ప్రొ కబడ్డీలో 1180 మంది ఆటగాళ్లు అమ్మకం

**న్యూఢిల్లీ:** రెండు రోజుల పాటు జరిగిన ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) ఆటగాళ్ల వేలం పాట ముగిసింది. ఈ వేలంలో మొత్తం 118 మంది ఆటగాళ్లు అమ్ముడు పోయారు. మొత్తం మీద ప్రొ కబడ్డీ లీగ్ చరిత్రలో 11వ సీజన్ కోసం నిర్వహించిన రెండు రోజుల వేలంపాటలో రికార్డు స్థాయిలో ఇద్దరు ప్లేయర్లు సచిన్ 2.15 కోట్ల రూపాయలతో తమిళ్ తలైవాస్ ఫ్రాంచైజీ, మొహ్మద్ రెజా 2.07 కోట్ల రూపాయలతో హరియాణా ఫ్రాంచైజీ అత్యధిక ధర చెల్లించి సొంతం చేసుకున్నాయి. కాగా ఈ వేలంపాట తొలి రోజు 2 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసేందుకు వెనుకాడని ఫ్రాంచైజీలు రెండో రోజు మాత్రం పెద్దగా ఎగబడ లేదు. రెండో రోజు సి, డి కేటగిరీ ఆటగాళ్ల వేలం నిర్వహించగా, ఏ ఒక్కరూ కోటి రూపాయలకు వరకూ వెళ్ల లేకపోయారు. రెయిడర్ అజిత్ కుమార్‌కు అత్యధికంగా 66 లక్షల రూపాయలు దక్కాయి. రెండో రోజు వేలంలో ఇదే పెద్ద మొత్తం కాగా, పుణేరి పల్టన్ ఆ రెయిడర్‌ను దక్కించుకుంది. జై భగవాన్‌ను 63 లక్షల రూపాయలకు బెంగుళూరు బుల్స్ కొనుగోలు చేసింది. వీరిద్దరితో పాటు, సి కేటగిరీలో మరో ఇద్దరు అర కోటి మార్క్ దాటారు. ఆల్ రౌండర్ గుర్‌దీప్‌ను 59 లక్షల రూపాయలకు, డిఫెండర్ దీపక్ రాజేందర్ సింగ్‌ను 50 లక్షల రూపాయలతో పట్నా పైరేట్స్ దక్కించుకుంది. ఇక డి కేటగిరి ఆటగాళ్ల జాబితాలో రెయిడర్ అర్జున్ రాఠికి అత్యధికంగా 41 లక్షల రూపాయలు లభించాయి. బెంగాల్ వారియర్స్ అతన్ని చేజిక్కించుకోగా, ఆ తర్వాత ఇంకెవరూ ఈ జాబితాలో కనీసం 20 లక్షల రూపాయలను అయినా పొంద లేకపోయారు. మొహ్మద్ అమన్‌ను 16.20 లక్షల రూపాయలకు పుణెరి పల్టన్, రెయిడర్ స్టువర్ట్ సింగ్‌ను 14.20 లక్షల రూపాయలకు యు ముంబా జట్టు తీసుకున్నాయి.

## కఠిన వైఖరితోనే టీమిండియాలో మార్పు

### భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి



**న్యూఢిల్లీ:** తమ కఠిన వైఖరి కారణంగానే టీమిండియా స్టార్లలో మార్పు వచ్చిందని భారత్ క్రికెట్ నియంత్రణ బోర్డు (బిసిసిఐ) కార్యదర్శి జై షా స్పష్టం చేశాడు. యువ క్రికెటర్లు శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ దేశవాళీ టోర్నీల్లో ఆడటమే ఇందుకు నిదర్శనమన్నాడు. అందరి కంటే ముందుగా రవీంద్ర జడేజా విషయంలో తాను ఈ వైఖరి అవలంభించి నట్లు వెల్లడించాడు. సెంట్రల్ కాంట్రాక్టు ఉన్న భారత క్రికెటర్లు ఫిట్‌గా ఉండి, జాతీయ జట్టుకు దూరంగా ఉన్న సమయంలో కచ్చితంగా దేశవాళీ క్రికెట్ ఆడాలనే నిబంధనలను ప్రవేశపెట్టాన్నాడు. అయితే వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్, మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ బోర్డు ఆదేశాలను లెక్క చేయాలేదని వెల్లడించాడు. ఈ నేపథ్యంలోనే వీరిద్దరిని సెంట్రల్ కాంట్రాక్టు నుండి తప్పిస్తూ క్రికెట్ బోర్డు నిర్ణయం తీసుకుంద న్నారు.



## అమెరికా వేదికగా మహిళల టి20 వరల్డ్ కప్!

### ఆతిథ్యం ఇచ్చేందుకు అమెరికా, జింబాబ్వే ఓకే

### 20న జరిగే బోర్డు డైరక్టర్ల భేటీలో ఫైనల్

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) మహిళల టి20 వరల్డ్ కప్ టోర్నీ అమెరికా వేదికగా జరిగే ఛాన్స్ ఉంది. దీనికి సంబంధించి ఇప్పటికే అమెరికా క్రికెట్ కౌన్సిల్‌కు తన అంగీకారాన్ని తెలిపింది. ఇదే సమయంలో జింబాబ్వే కూడా తమ దేశంలో మహిళల టి20 ప్రపంచ కప్ టోర్నీని నిర్వహించేందుకు అభ్యంతరం లేదని ప్రకటించింది. కాగా బంగ్లాదేశ్‌లో వచ్చే అక్టోబరులో నిర్వహించాల్సిన మహిళల టి20 వరల్డ్ కప్‌పై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. బాంగ్లాదేశ్‌లో నెలకొన్ని రాజకీయ అనిశ్చితుల దృష్ట్యా ఈ మహిళల టి 20 వరల్డ్ కప్ వేదిక మారే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఇప్పటికే ఈ టోర్నీని నిర్వహించేందుకు ప్రత్యమ్నాయ అవకాశాలను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పరిశీలిస్తోంది. అందులోభాగంగా భారత్‌లో నిర్వహించాల్సిందిగా భారత్ క్రికెట్ బోర్డును కోరడం, అందుకు అవకాశం లేదని క్రికెట్ కౌన్సిల్‌కు రిప్లై ఇవ్వడం జరిగింది. ఈ టోర్నీ జరిగే అక్టోబరు నెలలో భారత్‌లో వర్షాలు పడే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో ఐసిసి ఆఫర్‌ను భారత్ క్రికెట్ బోర్డు తిరస్కరించింది. అయితే ఈ మెగా ఈవెంట్ నిర్వహణకు అమెరికా ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. తమ నిర్ణయాన్ని ఇప్పటికే క్రికెట్ కౌన్సిల్‌కు అమెరికా క్రికెట్ బోర్డు తెలియచేసింది. మరోవైపు ఇదే సమయంలో జింబాబ్వే క్రికెట్ బోర్డు కూడా మహిళల టి20 వరల్డ్ కప్‌ను తమ దేశంలో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. ఇటీవల కాలంలో రెండు వన్డే ప్రపంచ కప్ క్వాలిఫైయర్ మ్యాచ్‌లను జింబాబ్వే విజయవంతంగా నిర్వహించింది. ఈ క్రమంలో వరల్డ్ కప్ వంటి మెగా ఈవెంట్‌కు ఆతిథ్యం ఇవ్వాలని జింబాబ్వే యోచిస్తోంది. కాగా ఈనెల 20వ తేదీన జరుగనున్న బోర్డు డైరక్టర్ల సమావేశంలో ఈ విషయమై ఒక స్పష్టత రానుంది. అయితే మహిళల టి20 ప్రపంచ కప్ టోర్నీ నిర్వహించే విషయమై తమ నిర్ణయాన్ని వెల్లడించాడానికి కొంత సమయం కావాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఇంటర్నషనల్ క్రికెట్ కౌన్సిల్‌ను కోరింది. ఇక ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ మేరకు ఈ మహిళల టి20 వరల్డ్ కప్ టోర్నీ అక్టోబరు 3వ తేదీ నుండి 20వ తేదీ వరకూ జరగాల్సి ఉంది.

## రెండో టెస్టులో దక్షిణాఫ్రికా ఆధిపత్యం

### 144 పరుగులకే ఆలౌట్ అయిన వెస్టిండీస్



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా మెరుగైన బ్యాటింగ్ ప్రదర్శన కనపరిచింది. రెండో ఇన్నింగ్స్‌లో 26 ఓవర్లలో వికెట్ నష్టానికి 93 పరుగులు చేసింది. దాంతో దక్షిణాఫ్రికా ఆధిక్యం 109 పరుగులకు చేరింది. టోనీ జోర్జి 72 బంతుల్లో 39 పరుగులు, 5 ఫోర్లతో రాణించాడు. అంతకు ముందు దక్షిణాఫ్రికాకు తొలి ఇన్నింగ్స్‌లో 16 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. సఫారీ బౌలర్ల ధాటికి వెస్టిండీస్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 144 పరుగులకే ఆలౌట్ అయింది. జేసన్ హోల్డర్ 88 బంతుల్లో 54 పరుగులు, 6 ఫోర్లు, 1 సిక్స్‌తో నాటౌట్‌గా ఒంటరి పోరాటం చేసి అర్ధ సెంచరీ సాధించాడు. కిసీ కార్తీ 37 బంతుల్లో 26 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్, జాసన్ హోల్డర్ 88 బంతుల్లో 54 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్, షామర్ జోసెఫ్ 27 బంతుల్లో 25 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో జట్టు స్కోరును పెంచడంలో కీలకంగా వ్యవహరించారు. వియాన్ ముల్డర్ (4/32), బర్గర్ 3/49), కేశవ్ మహరాజ్ 2/8) వెస్టిండీస్‌ను దెబ్బ తీశారు. కాగా దక్షిణాఫ్రికా కూడా తమ తొలి ఇన్నింగ్స్‌లో 97 పరుగుల వద్దే 9వ వికెట్ కోల్పోయినా డీన్ పీట్ 38 పరుగులతో నాటౌట్‌గాను, బర్గర్ 23 పరుగులతో కలిసి 63 పరుగుల చివరి వికెట్ భాగస్వామ్యంతో జట్టును ఆదుకున్నారు.

**వాణిజ్యం**

## క్షీణించిన విదేశీ మారకద్రవ్య నిల్వలు..

**ముంబై, ఆగస్టు 17:** విదేశీ మారకద్రవ్య నిల్వలు ఆల్‌టైమ్‌గరిష్టస్థాయి నుంచి బ. ా రీ గా క్షీణించాయి. ఆగస్టు 9తో ముగిసిన వారంలో దేశ విదేశీ మారక నిల్వలు 4.80బిలియన్ డాలర్లు తగ్గి 670.119 బిలియన్ డాలర్లకు చేరుకు న్నాయి. ఇది అంతకు ముందు వారంలో 675 బిలియన్ డాలర్ల చ రి త్రా త్మ క గ ౕ రి ష ్ట స్థా యి కి చే ర ు కున్న విషయం విదితమే. బ్యాంకింగ్ రంగ నియంత్రణ సంస్థ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విదేశీ మారక నిల్వల వివరాలను ప్రకటించింది. దాని ప్రకారం ఆగస్టు9, 2024 నాటికి విదేశీ మారకనిల్వలు 4.80 బిలియన్ డాలర్లు తగ్గి 670.119 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. మొదటి వారంలో విదేశీ మారక నిల్వలు 675 బిలియన్ల జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకోగా, తాజాగా తగ్గాయి. విదేశీ కరెన్సీ ఆస్తులు కూడా ఈ కాలం లో 4.079 బిలియన్ డాలర్లు తగ్గి 587.96 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఆర్‌బిఐ బంగారం నిల్వ లు కూడా తగ్గి 860 మిలియన్ డాలర్లు తగ్గి 59.23 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

ఎస్‌డిఆర్ 121 మిలియన్ డాలర్లు పెరిగి 18.28 బిలి యన్ డాలర్లకు చేరుకుంది. అంతర్జాతీయ ద్రవ్యనిధిలో నిల్వలు 18 మిలియన్ డాలర్లు పెరిగి 2.63 బిలియన్ డాలర్లకు చేరుకు న్నాయి. విదేశీ మారకద్రవ్య నిల్వలు క్షీణించడానికి గత కారణా లను విశ్లేషకులు అంచనా వేశారు. ఇటీవలి కాలంలో విదేశీ పోర్ట్ ఫోలియో పెట్టుబడిదారులు భారతీయ స్టాక్ మార్కెట్లో భారీగా పెట్టుబడులను ఉ ప స ం హ ర ి ం చ ు కున్నారు.

## లగ్జరీ కార్ల అమ్మకాలు రయ్..రయ్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్‌లో సూపర్ లగ్జరీ కార్ల కొనుగోళ్లకు క్రమంగా డిమాండ్ పెరుగుతుంది. ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, వరుసగా మూడో సంవత్సరంలో కూడా ఇండియాలో ఈ కార్ల అమ్మకాలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. సూపర్ లగ్జరీ కార్ల ధరల రేంజ్ దాదాపు రూ.2.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు ఉంటుంది. ఈ విభాగంలో 2023లో వెయ్యి యూనిట్ల అమ్మకాలు జరగ్గా, ఈ సంవత్సరం గణాంకాలు 1,200 నుంచి రూ.1300 యూనిట్ల మధ్యకు చేరుకోవచ్చని పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న డేటా ప్రకారం, లంబోర్ఘిని కార్లు ఇండియాలో ఎక్కువ అమ్మకాలను నమోదు చేశాయి. దీని మోడల్స్‌లో హురాకాన్, ఉరుస్, రెవెల్టో ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న డిమాండ్ మేరకు లంబోర్ఘిని కొత్త కార్ల బుకింగ్‌లు 2026 తర్వాత మాత్రమే డెలివరీ చేసే అవకాశం ఉంది. 2023లో లంబోర్ఘిని భారతదేశంలో 103 వాహనాలను విక్రయించింది. ఇది అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 12 శాతం పెరిగింది. ఈ యేడాది ఇది మరింత పెరుగుతుంది. అదేవిధంగా ఫెరారీ, మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్‌లకు భారత మార్కెట్‌లో బలమైన డిమాండ్ ఉంది. మెర్సిడేస్ బెంజ్, ఆటో కంపెనీలకు చెందిన హై-ఎండ్ మోడల్‌లు ఒక సంవత్సరం వరకు వెయిటింగ్ పీరియడ్‌లను కలిగి ఉన్నాయి. వీటి ధరలు రూ.2.5 కోట్ల నుంచి రూ.4.55 కోట్ల వరకు ఉంటాయి.



## ఎస్‌బిఐ, పిఎన్‌బిలకు కర్ణాటక సర్కార్ గుడ్‌న్యూస్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** రెండు అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకులు ఎస్‌బిఐ, పిఎన్‌బికి కర్ణాటక ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. కొద్దిరోజుల క్రితం కర్ణాటక రాష్ట్రప్రభుత్వం రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులకు షాకిచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులబ్యాంకు ఖాతాలను ఎస్‌బిఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి వెంటనే రద్దు చేయాలని, ఇతర బ్యాంకుల్లో ఖాతాలు ఓపెన్ చేయాలని స్పష్టం చేసింది. అయితే ఈ నిర్ణయాన్ని 15 రోజుల పాటు వాయిదా వేసింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంకు ప్రతినిధులు ప్రభుత్వం సమావేశం అయ్యి కాస్త సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. అందుకే నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు తెలిసింది. ఎస్‌బిఐ, పిఎన్‌బిలపై నిషేధం విధిస్తూ జారీచేసిన సర్క్యులర్‌ను 15 రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు కర్ణాటక ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. బ్యాన్ నిర్ణయం తర్వాత, రెండు ప్రధాన ప్రభుత్వ రంగ బ్యాంకులు తమతో లిఖితపూర్వక ప్రతిస్పందనలను దాఖలు చేశాయని, సమస్యను పరిష్కరించడానికి 15 రోజుల సమయం కావాలని ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొంది. దీంతో ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వాయిదా వేసింది. బ్యాంకు అభ్యర్థనను పరి గణనలోకి తీసుకున్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 15 రోజుల పాటు సర్క్యులర్‌ను కొనసాగించాలని ఆర్థిక శాఖ అధి కారులకు ఆదేశాలు జారీచేశారు. కర్ణాటక ప్రభుత్వం 15 రోజుల సమయం పొందడం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వ ఆందోళనలను పరిష్కరించడానికి, ఈ విషయానికి పరిష్కారాన్ని కనుగొనడానికి రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులకు తగినంత సమయం లభిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌బిఐ, పిఎన్‌బి వారి అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాల నుంచి నిషేధిం చాలని నిర్ణయించింది. అంతేకాకుండా రెండు ప్రధాన ప్రభుత్వ బ్యాంకుల్లో రాష్ట్ర ప్రభుత్వం డిపాజిట్లన్నింటినీ ఉపసంహరించుకోవాలని కూడా నిర్ణయం తీసుకుంది. ఆర్థిక మోసం కారణంగా రెండు ప్రభుత్వ బ్యాంకులతో తమ సంబంధాలన్నింటినీ రద్దు చేసుకుంటున్నట్లు కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబంధించి ఓ ప్రకటన చేసింది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.